ఆంధ్రజ్యోతి

పేజీలు: 14 + 20 + 32
పేజీల ఆదివారం అనుబంధం

ఆదివారం | 20-8-2017 | వెల: రూ.6.00 | సంపుటి: 14 సంచిక: 42

శ్రీహేవళంబినామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షరుతువు, శ్రావణమాసం, కృష్ణపక్షం; తిథి: చతుర్దశి రా. 2.10 తదుపరి అమావాస్య; నక్షత్రం: పుష్యమి సా. 5.22 తదుపరి ఆశ్లేష; వర్జ్యం: తె. 5.21 మొదలు; దుర్ముహూర్తం: సా. 4.55-5.45; అమృతఘడియలు: ఉ. 11.27-12.56; రాహుకాలం: సా. 4.30-6.00; సూర్యోదయం: 6.03; సూర్యాస్తమయం: 6.35

Nizamabad | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tanuku | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Bangalore and Chennai



● ఎంజీఆర్ కళ్లముందే...

"..పోయెస్ గార్డెన్‌లోని వేద నిలయంలో ఓ నిర్మాతతో మాట్లాడి సాగనంపేందుకు కిందకు వచ్చిన జయ.. పై అంతస్తుకు వెళుతూ స్పృహతప్పి పడిపోయారు. ఎంజీఆర్ హుటాహుటిన వచ్చి, జయను తన కారులోనే ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు సిద్ధమయ్యారు. అయితే ఇద్దరు చిన్నమ్మలు పైఅంతస్తులో గొడవపడుతున్నారని పనిమనుషులు చెప్పడంతో ఎంజీఆర్ అక్కడకు వెళ్లారు. అక్కడ జరుగుతున్న గొడవను చూసి..."

-14 వపేజీలో







పిల్లలకు ప్రేమతో నేర్పండి..
ద్వేషంతో కాదు
కోహ్లీ, ధావన్, ఊతప్ప సూచన 14



కేన్సర్‌పై బ్రహ్మాస్త్రం
ఏడాది చివరికల్లా ఇమ్యూనో థెరపీ! 2
ఎఫ్‌డీఐ అనుమతి?

మన జాగిలం కనిపించుట లేదు
కవర్ స్టోరీ.. మ్యాగజైన్‌లో!



విజయ తేజ హాసం
ఇంటర్వ్యూ నవ్యలో



మహిళల కోసం 12
హెల్ప్‌లైన్ 181

50 ఏళ్లు బీజేపీదే పవర్

5, 10 ఏళ్ల కోసం అధికారంలోకి రాలేదు 14
మిషన్ 350+కు మించి లక్ష్యం: అమిత్ షా



తెలంగాణ యుద్ధ తంత్రం సిద్ధం!
మోదీ అంటే అభిమానమే: మమత



పూరీ- హరిద్వార్ మధ్య నడిచే కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ ప్రమాద దృశ్యం

విధ్వంస బోగీ

యూపీలో ఘోర రైలు ప్రమాదం

23 మంది మృతి.. వంద మందికిపైగా గాయాలు

- పట్టాలు తప్పిన 14 బోగీలు.. విధ్వంసం
- సమీపంలోని ఇంట్లోకి దూసుకెళ్లిన ఓ బోగీ
- మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం
- రాష్ట్రపతి, ప్రధాని, సోనియా దిగ్భ్రాంతి
- దర్యాప్తునకు ఆదేశించిన రైల్వే మంత్రి

ముజఫర్‌నగర్, ఆగస్టు 19: ఒక బోగీపై మరో బోగీ! ఒక బోగీలోకి మరో బోగీ! ఇంట్లోకి దూసుకుపోయిన ఇంకో బోగీ! ఉత్తరప్రదేశ్‌లో శనివారం జరిగిన ఘోర రైలు ప్రమాద దృశ్యమిది. ఒడిసాలోని పూరీ నుంచి ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్ వెళ్లే కళింగ ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ ముజఫర్‌నగర్‌కు 40 కిలోమీటర్ల దూరంలోని కటౌలీలో పట్టాలు తప్పింది. తుది వార్తలు అందేసరికి ఈ ప్రమాదంలో 23 మంది

మిగతా 11వ పేజీలో...



కేసీఆర్‌కు వ్యవసాయ పురస్కారం

- వరించిన ప్రతిష్ఠాత్మక అగ్రికల్చర్ లీడర్‌షిప్ అవార్డు
- ప్రకటించిన భారత ఆహార వ్యవసాయ మండలి
- కృషికి తగిన గుర్తింపు: గవర్నర్
- భూమిపుత్రుడికి గౌరవం: తుమ్మల



న్యూఢిల్లీ/హైదరాబాద్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు భారత ఆహార, వ్యవసాయ మండలి నుంచి అరుదైన గౌరవం లభించింది. ప్రతిష్ఠాత్మక అగ్రికల్చర్ లీడర్‌షిప్-2017 అవార్డు ఆయనను వరించింది. ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ నేతృత్వంలోని కమిటీ ఈ అవార్డు కోసం కేసీఆర్ పేరును ప్రతిపాదించింది. రైతుల సంక్షేమం కోసం కృషి సాగించిన వారికి ఏటా ఈ అవార్డును ప్రదానం చేస్తుంటారు. సెప్టెంబరు 5న ఢిల్లీ తాజ్

మిగతా 12వ పేజీలో...

సండే స్పెషల్

"చెలిమియె కరువై..
వలపే అరుదై..
చెదిరిన హృదయమే
శిలయైపోగా..
నీ వ్యధ తెలిసీ
నీడగ నిలిచే
తోడొకరుండిన
అదే భాగ్యము...
అదే స్వర్గము"

..అన్నారొక సినీ కవి. ఈ పాట రాసింది యువజంటలను ఉద్దేశించి అయినా, మలిసంజలో జీవిత భాగస్వాములను కోల్పోయినవారికి ఇంకా ఎక్కువ వర్తిస్తుంది. అందుకే.. తోడును పోగొట్టుకున్న వృద్ధులు మళ్లీ కొత్త తోడును వెతుక్కుని సాంత్వన పొందుతున్నారు. ఇది లేటెస్ట్ ట్రెండ్.



● ఆగస్టు 21 సీనియర్ సిటిజన్స్ డే

మలి సంజలో మళ్లీ పెళ్లి!

- దేశవ్యాప్తంగా నయా ధోరణి
- సహజీవనానికి సైతం సిద్ధం
- ఆస్తి పోతుందనే భయంతో పిల్లల నుంచి తీవ్ర వ్యతిరేకత
- ఆదరణ లేక, ఒంటరితనం భరించలేక వృద్ధుల యాతన

ఆనందరావు ఉన్నత ఉద్యోగం చేసి రిటైర్ అయ్యాడు. 15 ఏళ్ల క్రితం భార్య చనిపోయింది. కోట్ల ఆస్తి ఉంది. పెన్షన్ వస్తుంది. అయినా కొడుకు, కోడలు ఆయనకు నరకం చూపిస్తున్నారు. మాట్లాడే దిక్కు లేదు. తన కష్టాలను, కన్నీళ్లనూ పంచుకునే మనిషి కోసం 70 ఏళ్ల వయసులో ఆ ప్రాణం అల్లాడిపోతున్నది. మళ్లీ పెళ్లి చేసుకుంటానంటే ఆస్తిలో కొంత భాగం పోతుందని కొడుకు ససేమిరా అన్నాడు. ఒంటరి వేదన ఆయనకు నిత్యకృత్యమైంది. ఉమ్మడి కుటుంబాలు ఉన్న రోజుల్లో వయోధికులు ఒంటరితనం

మిగతా 2వ పేజీలో...

జడ్పీ ఖాళీ!

- నిధులూ లేవు.. విధులూ లేవు.. ప్రజల్లోకి వెళ్లలేని జడ్పీటీసీలు
- సీనరేజీ, స్టాంపు డ్యూటీ నిధులు ఆపివేత.. నేరుగా 40% ఏవీ?
- పేరుకున్న వేల కోట్లు.. ఉపాధి నిధులూ ఎమ్మెల్యేల సిఫారసులకే

(ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్)

రాష్ట్రంలోని స్థానిక సంస్థలకు నేరుగా 40 శాతం నిధులు కేటాయిస్తామని, వాటిని బడ్జెట్‌లో పొందుపరుస్తామని గతంలో ప్రభుత్వ పెద్దలు హామీ ఇచ్చారు. అదనపు నిధులు సరే.. ఇవ్వాల్సిన నిధులను సైతం మూడేళ్లుగా ఇవ్వట్లేదు. స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఎస్ఎఫ్‌సీ) నుంచి పంచాయతీరాజ్ సంస్థలకు మూడేళ్లలో 4,000 కోట్లు ఇవ్వాల్సి ఉంది. వాటిని ఇప్పటి వరకు విడుదల చేయలేదు. స్టాంపు డ్యూటీ కింద 6,000 కోట్లు బకాయిలు పేరుకుపోయాయి. సుమారు ఏడాదిన్నరగా వాటిని మంజూరు చేయలేదు. ఇక సీనరేజీ గ్రాంటు కింద 5,000 కోట్లు నిలిచిపోయాయి. ఈ మూడేళ్లలో సుమారు రూ.15 వేల కోట్ల వరకూ నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేదు. ఫలితం.. జిల్లా పరిషత్తులు నిర్వీర్యం. జడ్పీల్లో

మిగతా 12వ పేజీలో...




భద్రాద్రి పర్ణశాల వద్ద సీతమ్మను చుట్టుముట్టిన వరద 11

వర్షాతిరేకం

- ఉప్పొంగిన వాగులు.. నిండిన చెరువులు
- రైతుల్లో ఉత్సాహం.. వరిపైరుకు ఊతం
- రాజన్న సిరిసిల్ల జిల్లాలో 8.2 సెంటీమీటర్లు
- మరో 24 గంటలపాటు వానలు పడతాయి

10
ఎల్లుండి సమ్మె.. బ్యాంకులు బంద్














మలిసంధ్యలో మళ్లీ పెళ్లి!

(మొదటి పేజీ తరువాయి)

ఫీలయ్యేవారు కాదు. మనసు విప్పి మాట్లాడుకునేందుకు ఎవరో ఒకరు ఉండేవారు. ఆధునిక కాలంలో కుటుంబాలు చిన్నవైపోయాయి. ఉద్యోగం కోసం పిల్లలు విదేశాలకు, పట్టణాలకు తరలిపోతున్నారు. దీంతో తల్లిదండ్రులు ఒంటరివారవుతున్నారు. భాగస్వామిని కోల్పోయిన వారు, విడాకులు తీసుకున్న వయోధికుల పరిస్థితి మరీ దారుణం. పలకరించే నాథుడు లేక, మనసు పంచుకునే మనిషి లేక తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. పిల్లలు దూరంగా ఉన్న వయోధికుల ఇబ్బందులు ఇలా ఉంటే పిల్లలతో కలిసి ఉంటున్న వయోధికులు మరిన్ని సమస్యలు ఎదుర్కొంటున్నారు. పిల్లల బిజీ జీవితాల్లో వయసు మీద పడిన తల్లిదండ్రులకు స్థానం లేకుండా పోయింది. వారితో మాట్లాడటం సంగతి పక్కనపెడితే.. సూటిపోటి మాటలు, అవమానాల సంగతి సరేసరి. దీంతో ఇంకా ఎందుకు బతికి ఉన్నామా అని బాధపడని ఒంటరి వయోధికుల సంఖ్య ఇటీవలికాలంలో పెరుగుతోంది. కానీ.. 40, 50 ఏళ్లకే జీవిత భాగస్వామిని కోల్పోయిన వారు, విడాకులు తీసుకున్న వారు జీవితాంతం ఒంటరిగా జీవించాల్సిందేనా? వారి మనసుకు, మనోభావాలకు విలువ లేదా? ఆధునికయుగంలో కూడా భర్తను కోల్పోయిన మహిళ మళ్లీ పెళ్లి చేసుకోవడాన్ని మహాపాపంగా చూస్తున్నారు. ముదిమిలో తండ్రి మరొకరితో జీవితాన్ని పంచుకుంటే ఆస్తిలో వాటా కోల్పోతామనే భయంతో ఆయనను జీవింతాంతం ఒంటరిగా ఉండమని పిల్లలు శపిస్తున్నారు. దీంతో చాలా మంది వయోధికులు నరకం అనుభవిస్తున్నారు. కొందరు ధైర్యం చేసి ఆ నరకం నుంచి బయటపడుతున్నారు. తమలాగే జీవిత భాగస్వామిని కోల్పోయినవారితో అనుబంధం పెంచుకోవడానికి సిద్ధమవుతున్నారు.

దేశవ్యాప్తంగా నయా ధోరణి.. సహజీవనానికి సైతం సిద్ధం



ఇందిర భర్త పదేళ్ల క్రితం చనిపోయాడు. ఒంటరితనం ఆమెను కుంగదీయసాగింది. సత్యనారాయణ కపూర్ నార్త్ ఇండియన్. 11 ఏళ్ల క్రితం భార్య చనిపోయింది. పిల్లల అంగీకరించడంతో ఇందిర - సత్యనారాయణ కపూర్ మళ్లీ పెళ్లి చేసుకున్నారు. మూడేళ్లుగా వారి సెకండ్ ఇన్నింగ్స్ ఆనందంగా సాగిపోతోంది.

పిల్లల్లోనూ మార్పు..

విదేశాల్లో 60 ఏళ్లు దాటిన వారు కూడా కొత్త బంధాల్లోకి అడుగుపెడుతుండడం చూసిన చాలామంది భారతీయుల్లో ఇప్పుడిప్పుడే మార్పు వస్తోంది. ఈ నేపథ్యంలోనే.. కొందరు పిల్లలు తమ తల్లిదండ్రులకు మళ్లీ పెళ్లి చేసేందుకు ముందుకు వస్తున్నారు. అలాంటివారికోసం గుజరాత్‌కు చెందిన వీమాస్ (వినా మూల్య అమూల్య సేవ) సంస్థ 15 ఏళ్లుగా కృషి చేస్తున్నది. ఈ సంస్థ సారథి నటూ భాయ్ ఇప్పటి వరకు వేలాది మంది వయోధికులకు వివాహాలు చేశారు. "వయసులో పెద్దవాళ్లం.. మళ్లీ పెళ్లి చేసుకుంటే సమాజం ఏమనుకుంటుందో" అనే సందేహం అనవసరమని, తోడుకోరుకునే వృద్ధులు సామాజిక ఆంక్షలను పట్టించుకోవాల్సిన పని లేదని ఆయన స్పష్టంగా చెబుతారు. కేంద్ర ప్రణాళిక శాఖలో ఉద్యోగిగా పనిచేసిన నటూభాయ్ 2009లో రిటైరయ్యారు. 2001లో భుజ్ భూకంపం వచ్చినప్పుడు ఆయన అక్కడే పని చేస్తున్నారు. ఆ భూకంపం కారణంగా జీవిత భాగస్వాములను కోల్పోయినవారిని చూసి తాను చలించిపోయానని.. ఆ సమయంలో వచ్చిందే ఈ ఆలోచన అని ఆయన చెబుతారు. అందుకే 2002 నుంచి ఆయన ఈ పనిలో నిమగ్నమయ్యారు. ఆయనకు నలుగురు సహాయకులున్నారు. మలివయసులో మళ్లీ పెళ్లి చేసుకునేవారి వివరాలు సేకరించి నెలకు రెండుసార్లు సమావేశాలు ఏర్పాటు చేయడం మొదలుపెట్టారు. తొలినాళ్లలో అహ్మదాబాద్‌కే పరిమితమైన వారి 'మ్యాచ్‌మేకింగ్' సమావేశాలు క్రమంగా ఇండోర్, భోపాల్, రాయ్‌పూర్, జైపూర్, హైదరాబాద్, చెన్నై, బెంగళూరు, కోల్‌కతా, కశ్మీర్.. ఇలా పలురాష్ట్రాల్లో ప్రధాన నగరాలకు విస్తరించాయి. నటూభాయ్ వద్ద 7000 మందికిపైగా సీనియర్ సిటిజన్ల బయోడేటాలు ఉన్నాయి. వారంతా పెళ్లికి సిద్ధంగా ఉన్నవారే. వయోవృద్ధులకే కాదు.. మామూలు పెళ్లి సంబంధాలూ, 1000 మందికి పైగా దివ్యాంగుల బయోడేటాలూ ఆయన దగ్గర ఉన్నాయి. 2002 నుంచి ఇప్పటిదాకా ఆయన ద్వారా పెళ్లి బంధంతో ఒక్కటైన జంటలు 100కు పైగానే ఉన్నాయి. మరో 25 దాకా జంటలు సహజీవనం చేస్తున్నాయి. 15 ఏళ్లలో 100 పెళ్లిళ్లంటే చాలా తక్కువగానే అనిపించొచ్చుగానీ.. మళ్లీ పెళ్లి అంటేనే అదో వింతగా గుసగుసలాడుకునే మనసమాజంలో అదేమీ తక్కువ సంఖ్య కాదు. ఆయన స్ఫూర్తిగా మరిన్ని సంస్థలు ఇలా వృద్ధులకు వివాహాలు కుదిర్చేందుకు ముందుకొస్తున్నాయి. హైదరాబాద్‌కు చెందిన తోడూనీడ సంస్థ వందకు పైగా ఇలాంటి వివాహాలు చేసింది. పెళ్లి వద్దనుకున్న వయోధికులు ఈ సంస్థల మార్గదర్శనంలో సహజీవనం చేస్తున్నారు. మలి సంధ్యను రాగరంజితం చేసుకుంటున్నారు. -స్పెషల్ డెస్క్



వృద్ధ దంపతులు సత్యనారాయణ, భారతిలను సన్మానిస్తున్న దృశ్యం (ఫైల్)

ఇందిరాగోపాలం!



నేను రిటైర్ కావడానికి ఏడాది ముందు కేన్సర్‌తో నా భార్య కన్నుమూసింది. భాగస్వామి లేకపోతే జీవితం ఎంత శూన్యంగా మారుతుందో కొద్దిరోజులకే అర్థమైంది. మా అబ్బాయి అమెరికాలో ఉంటున్నాడు. నేను అక్కడ సంతోషంగా ఉండలేను. అది గ్రహించిన మా అబ్బాయి, నన్ను మళ్లీ పెళ్లి చేసుకోమన్నాడు. చిన్నతనం నుంచి తెలిసిన ఇందిర భర్తను కోల్పోయి ఒంటరిగా ఉంటున్నది. ఇద్దరం ఒకటవ్వాలని భావించాం. ఏడాదిన్నర క్రితం ఇందిర కొడుకు మా పెళ్లి చేయించాడు. **- పరిమి రాజగోపాల్, రైల్వే రక్షణ విభాగం మాజీ సహాయ కమిషనర్, కావలి**

ఒంటరి మహిళల నరకయాతన!



మన పిల్లలు కులాంతర, మతాంతర వివాహాలు, ప్రేమ పెళ్లిళ్లు చేసుకుంటున్నారు. చిన్న వయసులో విడాకులు తీసుకుని లేదా భాగస్వామిని కోల్పోయిన తల్లుల గురించి మాత్రం ఎవరూ ఆలోచించడం లేదు. స్త్రీపునర్వివాహానికి దశాబ్దాల క్రితమే సమాజం ఓకే చెప్పింది. ఆచరణలో మాత్రం అడుగులు తడబడుతునే ఉన్నాయి. ఎందరో మహిళలు ఆశతో మా దగ్గరకు వస్తున్నారు. కానీ, వారి పిల్లల నుంచి ప్రతిఘటన ఎదురవుతోంది. ఈ తరహా ధోరణి మారాలి. మా సంస్థ ఆధ్వర్యంలో వందకు పైగా వయోధికుల్ని ఒకటి చేశాం.


- శ్రీమతి ఎన్.ఎం. రాజేశ్వరి, తోడు నీడ సంస్థ, హైదరాబాద్

నవతరం ఆలోచన మారాలి



50, 60 సంవత్సరాల వయసులో విడాకులు తీసుకున్నవారు, భాగస్వామి మరణించిన వారు, ఒంటరిగా ఉంటున్న వారికి తోడు కల్పించడమే లక్ష్యంగా వీమాస్ సంస్థను ప్రారంభించాను. ఒంటరి వయోధికులను ఒక చోట చేర్చి పెళ్లిళ్లు చేస్తున్నాం. కొందరు సహజీవనం చేస్తున్నారు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన వయోధికుల వివాహ పరిచయ వేదికలో దేశంలోనే రికార్డు స్థాయిలో 65 మంది మహిళలు పాల్గొన్నారు. ఒంటరి తల్లిదండ్రుల విషయంలో నవతరం ఆలోచన మారాలి.

- నటూ భాయ్ పటేల్ వీమాస్ వ్యవస్థాపకులు, అహ్మదాబాద్



కేన్సర్‌పై బ్రహ్మాస్త్రం

నెలాఖరుకల్లా ఇమ్యూనో థెరపీకి ఎఫ్‌డీఐ అనుమతి?

- ఈ ఏడాది చివరకు అమెరికాలో అందుబాటులోకి
- దాదాపు రూ.కోటి ఖర్చు.. మున్ముందు చవక ధరకు!

మానవాళికి అంతుచిక్కని మహమ్మారి కేన్సర్ పని పట్టే సరికొత్త చికిత్స ఇమ్యూనో థెరపీ.. అమెరికాలో అందుబాటులోకి రాబోతోంది. అంతా అనుకున్నట్లు జరిగితే ఈ ఏడాది చివరకు అమెరికాలోని 35 కేన్సర్ సెంటర్లలో ఈ చికిత్సను ప్రవేశపెట్టడానికి ప్రముఖ మందుల కంపెనీ నోవార్టిస్ సన్నాహాలు చేస్తోంది. ఒకసారి వస్తే అదుపుచేయడం చాలా కష్టమైన లింఫోబ్లాస్టిక్ లుకేమియాను సైతం నియంత్రించే శక్తి ఈ ఇమ్యూనో థెరపీకి ఉందని వైద్యనిపుణులు చెబుతున్నారు. ఇమ్యూనో థెరపీ ప్రయోగాల్లో భాగంగా లింఫోబ్లాస్టిక్ లుకేమియా కేన్సర్ పేషెంట్లపై చేసిన ప్రయోగాలన్నీ విజయవంతమయ్యాయని, కేన్సర్‌పై ఇది బ్రహ్మాస్త్రంలా పనిచేస్తోందని దీని రూపకర్తలు పేర్కొంటున్నారు. ఈ థెరపీని పరిశీలించడానికి అమెరికాకు చెందిన ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌డీఏ) ఒక ప్యానల్‌ను ఏర్పాటు చేసింది. ఈ ప్యానల్ ఈ నెలాఖరుకు తన నిర్ణయాన్ని ప్రకటించనుంది. కొన్ని రకాల కేన్సర్ కేసుల్లో ఇమ్యూనో థెరపీ ఉపయోగించడానికి ఆ ప్యానెల్ అనుమతిస్తుందని భావిస్తున్నారు.

ఇదీ నేపథ్యం

పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయంలోని సెంటర్ ఫర్ సెల్యులర్ ఇమ్యూనోథెరపీ డైరక్టర్ డాక్టర్ కార్ల్ జూన్ భార్య, కుమారుడు కేన్సర్‌తో మరణించారు. దీనితో ఆయన కేన్సర్ పనిపట్టే ఔషధం కోసం ప్రయోగాలు ప్రారంభించి మూడు దశాబ్దాల పరిశోధన అనంతరం ఇమ్యూనో థెరపీకి రూపమిచ్చారు. అదెలా పనిచేస్తుందంటే.. రక్త కేన్సర్ కణాల్లో సీడీ19 అనే ఒక ప్రొటీన్ ఉంటుంది. ఈ ప్రొటీన్‌ను తొలగించగలిగితే కేన్సర్ కణాలు బతకవు. అయితే ఈ ప్రొటీన్‌పై దాడి చేయాలంటే మామూలు మందులు, కీమోథెరపీలు పనికిరావు. కణస్థాయిలోనే దాడులు జరగాలి. అందుకోసం జూన్.. రోగ నిరోధక శక్తిని ఇచ్చే కణాల జన్యువుల్లో మార్పులు చేశారు. తద్వారా ఆ కణాల్లో తయారయ్యే ఒక ప్రొటీన్- సీడీ19ని అతుక్కొని దానిని నిర్వీర్యం చేస్తుంది. ఈ లోపులో మిగిలిన రోగ నిరోధక కణాలు కేన్సర్ కణంపై దాడి చేసి దానిని చంపేస్తాయి. కేన్సర్ కణాలపై దాడి చేసే కణాలను శరీరం తయారుచేసుకోలేదు కాబట్టి వాటిని ల్యాబ్‌లో తయారుచేసి రక్తంలోకి ప్రవేశపెట్టారు. మొదట ఎలుకలపైనా.. ఆ తర్వాత మనుషులపైన చేసిన పరిశోధనలు విజయవంతమయ్యాయని, ఇప్పటి వరకూ అనేక మంది ఈ చికిత్స ద్వారా పునర్జీవితం పొందారని జూన్ వివరించారు. త్వరలో ఈ థెరపీకి అనుమతి లభిస్తుందనే వార్తలు రావటంతో కొన్ని వందల మంది వలంటీర్లు ఈ చికిత్స చేయించుకోవటానికి ముందుకు వస్తున్నారు. ఈ థెరపీకి ప్రస్తుతం దాదాపు కోటి రూపాయల దాకా ఖర్చు అవుతుందని ఒక అంచనా. రోగనిరోధక శక్తి కణాల తయారీ చవక అయితే ఈ థెరపీకి అయ్యే ఖర్చు తగ్గుతుందని భావిస్తున్నారు.

- స్పెషల్ డెస్క్

విటమిన్-సీ ఇంజెక్షన్లతో రక్త కేన్సర్‌కు అడ్డుకట్ట



పారిస్, న్యూయార్క్, ఆగస్టు 19: రక్త కేన్సర్ వ్యాప్తిని నిలువరించడంలో విటమిన్-సీ ఇంజెక్షన్లు ఉపయుక్తంగా పనిచేస్తాయని, రక్త కేన్సర్ మూల కణాలను చంపేస్తుందని అమెరికాలోని న్యూయార్క్ యూనివర్సిటీ పరిశోధకులు వెల్లడించారు. ఎక్కువ మోతాదు ఉన్న విటమిన్-సీ ఇంజెక్షన్లతోనే ఇది సాధ్యమని, నారింజ లాంటి పండ్ల వల్ల ఉపయోగం లేదని వివరించారు. కాగా, కేన్సర్ల నివారణకు ప్రామాణిక చికిత్సలు కాకుండా ప్రత్యామ్నాయ చికిత్సలు వద్దని అమెరికాలోని యేల్ స్కూల్ ఆఫ్ మెడిసిన్ శాస్త్రవేత్త స్కైలర్ జాన్సన్ హెచ్చరిస్తున్నారు.


'ఆంధ్రజ్యోతి' ఫొటో జర్నలిస్టులకు బహుమతులు

- రాష్ట్ర స్థాయి ఛాయాచిత్ర పోటీల్లో శ్రీధర్‌కు ద్వితీయ బహుమతి
- ఫొటో జర్నలిస్టులకు ప్రభుత్వ అండగా ఉంటుంది: ఎంపీ కవిత

రవీంద్రభారతి/బర్కత్‌పుర/హైదరాబాద్, ఆగస్టు 19: తెలంగాణ రాష్ట్ర ఫొటో జర్నలిస్టు అసోసియేషన్ నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఛాయాచిత్ర పోటీల్లో 'ఆంధ్రజ్యోతి' జగిత్యాల ఫొటోగ్రాఫర్ పి.శ్రీధర్‌కు ద్వితీయ బహుమతి లభించింది. అంతర్జాతీయ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా రవీంద్రభారతిలో నిర్వహించిన ఈ ఛాయాచిత్ర ప్రదర్శనలో శ్రీధర్‌తోపాటు బి-విభాగంలో ఆంధ్రజ్యోతి వరంగల్ ఫొటోగ్రాఫర్ వీరగోని హరీశ్, సి-విభాగంలో సత్యం (సంగారెడ్డి), కన్సొలేషన్‌లో సంపేట సుధాకర్ (వరంగల్)లకూ కూడా బహుమతులు లభించాయి. నిజామాబాద్ ఎంపీ కల్వకుంట్ల కవిత ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫొటో జర్నలిస్టులకు ప్రభుత్వం అండగా ఉంటుంద, జర్నలిస్టులతో సమానంగా ఫొటో జర్నలిస్టులకు సౌకర్యాలు కల్పిస్తామని అన్నారు. కాగా బషీర్‌బాగ్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన ఛాయాచిత్ర పోటీల్లో ఆంధ్రజ్యోతి ఫొటో జర్నలిస్టులు అశోకుడు యాదవ్, బి.లవకుమార్ (హైదరాబాద్), నాగఫణి రాజు(జనగాం) బహుమతులు గెలుచుకున్నారు. బహుమతుల ప్రదాన కార్యక్రమంలో మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, కమిషనర్ నవీన్ మిట్టల్, సాంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ, సంఘం అధ్యక్షుడు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



కవిత చేతులమీదుగా పురస్కారం అందుకొంటున్న ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ వీరగోని హరీశ్



పి.శ్రీధర్ (జగిత్యాల)



సుధాకర్‌గౌడ్



సత్యం

ఇంట్లో మరుగుదొడ్డి లేదని భర్తకు విడాకులు

జైపూర్, ఆగస్టు 19: ఇంట్లో మరుగుదొడ్డి కట్టించలేదని ఓ భార్య.. భర్తకు విడాకులిచ్చిన ఘటన రాజస్థాన్‌లోని బిల్వారా జిల్లాలో చోటుచేసుకుంది. ఎన్నిసార్లు మొత్తుకున్నా ఇంట్లో మరుగుదొడ్డి కట్టించలేదని, తనకు తన భర్త నుంచి విడాకులు కావాలని ఫ్యామిలీ కోర్టును కోరింది. బాధితురాలి పట్ల ఆమె భర్త క్రూరంగా ప్రవర్తించాడని, హింసకు గురిచేశాడని భావించిన కోర్టు బాధితురాలికి విడాకులు మంజూరు చేసింది.

పోలీసులను కొట్టిన జవాన్లు

శ్రీనగర్, ఆగస్టు 19: పౌరులను ఎందుకు వేధింపులకు గురిచేస్తున్నారని ప్రశ్నించినందుకు ఆర్మీ సైనికులు ఇద్దరు పోలీసులపై దాడి చేశాడు. ఈ ఘటన శనివారం జమ్మూకశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలో జరిగింది. దాడిలో తీవ్రంగా గాయపడిన ఒక పోలీసును ప్రాథమిక చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.



న్యాయం కోసం న్యాయమూర్తి సైకిల్ యాత్ర

రాట్లం(మధ్యప్రదేశ్), ఆగస్టు 19: న్యాయవ్యవస్థకు, న్యాయస్థానానికి అధ్యక్షత వహించి నిష్పక్షపాతంగా తీర్పునిచ్చే హోదాలో ఉన్న వ్యక్తి ఆయన. అన్యాయాన్ని నిర్ధాక్షిణ్యంగా అణచివేసే అధికారాలతో ధర్మాసనాన్ని అధిరోహించిన న్యాయమూర్తి అతడు. కానీ, తనకే అన్యాయం జరిగిందని, న్యాయం కోసం ఏకంగా 700 కిలోమీటర్ల సైకిల్ యాత్రను మొదలుపెట్టారు మధ్యప్రదేశ్‌కు చెందిన అడిషనల్ సెషన్స్ జడ్జి ఆర్‌కె శ్రీవాస్. దుష్ప్రవర్తన పేరిట సస్పెండైన ఆయన.. రోజుకు 100కిలోమీటర్ల చొప్పున నీముచ్ నుంచి జబల్‌పూర్ వరకు సైకిల్ యాత్ర చేసి, జబల్‌పూర్‌లోని హైకోర్టు ముందు సత్యాగ్రహం చేస్తానన్నారు. బదిలీ విధానం-2015కు వ్యతిరేకంగా తనను 15 నెలల కాలంలో నాలుగు సార్లు బదిలీ చేశారని ఆరోపించారు. తనపై సస్పెన్షన్ వేటేసిన హైకోర్టు న్యాయమూర్తులపై సుప్రీంకోర్టులో ధిక్కార పిటిషన్ దాఖలు చేశానని చెప్పుకొచ్చారు.

లోకం తీరు



ఉష్ణోగ్రతలు

కేంద్రం	కనిష్ఠం	గరిష్ఠం
ఆదిలాబాద్	21.2	26.4
హైదరాబాద్	21.9	25.7
మహబూబ్‌నగర్	22.5	26.0
నల్లగొండ	23.4	28.6
ఖమ్మం	24.0	28.0
వరంగల్	24.5	25.5



స్మృతి ఆదేశాలను పాటించనందుకే నన్ను తీసేశారు

సమాచార ప్రసార శాఖకు నేనే నెంబర్ 1 టార్గెట్ అయ్యా. ఇందుసర్కార్ సినిమాకు నేను అనుమతి నిరాకరించినప్పటినుంచి ఇది మొదలైంది. ఆ సినిమాకు ఎందుకు అనుమతి నిరాకరించారంటూ స్మృతి ఇరానీ నాకు ఫోన్ చేసి అడిగారు. నిబంధనల మేరకే నడుచుకుంటున్నా అని స్పష్టం చేశా. ఆమె ఇగోని సంతృప్తి పరచనందుకే నన్ను తీసేశారు.

- సెంట్రల్ సెన్సర్ బోర్డు మాజీ చైర్మన్ పంకజ్ నిహ్లానీ



రాహుల్.. అమేఠీని వదిలేయ్

కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ ప్రాతినిధ్యం వహిస్తున్న అమేఠీ నియోజకవర్గంలో అభివృద్ధి ఎక్కడా కనిపించడంలేదు. నియోజకవర్గ అభివృద్ధిని రాహుల్ పట్టించుకోవడంలేదు. తనకు తీరిక లేకపోతే ఆయన అమేఠీ వదిలేస్తే మంచిది. అప్పుడు వేరే ఎవరైనా వచ్చి అభివృద్ధి పనులు చేపట్టే అవకాశం ఉంది

- కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ

నేటి పెట్రో ధరలు (లీ.)

పెట్రోల్	డీజిల్
పాత ధర రూ.72.39	పాత ధర 62.13
కొత్త ధర రూ.72.40	కొత్త ధర 62.00
పెరుగుదల 1 పైస	తగ్గుదల 13 పైసలు



గర్భిణుల్లో రక్తపోటు.. భవిష్యత్తులో హృద్రోగం!

టొరంటో, ఆగస్టు 19: గర్భంతో ఉన్నపుడు రక్తపోటుతో ఇబ్బంది పడే మహిళలకు భవిష్యత్తులో హృద్రోగ వ్యాధులు వచ్చే అవకాశాలున్నాయని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. నాలుగేళ్లపాటు మొదటి సారి గర్భం దాల్చిన 1,46,748 మంది మహిళల్ని పరీక్షించగా రక్తపోటు ఉన్న వారు 2.2 రెట్లు ఎక్కువగా గుండె సంబంధిత వ్యాధులకు గురయ్యారని, మరికొంతమందిలో 5.6 రెట్లు రక్తపోటు ఎక్కువయ్యిన్నట్లు తేలిందని కెనడాలోని మెక్‌గిల్ యూనివర్సిటీ పరిశోధకులు తెలిపారు.

గర్భనిరోధక గోలీలతో కీళ్లవాతం దూరం



లండన్, ఆగస్టు 19: వరుసగా ఏడు లేదా అంతకంటే ఎక్కువ సంవత్సరాలు గర్భ నిరోధక గోళీలను వాడే మహిళల్లో కీళ్లవాతం ముప్పు తగ్గుతుందట. రుమటాయిడ్ కీళ్లవాతానికి (ముదులాస్థి కీళ్లనొప్పులు) గర్భనిరోధక గోలీలు సమర్థవంతంగా పనిచేసినట్లు తమ పరిశోధనల్లో తేలిందని స్వీడన్‌కు చెందిన కరోలిన్స్కా ఇనిస్టిట్యూట్ పరిశోధకులు తెలిపారు. 1996 నుంచి 2014 మధ్య స్వీడన్‌లో నివసించిన 18 ఏళ్ల పైబడిన స్త్రీలను పరీక్షించగా 15 శాతం కీళ్లవాతం ముప్పు తగ్గిందని వెల్లడించారు.



నిర్మల్ జిల్లా భైంసా మండలం వట్టోలిలో ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు 45 మంది శనివారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోచేరారు. ప్రైవేట్ పాఠశాలల ఆగడాలు తట్టుకోలేని గ్రామస్థులు రెండు రోజుల క్రితం వీడీసీ ఆధ్వర్యంలో సమావేశమయ్యారు. వీడీసీ తరపున ప్రైవేట్‌గా ఇద్దరు ఉపాధ్యాయులను నియమించారు, రేకుల షెడ్డును ఏర్పాటు చేయ్యాలని అందుకు అవసరమయ్యే డబ్బులను గ్రామస్థులే సమకూర్చాలని తీర్మానించారు. ఇదివరకే 15 మంది విద్యార్థులు ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారు. దీంతో 60 మంది విద్యార్థులయ్యారు. ఎంఈవో సదానందం అధ్వర్యంలో తమ పిల్లలను ప్రైవేట్‌కు పంపేది లేదని ప్రతిజ్ఞ బూనారు.

- భైంసా రూరల్

పెద్దపల్లి జిల్లా బ్రాహ్మణపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలను తెరిపించాలని విద్యార్థులు డీఈవో కారును అడ్డుకొని ధర్నా చేశారు. శనివారం న్యాయవిజ్ఞాన సదస్సుకు హాజరయ్యేందుకు వచ్చిన డీఈఓ కారును అడ్డుకుని హెడ్‌మాస్టర్‌ను సస్పెండ్ చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. సోమవారం పాఠశాలను తెరిపిస్తామని డీఈఓ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. న్యాయ విజ్ఞాన సదస్సుకు వచ్చిన జడ్జీలకు గ్రామస్తులు పాఠశాల సమస్యను మొర పెట్టుకున్నారు.

- పెద్దపల్లి రూరల్



సింగరేణి లాభాల్లో తగ్గుదల

- పన్నుల పెరుగుదలే కారణం
- బోర్డు సమావేశంలో వార్షిక లెక్కలకు ఆమోదం



హైదరాబాద్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): సింగరేణి సంస్థపై పన్నుల భారం పెరగడంతో లాభాలు సగానికి పైగా పడిపోయాయి. 2016-17 సంవత్సరానికి సింగరేణి లాభాలు రూ.395.38 కోట్లకే పరిమితమయ్యాయి. 2015-16లో పన్నుల రూపేణా రూ.4,651 కోట్లు కట్టిన సింగరేణి రూ.1,070 కోట్ల మేర లాభాలు రాగా, ఈ ఏడాది పన్నుల రూపేణా అక్షరాలా రూ.6,056 కోట్లు కట్టాల్సి రావడంతో లాభాలు తగ్గిపోయినట్లు వెల్లడైంది. సింగరేణి సీఎండీ ఎన్.శ్రీధర్ అధ్యక్షతన శనివారం బోర్డు సమావేశం జరిగింది. 2016-17 సంవత్సరానికి 96వ వార్షిక లెక్కలకు బోర్డు ఆమోదం తెలిపింది. గతేడాదితో పోల్చితే లాభాలు భారీగా పడిపోయాయని, కేంద్రప్రభుత్వానికి రూ.2,888 కోట్లు... రాష్ట్రప్రభుత్వానికి రూ.3,168 కోట్లు పన్నుల రూపేణా చెల్లించినట్లు పేర్కొన్నారు. కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద రూ.30 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. సమావేశంలో కొత్త గనుల కోసం సంబంధించి ఆర్థిక అంచనాలకు ఆమోదం తెలిపారు. ఇందారంఖని ఓపెన్‌కాస్ట్(శ్రీరాంపూర్), కేటీకే ఓపెన్‌కాస్ట్-2(భూపాలపల్లి), శాంతిఖని లాంగ్‌వాల్(మందమర్రి) కొత్త గనులకు ఆమోదం తెలిపారు. సమావేశంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ డైరెక్టర్ జేఎస్.బింద్రా, సింగరేణి డైరెక్టర్లు బి.భాస్కరరావు, ఎస్.చంద్రశేఖర్, ఎస్.శంకర్ పాల్గొన్నారు.



దళిత వ్యతిరేక పాలన: లక్ష్మణ్

యాదాద్రి రూరల్, ఆగస్టు19 : రాష్ట్రంలో దళిత వ్యతిరేక పాలన సాగుతోందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ ఆరోపించారు. శనివారం ఆయన యాదాద్రిభువనగిరి జిల్లా గుట్టలో మాట్లాడుతూ దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో సీఎం కేసీఆర్ విఫలమయ్యారని ఆరోపించారు. దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వకుండా ఇంకెన్నాళ్లు మోసం చేస్తారని ప్రశ్నించారు. రాబోయే కాలంలో కేసీఆర్ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెబుతారన్నారు. ప్రధాని మోదీ దళితులకు పెద్ద పీట వేస్తున్నారని, దానికి నిదర్శనం భారత రాష్ట్రపతిగా కోవింద్‌ను నియమించడమేనని పేర్కొన్నారు.

పట్టిసీమ తరహాలో పరిహారం చెల్లించాలి

- పోలవరం నిర్వాసితుల డిమాండ్
- చింతూరులో అఖిలపక్షం ఆధ్వర్యంలో బంద్

చింతూరు: పట్టిసీమ, పురుషోత్తపట్నం తరహాలో పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ శనివారం విలీన మండలాల అఖిలపక్షం, పోలవరం నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా చింతూరులో బంద్ నిర్వహించారు. ఈసందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే సున్నం రాజయ్య మాట్లాడుతూ ఒకే ప్రాజెక్టు, ఒకే పరిహారం నిబంధనను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో విలీన మండలాల్లో ఎకరా భూమికి రూ.1.15 లక్షలు మాత్రమే చెల్లించారని, 2013 భూసేకరణ చట్టం ప్రకారం వారికి కూడా గతంలో ఇచ్చిన పరిహారాన్ని మినహాయించి మిగిలిన సొమ్ము చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈవిషయంలో ఆంధ్రప్రదేశ్‌లోని విలీన మండలాలతో పాటు ముంపునకు గురికానున్న ఒడిసాలోని మల్కన్‌గిరి, ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాల నిర్వాసితులంతా ఏకంకావాలని పిలుపునిచ్చారు. మల్కనగిరి ఎమ్మెల్యే మడకం మనీష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇంతవరకు తమ ప్రాంతంలో ముంపుపై సర్వే చేయలేదని విమర్శించారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లా నిర్వాసితుల సంఘం నాయకుడు విజయ్ మాట్లాడుతూ పోలవరంతో తమ రాష్ట్రంలో పలు గ్రామాలు ముంపునకు గురయ్యే పరిస్థితి ఉందని, ఏపీ ప్రభుత్వం తమ ప్రాంత నిర్వాసితులకు హామీ ఇవ్వడం లేద ని అన్నారు.



కోతిని మింగిన కొండచిలువ

జగిత్యాల రూరల్: జగిత్యాల జిల్లా రూరల్ మండలంలోని వెల్దుర్తి గ్రామశివారులోని చెరువుకట్ట సమీపంలో శనివారం ఓ కోతిని కొండచిలువ మింగింది. గమనించిన స్థానికులు కొండచిలువను పట్టుకుని చంపివేశారు. గ్రామంలోని రైతులు తమ మొక్కజొన్న తోటలలోకి వెళ్లగా కోతిని మింగుతూ కొండచిలువ కనిపించిందని తెలిపారు.

కాళేశ్వరాన్ని అడ్డుకునేందుకు కుట్ర

- మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి
- మైనార్టీల సంక్షేమానికి పెద్ద పీట
- మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

కోటగిరి/దిలావర్‌పూర్, ఆగస్టు 19 : లక్షలాది ఎకరాలను సస్యశ్యామలం చేసేందుకు వేలకోట్ల రూపాయలతో నిర్మించ తలపెట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పనులను అడ్డుకునేందుకు కాంగ్రెస్ నాయకులు కుట్ర పన్నుతున్నారని మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. శనివారం నిజామాబాద్ జిల్లా కోటగిరిలో మాట్లాడుతూ ప్రాజెక్టును అడ్డుకునేందుకు కాంగ్రెస్ 119 కేసులు వేసిందన్నారు. గుండ్లపోచమ్మ ప్రాజెక్టు పనులను అడ్డుకునే ప్రయత్నం చేస్తోందన్నారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా కాళేశ్వరం ప్రాజెక్టు పనులు వచ్చే ఏడాదికల్లా పూర్తవడం ఖాయమన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు ఢిల్లీలో అటవీశాఖ అనుమతులు లభించాయన్నారు. పర్యావరణ అనుమతులు మాత్రమే రావాల్సి ఉందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అనుమతులపై ఈనెల 22నుంచి ఢిల్లీ బృందం క్షేత్రస్థాయి సందర్శన చేయనుందన్నారు. ప్రాజెక్టులను అడ్డుకుంటే చరిత్రహీనులవుతారని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. రాష్ట్రంలో ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లో పలువురు ముస్లిం మైనార్టీలు టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.



లింగమయ్య ఆలయం వద్ద సీసీ రోడ్డును ప్రారంభిస్తున్న మంత్రి

ఆర్‌డబ్ల్యూఎస్ డీఈపై వేటు

సమావేశానికి వివరాలతో రాలేదని డిప్యూటీ సీఎం కడియం ఆగ్రహం

జనగామ: దేవాదుల ఎత్తిపోతల పథకం, మిషన్‌భగీరథ తదితర అభివృద్ధి పనులపై శనివారం జనగామ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి తగిన వివరాలతో హాజరుకాని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ అనిల్‌కుమార్ సస్పెన్షన్‌కు అదేశించారు. మిషన్‌భగీరథ పనుల పురోగతిపై డిప్యూటీ సీఎం సమీక్ష నిర్వహించారు. లింగాలఘణపురంలో జరిగే మిషన్ భగీరథ పనుల వివరాలు డీఈ వద్ద లేకపోవడంతో తీవ్రంగా మందలించారు. కనీస సమాచారం లేకుండా సమీక్ష సమావేశానికి హాజరు కావడం, తప్పుడు సమాచారం అందించి విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేసినందున వెంటనే ఆయనను సస్పెండ్ చేయాల్సింగా ఎస్ఈని ఆదేశించారు.



విద్యార్థి మల్లేశ్‌ను సన్మానిస్తున్న కలెక్టర్ చంపాలాల్, ఎమ్మెల్యే కోవ లక్ష్మి

కృషి పట్టుదల ఉంటే సాధ్యం కానిది లేదు

- కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించిన విద్యార్థిని సన్మానించిన కలెక్టర్, ఎమ్మెల్యే

ఆసిఫాబాద్ రూరల్, ఆగస్టు 19 : కృషి, పట్టుదల ఉంటే సాధ్యం కానిది ఉండదని ఆసిఫాబాద్ కలెక్టర్ చంపాలాల్ అన్నారు. కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించిన విద్యార్థి నాయిని మల్లేశ్ శనివారం ఆసిఫాబాద్ చేరుకోగా పాఠశాలల సిబ్బంది, విద్యార్థులు, స్వేరోస్ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. పాఠశాలలో మల్లేశ్‌తో పాటు ఆయన తల్లిదండ్రులను కలెక్టర్ చంపాలాల్, ఎమ్మెల్యే కోవ లక్ష్మి సన్మానించారు. ఎమ్మెల్యే కోవలక్ష్మి మాట్లాడుతూ మల్లేశ్ ఆదివాసీలకు స్ఫూర్తిగా మారాడన్నారు.

ఇద్దరు రైతుల ఆత్మహత్య

తాంసి, ఆగస్టు 19: ఆదిలాబాద్ జిల్లాలో శనివారం ఇద్దరు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. తాంసిలో కౌలు రైతు బట్టుచిన్న రాజన్న(33) పురుగుల మందు తాగాడు. అప్పులు తీర్చే మార్గం కానరాక బలవన్మరణం చెందాడు. తలమడుగు మండలం కజ్జర్లలో మొట్టె మల్లయ్య(50) అప్పుల భారం పెరిగి ఉరి వేసుకున్నాడు.

రుబెల్లా వికటించి ఇద్దరు బాలికలు ఆసుపత్రిపాలు

జూలూరుపాడు/ఓదెల, ఆగస్టు 19: మిజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్ వికటించి శనివారం రాష్ట్రంలో ఇద్దరు విద్యార్థినులు అస్వస్థులయ్యారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు వ్యాక్సిన్ వేయగా తొమ్మిదో తరగతి విద్యార్థిని బాణోత్ భవాని అస్వస్థతకు గురైంది. ఆమెను పీహెచ్‌సీకి తరలించి వైద్యసేవలను అందచేశారు. పెద్దపల్లి జిల్లా ఓదెలలో ఆకినపల్లి రక్షిత అనే విద్యార్థిని రుబెల్లా టీకా వికటించి తీవ్ర అస్వస్థతకు గురైంది. ఆమెను నిలోఫర్ చిల్డ్రన్ ఆసుపత్రికి తరలించారు.

పేదరిక నిర్మూలనకే బ్రాహ్మణ పరిషత్

సూర్యాపేటలో బ్రాహ్మణ సదనానికి మంత్రి జగదీశ్ శంకుస్థాపన



బ్రాహ్మణ సదనానికి శంకుస్థాపన చేస్తున్న జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట,ఆగస్టు 19: బ్రాహ్మణుల్లో పేదరికాన్ని పారదోలేందుకు సీఎం కేసీఆర్‌కృషి చేస్తున్నారని, తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌ను అందుకే ఏర్పాటు చేశారని మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా దురాజ్‌పల్లి వద్ద రూ.75 లక్షలతో నిర్మించే బ్రాహ్మణ సదనం పనులకు శనివారం శంకుస్థాపన చేసి మాట్లాడుతూ పేద బ్రాహ్మణ విద్యార్థుల విద్యాభివృద్ధికి అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు. కోట్లు విలువ చేసే ఎకరం స్థలాన్ని డాక్టర్ రామయ్య - విజయలక్ష్మి దంపతులు విరాళంగా ఇవ్వడం హర్షణీయమన్నారు. తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ కేవీ రమణాచారి మాట్లాడుతూ కంచికామకోటి పీఠం సహకారంతో సూర్యాపేటలో సాంప్రదాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. బ్రాహ్మణులు పౌరోహిత్యానికే పరిమితం కాకుండా వ్యాపారాలు, పరిశ్రమలు నెలకొల్పేందుకు బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం చేస్తామన్నారు.



ఆధునికీకరణకు ముందు అస్తవ్యస్తంగా ఉన్న పాలేరు పాత కాలువ



ఆధునికీకరణ తర్వాత కాలువ

పాతకాల్వ అయ్యింది కొత్తగా..

పాలేరు పాతకాలువకు పునరుజ్జీవం

- శరవేగంగా పూర్తయిన ఆధునికీకరణ పనులు
- నెరవేరిన మంత్రి తుమ్మల హామీ

(ఆంధ్రజ్యోతిప్రతినిధి-ఖమ్మం): ఒకవైపు గోదావరి, మరోవైపు కృష్ణా రెండు నదుల జలాల ప్రవాహంతో ఉన్న ఉమ్మడి ఖమ్మంజిల్లాకు వర్షాలు రాకపోతే కరువు కాటకాలు తప్పడంలేదు. ఈకరువు పరిస్థితి నుంచి విముక్తి కలిగించేందుకు తెలంగాణ ఏర్పడిన తర్వాత భక్తరామదాసు, సీతారామ సాగునీటి ప్రాజెక్టులతోపాటు ఇతర ప్రాజెక్టుల కాలవల ఆధునీకరణ పనులు జిల్లాలో శరవేగంగా సాగుతున్నాయి. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషితో సాగునీటి పథకాలకు నిదులు కేటాయింపుతోపాటు పనులు కూడా హైస్పీడ్‌లో ముందుకు పోతున్నాయి. నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలోని పాలేరు రిజార్వయర్‌పై ఉన్న పాత కాల్వ పనులు కూడా సకాలంలో పూర్తి చేయించారు. దీంతో పాతకాల్వ కొత్త రూపం దాల్చింది. పాలేరు రిజర్వాయర్‌కు పూర్తిస్థాయిలో సాగర్‌నీరు చేరితే అధికారికంగా ఈకాల్వనుంచినీటి విడుదలను చేయనున్నారు. సుదీర్ఘ చరిత్ర కలిగిన పాలేరు పాతకాల్వకు కొంతకాలం నీళ్లు సక్రమంగా అందినప్పటికీ ఆ తర్వాత పాత కాలువ కాలక్రమేణా పూడికతో నిండిపోయి అస్తవ్యస్తంగా మారింది. ఈ కాలువ మరమ్మతులకోసం ఏళ్లగా ఆయకట్టు రైతులు అనేక మంది ప్రజాప్రతినిధులకు నేతలకు విన్నవించినా ఫలితం లేకుండాపోయింది. పాలేరు ఉప ఎన్నికల తరుణంలో తుమ్మల నాగేశ్వరరావుకు పాలేరు పాత కాలువ దుస్థితిని అక్కడి రైతులు వివరించారు. మంత్రి తుమ్మల దాన్ని ఆధునికీకరించి చివరి భూములకు నీళ్లు పారిస్తానంటూ హామీ ఇచ్చారు. గెలిచిన తర్వాత హామీని అమల్లోపెట్టి పూర్తిచేయించారు. రూ.23.5కిలోమీటర్ల పొడవు 5.65మీటర్ల వెడల్పుతో ఉన్న పాలేరుపాత కాలువ అభివృద్ధికి రూ.70కోట్లను మంత్రి తుమ్మల మంజూరు చేయించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 16న కాలువ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పాతకాలువ నిర్మాణం పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ అధికారులకు కాంట్రాక్టర్లకు సూచనలిస్తూ కేవలం 70రోజుల్లో పనులను పూర్తిచేయించారు. వాస్తవానికి ఈ కాలువ మరమ్మతులు పూర్తి చేయడానికి రెండేళ్ల సమయం ఉంది. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కాలువకు రివిటింగ్, సిమెంట్ లైనింగ్, బెడ్ కాంక్రీట్, 32తూములు, 9యూటీలు, రెండు వంతెనలు, నాలుగు షట్టర్లు నిర్మించి ఆధునికీకరణ పనులను శరవేగంగా పూర్తిచేయించారు. ఈనెల 12న ఎన్నెస్పీ అధికారులు ట్రయల్‌రన్ నిర్వహించారు. త్వరలోనే అధికారికంగా నీటిని విడుదల చేసేందుకురంగం సిద్ధం చేస్తున్నారు.ఎమ్మెల్యేగా గెలిచిన 18నెలల్లోనే భక్తరామదాసు ప్రాజెక్టు, పాలేరు పాత కాలువపునర్నిర్మాణం ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందించిన ఘనత ఆర్అండ్‌బీ మంత్రి తుమ్మలకు దక్కబోతోంది.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనాల శాఖ
(జాతీయ రహదారులు) ద్వారా
భారత ప్రభుత్వం (రోడ్లు రవాణా & రహదారుల మంత్రిత్వ శాఖ)

టెండరు కోరుతూ ప్రకటన

No.నం. SE(R&B)NH/HYD/14,15/2017-18 తేది. 16.08.2017

దిగువ సెక్షన్ల కొరకు సవివర ప్రాజెక్ట్ నివేదిక తయారీ కొరకు MoRT & H జాబితాలో గల కన్సల్టెంట్ల నుండి ఆన్‌లైన్‌లో ప్రతిపాదనల కొరకు అభ్యర్థన (RFP) కోరబడుచున్నది.

(i) రోడ్ భద్రతా వార్షిక ప్రణాళిక 2017–18 క్రింద తెలంగాణ రాష్ట్రంలో NH 65 యొక్క పూణె – హైదరాబాద్ సెక్షన్‌పై కి.మీ. 507/0 నుండి 509/0 వరకు సర్వీసు రోడ్లు, జంక్షన్ల అభివృద్ధి, డ్రెయిన్లు మొ. వాటి ఏర్పాటు ద్వారా రోడ్ భద్రతను మెరుగుపరచుటకు DPR తయారీ మరియు సాధ్యాసాధ్యాల అధ్యయనం కొరకు కన్సల్టెన్సీ సర్వీసులు.

(ii) రోడ్ భద్రతా వార్షిక ప్రణాళిక 2017–18 క్రింద తెలంగాణ రాష్ట్రంలో NH 44 యొక్క హైదరాబాద్ – బెంగళూరు సెక్షన్‌పై కి.మీ. 20/0 నుండి 22/3 వరకు సర్వీసు రోడ్లు, పాదచారులకు కాలిబాటల వసతులు, మీడియన్ రైలింగ్ రోడ్ సైన్స్ / మార్కింగ్‌లు మొ. ఏర్పాటు ద్వారా రోడ్ భద్రత మెరుగుపరచుటకు DPR తయారీ మరియు సాధ్యాసాధ్యాల అధ్యయనం కొరకు కన్సల్టెన్సీ సర్వీసులు.

RFP డాక్యుమెంట్‌లో ఇచ్చిన అన్ని సూచనలను క్షుణ్ణంగా పరిశీలించవల్సిందిగా కన్సల్టెంట్లు కోరబడుచున్నారు. సవివర RFP డాక్యుమెంట్‌ను CPP పోర్టల్ ఆఫ్ NIC (https://eprocure.gov.in) నుండి 19.08.2017 నుండి చూడవచ్చును మరియు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.

సూపరింటెండింగ్ ఇంజినీర్ (R&B)
NH సర్కిల్, హైదరాబాద్.

DIPR RO No.234PP/CL/ADVT/1/1/2017-18, తేది: 19.08.2017

తెలంగాణ ప్రభుత్వం
జిల్లా కలెక్టర్ కార్యాలయం, మహబూబ్‌నగర్
ప్రకటన

Rc.No. Spl./Estt/2017, తేది: 17.08.2017

1. ప్రభుత్వ వైద్య కళాశాల, మహబూబ్‌నగర్‌కు (22) జూనియర్ రెసిడెంట్ ఉద్యోగాలు భర్తీ చేయుటకు ప్రకటన & 2. తెలంగాణ రాష్ట్రం, మహబూబ్‌నగర్ వద్ద ప్రభుత్వ వైద్య కళాశాల & జనరల్ ఆసుపత్రిలో ఔట్ సోర్సింగ్ సర్వీసుల నియామకం. దరఖాస్తుకు తేది, ఇతర వివరాలను http://mahabubnagar.nic.in/ మరియు http: //gmcmbnr-ts.orgలో చూడవచ్చును.

సం/– జిల్లా కలెక్టర్, మహబూబ్‌నగర్

DIPR Ro No - 1381/CL/ADVT/1/1/2017-18 Dt. 19.08.2017

BHARAT SANCHAR NIGAM LIMITED
(A Govt of India Enterprise) O/o. General Manager Telecom District, Adilabad. Ph. 08732-236979

E-TENDER NOTICE No. TD/ADB/GENERAL/HIRING VEHICLES/2017-18/8 Dt: 19-08-2017

Sub: e-TENDERING HIRING OF MULTIUTILITY COMMERCIAL NON-AC VEHICLES FOR ZONE-I, ZONE-II, ZONE-III AND ZONE-IV. E-Tender document can be downloaded from www.ap.bsnl.co.in or https:// eprocurement.synise.com/bsnl1/ap/from 21-08-2017 to 11-09-2017. The last date for submission bids 1300hrs of 11-09-2017

Sd/- AGM(Hr&Admn)O/o GMTD-Adilabad

తెలంగాణ ప్రభుత్వం
రహదారులు & భవనాల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

1) సూపరింటెండింగ్ ఇంజినీర్ (R&B), ఖమ్మం సర్కిల్, NIT No.16/SEK/2017-18, తేది: 16.08.2017 ప్రకారం ఖమ్మం జిల్లాలో 1RSI పని మరియు కొత్తగూడెం భద్రాద్రి జిల్లా వద్ద 2RSI పనుల కొరకు ఇ–ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారం క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి.
2) టెండరుదారులు టెండరు షెడ్యూలును ఇ–మార్కెట్ ప్లేస్ అనగా www.eprocurement.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. టెండర్ల స్వీకరణకు ఆఖరి తేది: 28.08.2017న లేదా ఆలోగా మ॥ 03.30 గం.వరకు. తదుపరి వివరాలను ఇ–ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.eprocurement.gov.inలో చూడవచ్చును.

సం/– సూపరింటెండింగ్ ఇంజినీర్ (R&B), ఖమ్మం సర్కిల్ :: ఖమ్మం

DIPR Ro No. 1377/CL/ADVT/1/1/2017-18, Dt: 19.08.2017

ICAR - డైరెక్టరేట్ ఆఫ్ పౌల్ట్రీ రీసెర్చ్
రాజేంద్రనగర్, హైదరాబాద్ 500 030
ఫోన్: 040–24017000/24015651, ఫ్యాక్స్ 040–24017002,
ఇమెయిల్: pdpoult@ap.nic.in, వెబ్‌సైట్: www.pdonpoultry.org
(ISO 9001:2008 ధృవీకృతమైనది) (సర్దార్ పటేల్ బెస్ట్ ఇన్‌స్టిట్యూట్ అవార్డ్ 2013 గ్రహీత)

F.No.1-149/2016-17/Estt./ తేది: 19.08.2017

ప్రకటన

OBC కొరకు 1 కేటాయించబడిన మరియు జనరల్ కేటగిరీకి 1 కేటాయించబడిన 2 (రెండు) లోయర్ డివిజన్ క్లర్క్స్ ఖాళీల నియామకం/భర్తీ చేయుటకు సంబంధించి ఎంప్లాయిమెంట్ న్యూస్‌లో, ది హిందూ, డైలీ హిందీ మిలాప్, ఆంధ్రజ్యోతి వార్తాపత్రికలలో మరియు DPR వెబ్‌సైట్‌లో ప్రచురించబడిన 15 డిసెంబర్, 2016 తేదీగల F.No.1-149/2016-17 ప్రకారం ఈ డైరెక్టరేట్ ప్రకటనకు నిర్దేశంతో ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా LDCల ఉద్యోగం కొరకు ఇదివరకే దరఖాస్తు దాఖలుచేసిన అభ్యర్థులు/దరఖాస్తుదారులందరూ ASRB/ICAR వెబ్‌సైట్ అనగా www.asrb.org.in / www.icar.org.in దర్శించి మరియు ఇచ్చిన లింక్‌పై ఆన్‌లైన్‌లో లభించే దరఖాస్తు నమూనాలో వారి వివరాలను 4 సెప్టెంబర్, 2017 లేదా ఆలోగా సా.5.00 గం. వరకు దాఖలు చేయవలెను. తదుపరి వివరాలకు దర్శించండి: www.asrb.org.in / www.icar.org.in / www. pdonpoultry.org.in

4 సెప్టెంబర్, 2017 (సా.5.00 గం)లోగా పైన తెలిపిన లింక్‌పై వ్యక్తిగత వివరాలను నమోదుచేయడం విఫలమైనచో వారు ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షకు హాజరగుటకు అనుమతించబడరు.

సం/– AVGK మూర్తి, పరిపాలనా అధికారి.

తెలంగాణ ప్రభుత్వం
రెవెన్యూ శాఖ
జిల్లా కలెక్టర్, జనగాం గారిచే జారీ చేయబడిన
ఫారం - ఎఫ్ ప్రకటన
(రూలు–7 (సి)చూడుము)

కలెక్టర్ జనగాం లేఖ సంఖ్య : జి/1729/2017 తేది : 18-08-2017
జిల్లా గెజిట్ సంఖ్య : JN/LA/240/2017 తేది : 18-08-2017
ప్ర.ఉ.క., జనగాం లేఖ సంఖ్య :ఎ3/219/2017 తేది : 09-08-2017

జె.చొక్కారావు గోదావరి ఎత్తిపోతల పథకం క్రింద బొమ్మకూరు రిజర్వాయరు ఎడమ ప్రధాన కాలువ యొక్క 2R-2L-D-4R కిమీ0.000 నుండి 0.700 వరకు కాలువ నిర్మాణము కొరకు రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపూర్ గ్రామములో ఎ.2-16 గుంటల భూమిని ప్రజా ప్రయోజనముల నిమిత్తము సేకరించుటకు నిర్ణయించి, జిల్లా కలెక్టర్, జనగాం గారి లేఖ నెం. బి/08/2015, తేది : 10-02-2017 ద్వారా ప్రాథమిక ప్రకటన జారీ చేయబడినది.

ఇట్టి ప్రకటన ననుసరించి పరస్పర సంప్రదింపుల ద్వారా భూమి నష్టపరిహారమును పొందుటకు ఈ దిగువ చూపిన భూనిర్వాసితులు (భూ యజమానులు మరియు ఇతరులు) వారి అంగీకారమును తెలుపుతూ ప్రత్యేక ఉప-కలెక్టరు, భూ.సే., ఆర్ అండ్ ఆర్., యూనిట్-1, జనగాం గారి కార్యాలయములో జిల్లా సంప్రదింపుల కమిటీ ఎదుట తేది : 09-08-2017 రోజున ఉదయం 11.00 గంటలకు హాజరైనారు.

i) భూ యజమానుల వివరములు :

క్రమ సం.	భూ యజమాని పేరు	సర్వే నెం.	విస్తీర్ణము ఎ.గుం	రిమార్కులు
1	2	3	4	5
1.	జట్టు (బక్క) మల్లయ్య తండ్రి : వెంకటయ్య	806	0–25	
2.	తోట హరీష్ తండ్రి : కొమురయ్య	808	0–06	
3.	బక్క రమేష్ తండ్రి : బుచ్చయ్య	808	0–06	
4.	బక్క జంపయ్య తండ్రి : ఎల్లయ్య	808	0–17 ½	
5.	బక్క యాదగిరి తండ్రి : ఎల్లయ్య	808	0–17 ½	
6.	బక్క కొమురయ్య తండ్రి : కొమురయ్య	808	0–09	
7.	కదరి రాజు తండ్రి : యాదగిరి	808	0–15	
		మొత్తం	2–16	

ii) భూమితో సంబంధము కల ఇతరుల వివరములు :

పైన పేర్కొనబడిన వివరములపై ఏమైనా అభ్యంతరములు గాని, ఆక్షేపణలు ఉన్నచో, అందుకు తగిన సాక్ష్యాధారములతో యుక్తంగా ఈ ప్రకటన జారీ చేసిన 7–రోజులలోపు జిల్లా కలెక్టరు, జనగాం గారి ఎదుట హాజరగుటకు గాను తెలుపనైనది.

ప్రత్యేక ఉప-కలెక్టరు, భూ.సే., ఆర్ అండ్ ఆర్., యూనిట్–1, సీటీపారుదల ప్రాజెక్టులు, జనగాం
సంయుక్త కలెక్టర్ జనగాం జిల్లా
జిల్లా కలెక్టర్ జనగాం

తెలంగాణ ప్రభుత్వం
రెవెన్యూ శాఖ
జిల్లా కలెక్టర్, జనగాం గారిచే జారీ చేయబడిన
ఫారం - ఎఫ్ ప్రకటన
(రూలు 7(సి) చూడుము)

కలెక్టర్ జనగాం లేఖ సంఖ్య : జి/1728/2017 తేది : 18-08-2017
జిల్లా గెజిట్ సంఖ్య : JN/LA/240/2017 తేది : 18-08-2017
ప్ర.ఉ.క., జనగాం లేఖ సంఖ్య : ఎ3/215/2017 తేది : 09-08-2017

జె. చొక్కారావు గోదావరి ఎత్తిపోతల పథకం క్రింద బొమ్మకూరు రిజర్వాయరు ఎడమ ప్రధాన కాలువ యొక్క 5R-D3-4R కిమీ 0.000 నుండి 0.600 వరకు కాలువ నిర్మాణము కొరకు రఘునాథపల్లి మండలములోని ఖిలాషాపూర్ గ్రామములో ఎ.1-24 గుంటల భూమి ప్రజా ప్రయోజనముల నిమిత్తము సేకరించుటకు నిర్ణయించి, జిల్లా కలెక్టర్, జనగాం గారి లేఖ నెం.B/13/2016, తేది : 10-02-2017 ద్వారా ప్రాథమిక ప్రకటన జారీ చేయబడినది.

ఇట్టి ప్రకటన ననుసరించి పరస్పర సంప్రదింపుల ద్వారా భూమి నష్టపరిహారమును పొందుటకు ఈ దిగువ చూపిన భూనిర్వాసితులు (భూ యజమానులు మరియు ఇతరులు) వారి అంగీకారమును తెలుపుతూ ప్రత్యేక ఉప-కలెక్టర్, భూ.సే., ఆర్ అండ్ ఆర్. యూనిట్-1, జనగాం గారి కార్యాలయములో జిల్లా సంప్రదింపుల కమిటీ ఎదుట తేది : 08-08-2017 రోజున ఉదయం 11.00 గంటలకు హాజరైనారు.

i) భూ యజమానుల వివరములు :

క్రమ సం.	భూ యజమాని పేరు	సర్వే నెం.	విస్తీర్ణము ఎ. గుం.	రిమార్కులు
1	2	3	4	5
1	గంధం మంజుల భర్త : కుమార్	780	0–07	
2	గొట్టిపర్తి మధుసూదన్ తండ్రి : బాలనర్సయ్య	780	0–14 ½	
3	సురుగు చంద్రకళ భర్త : బాలనర్సయ్య	781	0–14	
4	కొత్తపల్లి జయపాల్ తండ్రి : ఎల్లయ్య	781	0–08 ½	
5	కొత్తపల్లి వేణు తండ్రి : దేవస్వామి	743	0–07	
6	కొత్తపల్లి పర్శరాములు తండ్రి : ఎల్లయ్య	743	0–09 ½	
7	గుజ్జుల సత్యనారాయణ తండ్రి : బాలరాజు	738	0–03 ½	
		మొత్తం	1–24	

ii) భూమితో సంబంధము కల ఇతరుల వివరములు :

పైన పేర్కొనబడిన వివరములపై ఏమైనా అభ్యంతరములు గాని, ఆక్షేపణలు ఉన్నచో, అందుకు తగిన సాక్ష్యాధారములతో యుక్తంగా ఈ ప్రకటన జారీ చేసిన 7 రోజులలోపు జిల్లా కలెక్టర్, జనగాం గారి ఎదుట హాజరగుటకు గాను తెలుపనైనది.

కమీషనర్ & ప్రత్యేక ఉప-కలెక్టరు, భూ.సే., ఆర్ అండ్ ఆర్., యూనిట్–1, సీటీపారుదల ప్రాజెక్టులు, జనగాం
సంయుక్త కలెక్టర్ జనగాం జిల్లా
జిల్లా కలెక్టర్ జనగాం

ఏడు పదుల దేశం కుల మతాల వేషం

> బ్రిటిష్‌వాళ్లు మన దేశాన్ని రెండు వందల ఏళ్లు పాలించినా ఇంతలా విలువలు దిగజారలేదు. అవినీతి పెచ్చరిల్లలేదు. స్వీయ పాలనలో ఏడు పదులకే ఎంతో పతనం అయ్యాం! ఏ ఒక్క వ్యవస్థ కూడా స్వతంత్రంగా పనిచేయలేని పరిస్థితి కల్పించుకున్నాం. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల స్థానంలో పాశ్చాత్య సంస్కృతి నాట్యమాడుతోంది. రాజకీయ పార్టీలను, ప్రజలను కూడా డబ్బు శాసిస్తోంది. నాడు ఏ కుల బలం ఉందని ఆంధ్ర కేసరి ప్రకాశం పంతులు, దామోదరం సంజీవయ్య వంటివారు తెలుగునాట ముఖ్యమంత్రులు అయ్యారు? ఇప్పుడు అలాంటివారు ముఖ్యమంత్రులు కాగలరా?



■ ఆర్కే RK

కొత్తపలుకు

> అటు జగన్మోహన్‌రెడ్డి, ఇటు చంద్రబాబు కూడా నంద్యాలలో గెలుపు తమకు అనివార్యం అని రాష్ట్ర ప్రజలందరూ భావించే పరిస్థితి కల్పించారు. ఏపీ రాజకీయాలకు నంద్యాలలో జరుగుతున్న పరిణామాలు అద్దం పడుతున్నాయి. ఒక ఉప ఎన్నికలోనే పరిస్థితి ఇలా ఉంటే 2019 ఎన్నికలలో పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు.

స్వతంత్ర భారతావనికి ఏడు పదులు నిండాయి. పరాయి పాలనను పారద్రోలి స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్న మనం ఇప్పుడు ఈ ఏడు దశాబ్దాలలో సాధించింది ఏమిటి? కోల్పోయింది ఏమిటి? సింహావలోకనం చేసుకుందాం! తెల్ల దొరలతో పోరాడిన యోధులు కూడా ఇప్పుడు మన మధ్య కొద్దిమంది మాత్రమే ఉన్నారు. బానిస బతుకుల గురించి మనకంతగా తెలియదు కనుక స్వేచ్ఛా వాయువుల విలువ కూడా మనకు అంతలా తెలియడం లేదు. స్వాతంత్ర్య దినోత్సవంనాడు దేశ ప్రజలను ఉత్తేజితులను చేసి, వారిలో దేశభక్తిని పెంపొందించే నాయకులు కూడా ఇప్పుడు మనకు లేరు. త్యాగాలు– విలువలతో కూడిన రాజకీయాల స్థానంలో స్వార్థ, దోపిడీ రాజకీయాలు రాజ్యమేలుతున్నాయి. ఆనాటి నాయకులతో పోల్చితే ఈనాటి నాయకులను మరుగుజ్జులుగా చెప్పుకోవచ్చు. ఈ 70 ఏళ్లలో దేశాన్ని ఎందరో ప్రధానమంత్రులు, ఎన్నో రాజకీయ పార్టీలు పాలించాయి. నాటి నుంచి నేటి వరకు ఎంతో అభివృద్ధి సాధించామని అధికారంలో ఉన్నవారు చెబుతున్న దాంట్లో కొంత వాస్తవం ఉన్నప్పటికీ, మనం కోల్పోయిందీ, కోల్పోతున్నదీ కూడా తక్కువేం లేదు. సోషలిజం స్థానంలో ప్రపంచీకరణ విధానాలు మనల్ని శాసిస్తున్నాయి. ఫలితంగా అప్పటిలానే ఇప్పుడు కూడా సంపద కొందరి వద్దే కేంద్రీకృతమైంది. అయితే అప్పుడు సంపన్న కుటుంబాలకు చెందిన పలువురు స్వాతంత్ర్యోద్యమ పోరాటంలో ముందు భాగాన ఉండగా, ఇప్పుడు దేశ వనరులను సొంతానికి వాడుకోవడంలో అగ్రభాగాన ఉంటున్నారు. జాతి సంపద వికేంద్రీకరణ జరగకపోగా, కేంద్రీకృతమవుతోంది. ప్రపంచీకరణ మాయలో, విదేశీ సంస్కృతి మోజులో పడిపోయిన యువత, మనకు మాత్రమే సొంతమైన విలువలను, నైతికతను గాలికి వదిలేస్తోంది. విలాస జీవితాల కోసం ఎంతకైనా సిద్ధపడుతోంది. శాస్త్ర, సాంకేతిక రంగాలలో దేశం ఎంతో అభివృద్ధి సాధించినప్పటికీ మౌలిక వసతుల కల్పనలో మాత్రం ఇంకా వెనుకబడే ఉన్నాం. గ్రామీణ ప్రాంతాలలో పాఠశాలలు, ఆసుపత్రులలో కనీస సౌకర్యాలను సమకూర్చలేకపోతున్నాం. గిరిజన ప్రాంతాలలో జీవిస్తున్న వారి జీవితాలు మరింత దుర్భరంగా ఉంటున్నాయి. హద్దు– అదుపు లేకుండా పెరుగుతోన్న జనాభాతో నగరాలు, పట్టణాలు కిటకిటలాడుతూ కనిపిస్తుండగా, గ్రామాలు వలసలతో బోసిపోతున్నాయి. ఈ ఏడు దశాబ్దాలలో ఎంతో మంది జీవితాలలో మార్పు వచ్చినప్పటికీ, రైతుల జీవితాలు మాత్రం మారడం లేదు. రైతుల ఆత్మహత్యలు నిత్యకృత్యమయ్యాయి. కేంద్ర– రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమం పేరిట ప్రజలకు తాయిలాలు ప్రకటించుకుంటూ పోతూ వారిని సోమరులుగా మార్చుతున్నాయి. అందుబాటులో ఉన్న వనరులలో సింహభాగం సంక్షేమానికి ఖర్చు చేస్తూ, మౌలిక వనరుల కల్పనను పట్టించుకోవడం లేదు. విద్య– వైద్య రంగాలను ప్రైవేటుపరం చేసి, ప్రాథమిక బాధ్యతల నుంచి తప్పుకొంటున్నాయి. అసలైన సంక్షేమాన్ని విస్మరించి, వ్యక్తిగత లబ్ధి చేకూర్చే పథకాలను ప్రవేశపెడుతున్నాయి. ప్రభుత్వాల విషయంలో ప్రజల దృక్పథం, ప్రజల విషయంలో ప్రభుత్వాల దృక్పథం మారిపోయాయి. దీంతో క్విడ్ ప్రో కో తరహాలో పథకాలు, వరాలు తెర మీదకు వస్తున్నాయి. నాడు విదేశాలలో చదువుకున్నవారు దేశానికి తిరిగి వచ్చి స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొనగా, నేడు జాతి వనరులతో చదువుకుని విదేశాలకు తుర్రుమంటున్నారు. నాడు నాయకులు తమ ఆస్తులను, కుటుంబాలను దేశం కోసం త్యాగం చేయగా, నేటి తరం నాయకులు తమ స్వార్థం కోసం దేశాన్ని వాడుకుంటున్నారు. నాయకుల పుణ్యమా అని ప్రజలలో కూడా స్వార్థ బీజాలు నాటుకుంటున్నాయి. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఆసేతు హిమాచలాన్ని స్ఫురణకు తెచ్చేలా రచించిన జాతీయ గీతాన్ని ఆలపిస్తున్నప్పుడు ఇది వరలో ఒళ్లంతా పులకించేది. ఇప్పుడు కొందరికి ప్రాంతాలు గుర్తుకు వస్తున్నాయి. ఆ ప్రాంతం వాడి పెత్తనం మన మీద ఏమిటి? అనే ప్రశ్నలే ఎక్కువగా వినిపిస్తున్నాయి. విద్యాపరంగా, ఇతరత్రా ముందంజలోనే ఉంటున్నప్పటికీ మానసికంగా మాత్రం కుంచించుకుపోతున్నాం. మనం స్థానంలో మేము, నేను అనే భావన ఏర్పడింది.

■ సర్వభ్రష్టం!

దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన నాయకులు దేశం కోసం సర్వం త్యాగం చేశారు. మరి మనం ఆ కుటుంబాలకు ఏమైనా తిరిగి ఇచ్చామా? అంటే లేదనే చెప్పాలి. జాతి పిత మహాత్మాగాంధీనే తీసుకుందాం! జాతి పితగా గుర్తించామే గానీ, ఆయన కుటుంబాన్ని మాత్రం గాలికి వదిలేశాం! మహాత్ముడి నాయకత్వంలో సాగిన పోరాటం ఫలించి స్వాతంత్ర్యం సిద్ధించింది కనుక ఇప్పుడు మనం భావ ప్రకటనా స్వేచ్ఛ పేరిట నోటికి వచ్చినట్టు మాట్లాడగలుగుతున్నాం. పనిలో పనిగా దేశాన్ని కూడా తిడుతున్నాం. గాంధీజీ కుటుంబం ఏమి చేస్తున్నది? వారికి ఏమైనా అవసరాలు ఉన్నాయా? అని ఆలోచించే తీరిక ప్రజలకు గానీ, ప్రభుత్వాలకు గానీ లేకుండా పోయింది. మహాత్మాగాంధీ ఏ కులం వాడు, ఏ రాష్ట్రం వాడు అని ఆనాడు దేశ ప్రజలు ఆలోచించలేదు. ఆయన ఇచ్చే పిలుపులకు ఉత్తరాది– దక్షిణాది అన్న తేడా లేకుండా దేశ ప్రజలందరూ స్పందించేవారు. మహిళలు మరో మాట లేకుండా తమ ఒంటిపై ఉన్న నగలను అప్పటికప్పుడు ఒలిచి ఆయన చేతిలో పెట్టేవారు. మహాత్ముడిని కలుసుకోవడం అంటే దేవుడినే కలుసుకున్నట్టుగా సంబరపడిపోయేవారు. కానీ ఇప్పటి నాయకులు ఆయనను ఒక వైశ్యుడిగా గుర్తించే స్థితికి చేరుకున్నారు. అది కూడా తెలివైన వైశ్యుడని కితాబు ఇస్తున్నారు. హతవిధీ! ఈనాటి రాజకీయాలను, పరిస్థితులను గమనించి ఉంటే తనను ఇతరులు హత్య చేసే అవకాశం ఇవ్వకుండా గాంధీజీనే ఆత్మబలిదానం చేసుకునేవారేమో! మోహన్‌దాస్ కరమ్‌చంద్ గాంధీ వంటివాళ్లు ఇప్పటి ఎన్నికలలో పోటీ చేయలేని పరిస్థితి! ఒకవేళ పోటీ చేసినా డబ్బు, మద్యం పంచలేరు కనుక అలాంటివారిని ఓడించడానికి కూడా మనం వెనుకాడని దుస్థితి. స్వతంత్ర భారతావనిలో వాక్ స్వాతంత్ర్యంతో పాటు ఎన్నో ప్రాథమిక హక్కులను పౌరులకు కల్పిస్తూ రూపొందించిన రాజ్యాంగ నిర్మాతలలో ఒకరైన బీఆర్ అంబేడ్కర్‌ను ఇప్పుడు దళిత జాతి ప్రతినిధిగా కుంచింపజేశాం! ఒకప్పుడు గ్రామాల మధ్యలో గాంధీ విగ్రహాలతో పాటు అంబేడ్కర్ విగ్రహాలు ఉండేవి. ఇప్పుడు అంబేడ్కర్ విగ్రహాలు దళితవాడలకే పరిమితమయ్యాయి. అందరివాడైన అంబేడ్కర్‌ను ఈ 70 ఏళ్లలో కొందరివాడుగా మార్చివేశాం. మహామహుల విగ్రహాలు ఉండాల్సిన చోట కుల, ప్రాంత నాయకుల విగ్రహాలు వెలుస్తున్నాయి. దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూను ఆబాల గోపాలం చాచా నెహ్రూగా పిలుచుకుంటూ పులకించిపోయింది. ఇప్పుడు అదే చాచా నెహ్రూను కశ్మీర్‌కు చెందిన పండిట్ కుటుంబీకుడిగా గుర్తించడానికి సిద్ధపడిపోయేలా చేశారు. నెహ్రూ వ్యక్తిత్వం గురించి ఈ తరం వారికి తెలియని

> కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఆసేతు హిమాచలాన్ని స్ఫురణకు తెచ్చేలా రచించిన జాతీయ గీతాన్ని ఆలపిస్తున్నప్పుడు ఇది వరలో ఒళ్లంతా పులకించేది. ఇప్పుడు కొందరికి ప్రాంతాలు గుర్తుకు వస్తున్నాయి. ఆ ప్రాంతం వాడి పెత్తనం మన మీద ఏమిటి? అనే ప్రశ్నలే ఎక్కువగా వినిపిస్తున్నాయి. మనం స్థానంలో మేము, నేను అనే భావన ఏర్పడింది.



దుస్థితి ఏర్పడింది. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్నవారు నెహ్రూను జాతి స్మృతిపథం నుంచి తొలగింపజేసే ప్రయత్నంలో ఉన్నారు. దేశానికి తొలి హోం మంత్రిగా నియమితుడైన సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్‌ను గుజరాత్‌కు చెందినవాడిగా పరిమితం చేశారు. ఉక్కు మనిషిగా ఈ దేశ ప్రజలతో కీర్తించబడిన సర్దార్ పటేల్‌ను ఇప్పుడు పటేల్ కులానికి చెందినవాడిగా కుంచించివేశాం! బాలగంగాధర్ తిలక్, గోవింద్ వల్లభ్‌పంత్, లాలా లజపతిరాయ్ వంటి ఎందరో మహానుభావుల త్యాగాల ఫలంగా మనం ఇప్పుడు స్వాతంత్ర్య ఫలాలను అనుభవించగలుగుతున్నామని ఎంత మందికి తెలుసు? వారు ఏ కులం వారు– ఏ ప్రాంతం వారు అని ఆనాడు ఎవరూ ఆలోచించలేదు. స్వాతంత్ర్యం కోసం జరుగుతున్న పోరాటంలో పాల్గొన్న మహనీయులుగానే వారిని గుర్తించి, గౌరవించారు. తమ పిల్లలకు వారి పేర్లు పెట్టుకొని స్ఫూర్తి పొందేవారు. కానీ ఇవ్వాళ అలాంటివారి కుటుంబాలు ఎక్కడ ఉన్నాయో? ఆ కుటుంబాల వారు ఏం చేస్తున్నారో? తెలుసుకునే తీరిక ఎవరికీ లేకుండా పోయింది. ఎవరో త్యాగం చేయాలి– మనం సౌఖ్యం అనుభవించాలన్నదే ఇప్పటి మన సిద్ధాంతంగా ఉంటోంది. 'ఇండియా టుడే' అనే మ్యాగజైన్ తాజాగా నిర్వహించిన సర్వేలో దేశాన్ని పాలించిన ప్రధానమంత్రులలో అత్యంత శక్తిమంతుడిగా ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీకి ప్రజలు కితాబు ఇచ్చారు. జవహర్‌లాల్ నెహ్రూ అని ఒకరున్నారని కూడా ఈ తరానికి తెలియని పరిస్థితి ఉంది కనుక సర్వే ఫలితాలు అలాగే ఉంటాయి. లాల్‌బహదూర్ శాస్త్రి వంటివారు కూడా కొరగాకుండా పోతున్నారు. భిన్నత్వంలో ఏకత్వం అనేది ఒకప్పటి మన నినాదం. మా ప్రాంతం– మా రాష్ట్రం, మా కులం– మా మతం అనేది నేటి నినాదం. సొంత లాభం కొంత మానుకోవాలని నాడు చెబితే సొంత లాభం మాత్రమే చూసుకోవాలని ఇప్పుడు చెబుతున్నాం. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశాన్ని, రాష్ట్రాలను పరిపాలించిన నాయకులు అత్యున్నత విలువలను పాటిస్తూ వచ్చారు. తొలి మూడు దశాబ్దాలలో మన దేశంలో విలువలు పతనం కాలేదు. విశాల ప్రయోజనాలను మాత్రమే చూసేవారు. 1975 తర్వాత పరిస్థితి క్షీణించడం మొదలైంది. రాజకీయ పార్టీలలో కూడా విలువలు పతనమవ్వడం మొదలైంది. ఎమర్జెన్సీ తర్వాత ఏర్పడిన జనతాపార్టీ ప్రభుత్వంలో కొలువుదీరిన నాయకులే చివరగా మనం చూసిన వారిలో గొప్పవారని చెప్పవచ్చు. అప్పటి మంత్రులలో అందరూ హేమాహేమీలే. జాతీయ నాయకులే. అటల్ బిహారీ వాజపేయి నాటి జనతా ప్రభుత్వంలో విదేశాంగ మంత్రిగా పనిచేసిన వారే! మధు దండవతే, చౌదరి చరణ్‌సింగ్, బాబూ జగ్జీవన్‌రామ్, పురుషోత్తమ్‌లాల్ కౌశిక్, బిజూ పట్నాయక్ వంటి ఎందరో మహానుభావులు నాటి ప్రభుత్వంలో మంత్రులుగా పనిచేశారు. జనతా ప్రభుత్వం కూలిపోయి మళ్లీ ఇందిరాగాంధీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి పరిస్థితులు మారిపోయాయి. నాటి తరంతో పోలిక లేనివారు నాయకులుగా చలామణిలోకి వచ్చారు. చౌదరి చరణ్‌సింగ్‌ను ఉత్తరప్రదేశ్ వాసిగా కాకుండా తమ నాయకుడిగానే దేశంలోని రైతులందరూ అభిమానించేవారు. ఇప్పుడు అదే చరణ్‌సింగ్ కుమారుడు అజిత్‌సింగ్ ఉత్తరప్రదేశ్‌లోని ఒక ప్రాంత నాయకుడిగా మిగిలిపోయారు. నాటి తరాన్ని, నేటి తరాన్ని చూసిన కొద్దిమంది నాయకులు ఇంకా మన మధ్య ఉన్నప్పటికీ వారి మాటకు విలువ లేని పరిస్థితి. రాష్ట్రపతిగా ఇటీవలే పదవీవిరమణ చేసిన ప్రణబ్ ముఖర్జీ విశ్రాంత జీవనం గడపాలని నిర్ణయించుకున్నారు. బీజేపీకి చెందిన లాల్‌కృష్ణ ఆడ్వాణీ ఇప్పటికీ లోక్‌సభ సభ్యుడిగా ఉన్నారు గానీ, అటు పార్టీలో గానీ, ఇటు ప్రభుత్వంలో గానీ ఆయన మాటకు విలువ లేకుండా పోయింది. ఇది తప్పు అది ఒప్పు అని చెప్పగల అర్హత ఉన్నవారు ఇప్పుడు బహు అరుదుగా ఉన్నారు. ఉన్నవాళ్లు తప్పొప్పులను చెప్పినా పట్టించుకునేవారు ఉండాలి కదా! త్యాగాల పునాదులుగా రాజకీయాలలో ఎదిగినవారి స్థానంలో కుల బలం, ధన బలంతో రాజకీయాలను నడిపేవారు ప్రవేశించారు. ఇప్పుడు ఏ రాష్ట్రంలో చూసినా దాదాపు ఇదే పరిస్థితి కనిపిస్తోంది. ఉత్తరప్రదేశ్‌లో తిష్ట వేసుకున్న సమాజ్‌వాదీ పార్టీ, బహుజన సమాజ్ పార్టీలు కుల బలం ఆధారంగా ఏర్పడినవే కదా! పొరుగున ఉన్న బిహార్‌లో కూడా ఇదే పరిస్థితి! కుల బలం ఆధారంగానే లాలూ ప్రసాద్ యాదవ్ రాజకీయాలలో రాణించారు. అవినీతిపరుడిగా శిక్షపడిన తర్వాత కూడా ప్రజలలో ఒక వర్గం ఆయనను ఆదరించడానికి కులమే ప్రాతిపదికగా ఉండటం విషాదం కాక మరేమిటి? దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన వారు గానీ, ఆ తర్వాత దశలో అధికారంలో భాగస్వాములు అయినవారు గానీ తమ వారసుల గురించి ఆలోచించలేదు. అందుకే వారి వారసుల జాడ ఇప్పుడు మనకు తెలియడం లేదు. తెలుగునాట కూడా కులం ప్రాతిపదికగానే రాజకీయాలు సాగుతున్నాయి. సమర్థత, నిజాయితీ స్థానంలో కులం ప్రధాన పాత్ర పోషిస్తోంది. కీలకమైన ప్రభుత్వ పదవులలో కులం, ప్రాంతం ప్రాతిపదికగానే నియామకాలు జరుగుతున్నాయి. మొత్తంమీద ఈ ఏడు దశాబ్దాలలో రాజకీయాలే కాదు– సమాజంలో కూడా విలువలు దారుణంగా పతనమయ్యాయి. అవినీతి, అక్రమాలు రాజ్యమేలుతున్నాయి. ఒకప్పుడు పదవులను బాధ్యతగా చూసేవారు. ప్రజలకు సేవ చేయడానికి మార్గంగా భావించేవారు. ఇప్పుడు పరిస్థితి అందుకు పూర్తి భిన్నం. అధికారంలోకి వచ్చి ఏమి చేస్తామన్నది కాదు, అధికారంలోకి రావడం ఎలా? అన్నదే ముఖ్యమైపోయింది. బ్రిటిష్‌వాళ్లు మన దేశాన్ని రెండు వందల ఏళ్లు పాలించినా ఇంతలా విలువలు దిగజారలేదు. అవినీతి పెచ్చరిల్లలేదు. స్వీయ పాలనలో ఏడు పదులకే ఎంతో పతనం అయ్యాం! ఏ ఒక్క వ్యవస్థ కూడా స్వతంత్రంగా పనిచేయలేని పరిస్థితి కల్పించుకున్నాం. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల స్థానంలో పాశ్చాత్య సంస్కృతి నాట్యమాడుతోంది. రాజకీయ పార్టీలను, ప్రజలను కూడా డబ్బు శాసిస్తోంది. నాడు ఏ కుల బలం ఉందని ఆంధ్ర కేసరి ప్రకాశం పంతులు, దామోదరం సంజీవయ్య వంటివారు తెలుగునాట ముఖ్యమంత్రులు అయ్యారు? ఇప్పుడు అలాంటివారు ముఖ్యమంత్రులు కాగలరా? అతిరథ మహారథులు సారథ్యం వహించిన రాజకీయాలలోకి ఇప్పుడు కుక్కమూతి పిందెలు ప్రవేశించాయి. నిజాయితీ, నిబద్ధత ఉన్నవాళ్లు అక్కడక్కడా ఉన్నా రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. ఒకవేళ అలాంటివాళ్లు రాజకీయాల్లోకి వచ్చినా రాణించడం దుర్లభం! ఒకప్పుడు చట్టసభలకు ప్రాతినిధ్యం వహించిన వారు తర్వాత దశలో కటిక పేదరికాన్ని అనుభవించడం మనం చూశాం. సర్దార్ గౌతు లచ్చన్న, తెన్నేటి విశ్వనాథం, తరిమెల నాగిరెడ్డి, పుచ్చలపల్లి సుందరయ్య వంటి నాయకులను మనం మళ్లీ చూడగలమా? అలాంటివారి స్థానంలో జగన్మోహన్‌రెడ్డి వంటివారు చేరి జన నేతలుగా కీర్తించబడటమే ఈ ఏడు దశాబ్దాలలో మన రాజకీయాలలో మనం సాధించిన ప్రగతి అని ఒక మిత్రుడు చేసిన వ్యాఖ్యలో ఆవేదనే కనబడుతోంది. గత కాలము మేలు వచ్చు కాలము కంటెన్ అని అందుకే అన్నారు. అయినా మనం ఆశాజీవులం కదా! చూద్దాం... చెడు స్థానంలో మంచి రాకుండా ఉంటుందా? మార్పు సహజం. ప్రకృతి ధర్మం కూడా!

> 'ఇండియా టుడే' అనే మ్యాగజైన్ తాజాగా నిర్వహించిన సర్వేలో దేశాన్ని పాలించిన ప్రధానమంత్రులలో అత్యంత శక్తిమంతుడిగా ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీకి ప్రజలు కితాబు ఇచ్చారు. జవహర్‌లాల్ నెహ్రూ అని ఒకరున్నారని కూడా ఈ తరానికి తెలియని పరిస్థితి ఉంది కనుక సర్వే ఫలితాలు అలాగే ఉంటాయి.

■ నంద్యాల.. వార్ సీన్!

ఈ విషయం అలా ఉంచితే ఏపీలో జరుగుతున్న నంద్యాల ఉప ఎన్నిక తీరుతెన్నుల విషయానికి వద్దాం. ఈ ఎన్నికను ప్రధాన రాజకీయ పార్టీలు అయిన తెలుగుదేశం– వైసీపీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. నంద్యాలలో ఇప్పుడు ఎవరు గెలిస్తే.. 2019 ఎన్నికలలో కూడా వారిదే గెలుపు అన్న అభిప్రాయాన్ని ప్రధాన పార్టీలే కలిగించాయి. 2019లో జరగనున్న కురుక్షేత్ర యుద్ధంలో విజయం సాధించడానికి నంద్యాలలో సాధించే విజయమే నాంది కావాలని వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి స్వయంగా ప్రకటిస్తున్నందున, నంద్యాలలో గెలుపు అనివార్యతను ఆయనకు ఆయనే కొని తెచ్చుకున్నారు. ఉప ఎన్నిక జరుగుతున్న ఒక అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక ప్రధాన పార్టీ అధ్యక్షుడు పక్షం రోజులు మకాం చేసి ప్రచారం చేయడాన్ని మనం ఇప్పుడే చూస్తున్నాం. మరో ప్రధాన పార్టీ తెలుగుదేశం అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూడా రెండు రోజులపాటు నంద్యాలలో ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. సాధారణంగా ఉప ఎన్నికలో ప్రచారానికి ముఖ్యమంత్రులు దూరంగా ఉంటారు. నంద్యాల విషయంలో పరిస్థితి భిన్నంగా ఉంది. అటు జగన్మోహన్‌రెడ్డి, ఇటు చంద్రబాబు కూడా నంద్యాలలో గెలుపు తమకు అనివార్యం అని రాష్ట్ర ప్రజలందరూ భావించే పరిస్థితి కల్పించారు. ఏపీ రాజకీయాలకు నంద్యాలలో జరుగుతున్న పరిణామాలు అద్దం పడుతున్నాయి. ఒక ఉప ఎన్నికలోనే పరిస్థితి ఇలా ఉంటే 2019 ఎన్నికలలో పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. సాధారణంగా ఉప ఎన్నికలో విజయావకాశాలు అధికారంలో ఉన్న పార్టీకే ఎక్కువగా ఉంటాయి. నంద్యాల కూడా ఇందుకు మినహాయింపు కాదు. కాకపోతే గత ఎన్నికలలో నంద్యాలను తాము గెలుచుకున్నందున ఇప్పుడు మళ్లీ గెలుచుకోకపోతే పార్టీ ఆత్మరక్షణలో పడుతుందన్న భావన జగన్మోహన్‌రెడ్డిలో పట్టుదలను పెంచి ఉంటుంది. అయితే ఈ క్రమంలో రాజకీయాలలో ఎస్కేప్ మార్గాన్ని ఎప్పుడూ తెరిచే ఉంచుకోవాలన్న ప్రాథమిక సూత్రాన్ని జగన్మోహన్‌రెడ్డి విస్మరించారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా చేస్తున్న వ్యాఖ్యల వల్ల ఒకవేళ నంద్యాలలో ఓడిపోతే అటు పార్టీ శ్రేణులకు, ఇటు ప్రజలకు సమాధానం చెప్పుకోలేని స్థితిని ఆయనే కల్పించుకుంటున్నారు. పక్షం రోజుల పాటు మకాం చేసి ప్రచారం చేసినా విజయం దక్కకపోతే వైసీపీ పని అయిపోయిందని ప్రత్యర్థులు చేయబోయే విమర్శలకు ఆయన వద్ద సమాధానం కూడా ఉండదు. డబ్బు ఖర్చు చేయడంలో రెండు పార్టీలూ సమఉజ్జీలుగా ఉన్నందున, ఓటమికి కారణాలను అవతలి పక్షంపై వేసే అవకాశం కూడా లేకుండా చేసుకుంటున్నారు. ప్రచారం సందర్భంగా అటు జగన్మోహన్‌రెడ్డి, ఇటు రోజా చేస్తున్న దుందుడుకు వ్యాఖ్యల వల్ల నంద్యాలలోనే కాకుండా రాష్ట్రంలోని ఇతర జిల్లాలలో కూడా ఆ పార్టీకి నష్టం జరుగుతోందన్న వార్తలు వస్తున్నాయి. ముఖ్యమంత్రికి చెందిన ప్యాంట్రీ వాహనంలో వంద కోట్ల రూపాయలు తరలిస్తున్నారని నమ్మి, ఆ వాహనాన్ని అడ్డగించిన వైసీపీ నాయకుల సమక్షంలో పోలీసులు జరిపిన తనిఖీలో ఒక్క రూపాయి కూడా దొరకలేదు. దీంతో ప్రజలలో ఆ పార్టీనే అభాసుపాలయ్యింది. ప్యాంట్రీ వాహనంలో డబ్బు తరలిస్తున్నారన్న సమాచారాన్ని వైసీపీ నాయకులకు ఎవరు ఇచ్చారో తెలియదు. పార్టీ ముఖ్య నాయకులందరూ వెళ్లి ఆ వాహనాన్ని అడ్డుకున్నారంటే వారు తమకు ఆ సమాచారాన్ని అందించిన వారిని గట్టిగా నమ్మి ఉంటారు. అయినా ఎవరో చెప్పారని ప్యాంట్రీ వాహనానికి అడ్డుపడి హడావుడి చేయడం ఏమిటి? ఎందుకంటే ముఖ్యమంత్రే కాదు– జగన్మోహన్‌రెడ్డి కూడా అంత డబ్బును ఒక వాహనంలో తరలించరు. నంద్యాలలో పోలీసులు, ఎన్నికల పరిశీలకులే కాకుండా ప్రత్యర్థుల నిఘా కూడా ఎక్కువగా ఉన్నందున ఏ ఒక్కరు కూడా మూర్ఖంగా వంద కోట్లను ఒకేసారి తరలించరు. అంతెందుకు వైసీపీ నాయకులు కూడా నంద్యాలలో ఓటర్లకు డబ్బు పంచుతున్నారు కదా! డబ్బంతా ఒకే రోజు, ఒకే వాహనంలో వారు మాత్రం తరలించారా? ఎన్నికల సమయంలో ఎవరైనా భిన్న మార్గాలలో డబ్బు తరలిస్తుంటారు. అధికార పార్టీ నేతల వద్ద భారీగా డబ్బు దొరికితే ఎన్నికను వాయిదా వేయించాలన్నది బహుశా వైసీపీ నాయకుల వ్యూహమై ఉంటుంది. ప్యాంట్రీ వాహనంలో ఏమీ దొరకకపోవడంతో ఆ పార్టీ వ్యూహం బెడిసికొట్టింది. ఈ నెల 21 సాయంత్రంతో ఎన్నికల ప్రచారం ముగుస్తుంది. అప్పటివరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోని పక్షంలో 23వ తేదీన యథావిధిగా పోలింగ్ జరుగుతుంది. ఉప ఎన్నికలో గెలుపు పట్ల పూర్తి భరోసాతో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, ఉప ఎన్నిక వాయిదాకు అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. దీంతో ఈ రెండు మూడు రోజులపాటు గెలుపోటముల గురించి కాకుండా ఉప ఎన్నిక షెడ్యూల్ ప్రకారం జరుగుతుందా? లేదా? అన్న అంశంపైనే ఆసక్తి నెలకొంది. చూద్దాం.. ఏమి జరుగుతుందో!

యూట్యూబ్‌లో 'కొత్త పలుకు' కోసం
http://www.youtube.com/abntelugutv

న్యూజిలాండ్ భూమి పుత్రికలు

పురుషుల ప్రపంచంగానే ఉండే న్యూజిలాండ్ వ్యవసాయ క్షేత్రాల్లో మహిళా రైతుల సంఖ్య ఇటీవల కాలంలో పెరుగుతోంది. యూనివర్సిటీల్లో వ్యవసాయం గురించి చదువులు చెప్పే తరగతుల గదుల్లో ఆడపిల్లలే అధిక శాతంలో (65 శాతం పైగా) సీట్లు ఆక్రమించుకుంటున్నారు.

తల్లిదండ్రుల నుంచి వ్యవసాయ క్షేత్రాల్లో వారసత్వంగా వచ్చే తమ వాటాను అమ్ముకోకుండా చాలా మంది ఆడపిల్లలు వాటిని తామే నడపాలని కలలు కంటున్నారు. గ్రామీణ కుటుంబాల్లో కోడళ్ళుగా వెళ్ళిన మహిళలు ఈ వ్యవసాయ క్షేత్రాల్లో కేవలం పనిచేసే కుటుంబ సభ్యురాళ్ళుగా కాక చట్టబద్ధంగా క్షేత్ర భాగస్వామ్యం తీసుకొంటున్నారు.

దేశ జీడీపీలో ఆరు శాతానికి పైగా సమకూర్చే వ్యవసాయ రంగంలో మహిళా రైతు కృషి అత్యంత విలువైనది. వ్యవసాయ క్షేత్రాలను సుస్థిరం చేయడానికి, దేశ ఆహార భద్రతను సంరక్షించేందుకు వారు అందిస్తున్న సేవలు గణనీయమైనవి. గతంలో వెక్కిరించిన పురుషులే ఈ రోజున 'వ్యవసాయ క్షేత్రాల్లో స్త్రీలు చాలా మంచివారు అంటే మంచి పనిమంతులు అని అర్థం చేసుకోవాలి' అంటున్నారు. మహిళా రైతులు ఈ స్థాయికి చేరుకోవడానికి వెనుక పెద్ద చరిత్రే ఉంది.

> వ్యవసాయ క్షేత్రాల్లో పనిచేసే వారంతా ఎక్కడ పనిచేస్తారో అక్కడే నివాసముంటారు. మహిళలే క్షేత్ర ఆదాయం పెంచడం కోసం కొత్త కొత్త ప్రయోగాలు చేస్తుంటారు. అందులో భాగంగానే 'వ్యవసాయ క్షేత్రాల సందర్శన' అనేది టూరిజం విభాగంలో ఒక ప్రత్యేక కార్యక్రమంగా రూపొందింది. మిత్రులను, విదేశీయులను అతిథులుగా ఆహ్వానించి కొన్నిరోజుల పాటు వ్యవసాయ క్షేత్రంలో వారికి ఆతిథ్యమిస్తారు.



1942లో వచ్చిన రెండో ప్రపంచ యుద్ధం మహిళలను ఎన్నో కొత్త పనులకు పురిగొల్పింది. భర్తలు, కొడుకులు యుద్ధానికి వెళ్ళిపోతే కుటుంబ పోషణా భారం పూర్తిగా స్త్రీల మీద పడింది. యుద్ధంలో భర్తలను కోల్పోయిన యువతులు, కొడుకులను కోల్పోయిన తల్లులు తొలుత ఇంటి వాతావరణానికి పరిమితమైన పనులనే చేసేవారు. తల్లులు పనికి వెళితే పెద్ద ఆడపిల్లలు ఇంటిని కనిపెట్టుకొని ఉండేవారు. తన తరువాతి పిల్లలను చూసుకొంటూ ఉండేవారు.

క్రమేపీ యుద్ధభారాన్ని కూడా స్త్రీలు మోయవలసిన స్థితి నెలకొన్నది. యుద్ధం వారి మీద విపరీతమైన ఆర్థిక వత్తిడిని పెంచింది. దేశం కోసం యుద్ధ అవసరాలను తీర్చడానికి దాదాపు 37500 మంది మహిళలు రకరకాల పనుల్లో చేరారు. వీరంతా సైనిక శిబిరాల్లో వంటపని, ఊడ్చడం, తుడవడం, శుభ్రం చేయడం వంటి సాధారణమైన పనులే చేసేవారు. మరికొందరు వూలు బట్టలు తయారుచేసేవారు. సైనికులకు యూనిఫారాలు కుట్టేవారు. అయితే కొందరు ధైర్యం చేసి అప్పటివరకూ పురుషులే చేస్తున్న కొన్ని పనుల్లో ప్రవేశించారు. వాహనాలు నడపడం, రైళ్లు, ట్రామ్‌లు నడపడం నేర్చుకున్నారు. పోస్టల్ సర్వీసు, ప్రభుత్వ శాఖల్లో గుమస్తాగిరి ఉద్యోగాల్లో మహిళలు చేరారు. ఆహారం, నీళ్ళు, ఆయుధాల తయారీ సరఫరా పరిశ్రమల్లో ప్రధానమైన బాధ్యతలు స్వీకరించారు.

మహిళలు అంతటితో సరిపెట్టుకోలేదు. ఆహార ఉత్పత్తిలో పాలు పంచుకొనేందుకు సైనికులకు నిరంతరంగా ఆహార సరఫరాలు జరిగేందుకు నడుం కట్టారు. ఇందుకోసం చాలా మంది మహిళలు 'లాండ్ గర్ల్స్' పేరుతో వ్యవసాయ రంగంలో అడుగుపెట్టారు.

దాదాపు చాలా మంది మహిళలు స్వయంగా వ్యవసాయ క్షేత్రాలు నిర్వహించడం, లేదా అలా నిర్వహించే వారి వద్ద పనిచేయడం ప్రారంభించారు.

అప్పటివరకూ వ్యవసాయంలో పురుషులదే ప్రధాన పాత్రగా ఉండేది. భౌతికంగా చాలా కష్టమైన పనులు చేయవలసి వచ్చేది. స్త్రీలు భౌతిక శ్రమను అంతగా చేయలేరని అనుకొనేవారు.

స్త్రీల ప్రవేశంతో వ్యవసాయం సాంకేతికంగా చాలా మార్పులకు లోనయ్యింది. ఈ మార్పులు శరీర కష్టాన్ని తొలగించాయి. స్త్రీ, పురుషుల మధ్య శారీరక శక్తి సామర్థ్యాల్లో ఉన్న ఎడాన్ని చాలా మేరకు తగ్గించాయి. అయితే మానవ శారీరక శ్రమను పూర్తిగా తొలగించలేదు. స్త్రీలు తమ పరిమితమైన శ్రమను యంత్రాలు నడపడానికి, వాటిని నిర్వహించడానికి వినియోగించటం అలవాటు చేసుకొన్నారు. అదే ఆనవాయితీ ఇప్పటికీ కొనసాగుతున్నది.

మహిళలు ఇంత విస్తృతంగా ఉన్న వ్యవసాయ క్షేత్రాల్లో భూమి నిర్వహణ అంతా వివిధ రకాల యంత్రాల సాయంతోనే చేస్తారు. మహిళలు, ఈ యంత్ర పరికరాల జ్ఞానాన్ని క్షుణ్ణంగా తెలుసుకొన్నారు. ఏవి బాగా భూమిని దున్నుతాయి, మట్టిని బాగా తిరగేస్తాయి, విత్తనం నాటడానికి, పండిన పంట కోయడానికి, ఒక దగ్గర పోగేయడానికి, నూర్చడానికి సంచులలో నింపడానికి ఇలా రకరకాల పనులు చేసే యంత్రాల గురించి అవగాహన పెంచుకున్నారు. మహిళలు వాటిని నడపడం, వాటిని రిపేరు చేయడం, తాము చేయలేని వాటిని ఇతరులతో దగ్గరుంచి రిపేరు చేయించుకోవడం, వాటిని కొనలేకపోతే ఇతరుల నుంచి అద్దెకు తెచ్చుకొని వాడుకోవడం సాధారణమైపోయింది. విత్తనాలు, ఎరువుల ఎంపిక, వాటిని ఏ మోతాదులో వాడాలి, స్వంతంగా ఎలా తయారు చేసుకోవాలనే అన్ని విషయాలలో మహిళలు ఆరితేరారు. మనుషుల ఆరోగ్యం గురించే కాదు పశువుల ఆరోగ్యం గురించి కూడా చాలా శ్రద్ధ వహిస్తారు. ఇక్కడ రుతువుల పరిజ్ఞానం, వానల రాకడ పోకడ, ఉష్ణోగ్రతలు పడిపోవడం ప్రకృతి పనిచేస్తున్న తీరును కూడా అనుక్షణం కనిపెట్టుకొని ఉండాలి. గమ్‌బూట్లు, ఉన్నికోట్లు, నెత్తిమీద టోపీలతో ఉదయం అయిదు గంటలకల్లా ఆరు బయట నిలబడాల్సిందే. వందలాది ఆవులకు ఉదయం, సాయంత్రం పాలు చేతితో పితకలేరు. పాలు పితికే అత్యంత ఆధునికమైన మిషన్లు వాడతారు. 400 నుంచి 1500 ఆవులుండే క్షేత్రాలు కూడా ఉంటాయి. పాలను నిల్వచేయడం, వ్యానుల్లో వాటిని మార్కెటుకి సరఫరా చేయడం, రకరకాల వెన్నలు, చీజ్‌లు, యోగర్డులు, జున్ను, పాల పౌడర్లు తయారుచేసి అమ్మడం ఇందుకు సంబంధించిన యంత్రాలు పరిజ్ఞానం వేరుగా ఉంటుంది. ఇక్కడి మహిళా రైతులు పాల ఉత్పత్తుల్లో న్యూజిలాండ్‌ను ప్రపంచంలోనే 8వ పెద్ద దేశంగా నిలబెట్టారు.

వ్యవసాయ క్షేత్రాల్లో పనిచేసే వారంతా ఎక్కడ పనిచేస్తారో అక్కడే నివాసముంటారు. ఇందులో ఉన్న అందమూ, ఆనందమూ అదే. ఆత్మధైర్యం వదులుకోకుండా, విషాదఛాయలకు అందకుండా నిత్యమూ సవాళ్ళను ఎదుర్కొంటూ ముందుకు సాగాలి. ఈ ప్రయాణంలో మహిళలే క్షేత్ర ఆదాయం పెంచడం కోసం కొత్త కొత్త ప్రయోగాలు చేస్తుంటారు.

అందులో భాగంగానే 'వ్యవసాయ క్షేత్రాల సందర్శన' అనేది టూరిజం విభాగంలో ఒక ప్రత్యేక కార్యక్రమంగా రూపొందింది. అదనపు ఆదాయాల కోసం మహిళలు తమకు తెలిసిన మిత్రులను, విదేశీయులను అతిథులుగా ఆహ్వానించి కొన్నిరోజుల పాటు వ్యవసాయ క్షేత్రంలో ఉంచుకొంటున్నారు.

ప్రభుత్వం ఈ పరిస్థితిని అర్థం చేసుకొని దానిని ఒక విధానంగా రూపొందించి, సందర్శకులకు నాణ్యమైన సేవలు అందించేందుకు వీలుగా 'న్యూజిలాండ్@హోమ్' అనే కార్యక్రమాన్ని రూపొందించింది. దేశంలో 90000 వ్యవసాయ క్షేత్రాల్లో అతిథులు తమకిష్టమైన ప్రాంతంలో ఏదో ఒక క్షేత్రాన్ని ఎంపిక చేసుకొని వెళ్ళి అక్కడే ఉండవచ్చు. వీరి దగ్గరికి వచ్చే అతిథులు పర్వతారోహణ, ప్రకృతి పరిశీలన, వ్యవసాయంలో మెళకువలు తెలుసుకోవడం హాబీగా చేస్తుంటారు. ప్రతి సంవత్సరం దాదాపు 25 లక్షల మంది విదేశీయులు ఈ వ్యవసాయ క్షేత్రాలను సందర్శిస్తుంటారు.

ఆదాయాలు పెంచడానికి మహిళా రైతులు అనేక రకాలయిన కుటీర పరిశ్రమలను ఈ వ్యవసాయ క్షేత్రాల్లోనే మొదలుపెట్టారు. పాటరీ మొదలుకొని ఉన్ని దుస్తుల తయారీ వరకూ రకరకాల ఉత్పత్తులు సాగుతుంటాయి. మహిళా రైతుల సంస్థ వీటన్నింటికీ సంబంధించిన శిక్షణలు ఏర్పాటు చేయడం, వస్తు నాణ్యతను పెంచడం, మార్కెటుకి లింకు చేయడం ద్వారా మహిళా రైతులను వెన్నంటే ఉంటుంది.

■ పరుచూరి జమున

నేలరాలిన ఆ విత్తనాలు ప్రశ్నలుగా మొలకెత్తుతాయి



దోమలు గోవుల్ని కుట్టవు గోరక్షకుల్ని కుట్టవు
ఆవుల్ని కుట్టవు ఆదిత్యనాథ్‌ను కుట్టవు
దోమలు పశువుల్ని కుట్టవు పందుల్ని కుడతాయి

పంది మాత్రం జంతువు కాదా జంతువే కడజాతిది కడజాతి ఎరుకలు యానాదులు పెంచుకునేది లేదా పంచాయితీలు మునిసిపాలిటీలు జీతం ఇవ్వకుండానే స్వచ్ఛంద సేవ చేసే సఫాయి కర్మచారీలు

దోమలు పందుల్ని కుట్టి వచ్చి పసిపిల్లల్ని కుడతాయి పసిడి పిల్లల్ని కాదు

బస్తీల్లో ఝోపిడీపట్టీల్లో జుగ్గిల్లో ఘెట్టోల్లో దళితవాడల్లో పేదల మురికివాడల్లో డ్రైనేజ్ కాల్వల్లో పబ్లిక్ సండాస్‌లల్లో ప్రభుత్వాసుపత్రులల్లో సంచారం చేసే పందుల్ని కుట్టివచ్చి అక్కడే నివాసం ఉండే పిల్లల్ని కుడతాయి

ఏ చదువులూ అబ్బే అవకాశమే లేని మెదడు వాచిపోతుంది శరీరాలతో పాటు కష్టంవల్ల బుద్ధి వికసించాల్సిన పిల్లలు

మెదడు వాపు వ్యాధితో పిల్లల్ని ప్రభుత్వాసుపత్రుల్లో చేరుస్తారు ప్రభుత్వ పసిపిల్లల ఆసుపత్రిలో

ప్రభుత్వ పసిపిల్లలని కాదు ప్రభుత్వంలో పసిపిల్లలు ఉండరు పసిపిల్లల వంటి మనసున్న వాళ్లుండరు ప్రభుత్వానికి పసితనం ఉండదు అది చాలా ముదురు గురూ

ముక్కుపచ్చలారని పిల్లలు ఊపిరాడక ఉసుర్లుపోయినా ఘోర కాపురుషులందరూ చలించని నిశ్చల సమాధిస్థిత గోశాల యోగ ముదుర్లు వాళ్లు ప్రాణాయామం చేసి అధికార పీఠంలో ప్రాణవాయువును బంధించి ఉంచగలరు

పసిపిల్లలకేం తెలుసు ఆ మాయదారి విద్యలు

తల్లి గర్భ కుహరాల్లోని చీకటి వెలుగులో గాలి ఆహారం నిద్ర మెలకువ పురా జ్ఞాపకాలు కలలు కాల్చేతులు ఆడించే ఆటలునేర్చి విశాల ప్రపంచంలోకి కళ్లు తెరిచిన వాళ్లు

తెల్లటివన్నీ తల్లిపాలనుకుని నల్లటివన్నీ తన రూపం చూసుకునే తల్లి కంటిపాప రెటీనాలో తమ పిడికిట పట్టి ఆడుకునే తల్లి కురులో అని లోకమంతా తల్లి వంటి విశాల ప్రపంచం అనుకునే వాళ్లు

పసిపిల్లలు వాళ్లకేం తెలుసు

కష్టం చేసినా కడుపు నిండని దరిద్రపుగొట్టు తల్లిదండ్రుల సంతానం తామని తమ చిరునామా వాడలూ బస్తీలూ ఘెట్టోలూ అని మురికివాడలూ ప్రభుత్వాసుపత్రులూ అని

ప్రభుత్వాసుపత్రులంటే మార్చురీలని మర్మం తెలియని అమాయకులు వాళ్లు

జననమనగానే మరణాన్ని హామీ పడే ప్రభుత్వాలు మాత్రమే ఆసుపత్రుల పక్కనే శవాగారాలు కడతాయి

అమ్మ తీసుకునే ఆహారమే తమ త్రాణగా నవమాసాల శిశువుగా రూపొందిన వాళ్లకు కంపెనీలు ఆక్సిజన్ అమ్ముతాయని తెలియదు ప్రభుత్వాలు కొంటాయని తెలియదు కమిషన్ ఏజెంట్లు ఉంటారని తెలియదు తల్లే గాని ఒక దళారీ లోకం ఉంటుందని దగుల్బాజీ ప్రభుత్వం ఉంటుందని కల్లాకపటం తెలియని పిల్లలు

నేలలో విత్తనం మొలకైనంత సహజంగా పుట్టుకొచ్చిన డెబ్బై మంది పిల్లలకు డెబ్బై ఏళ్ల స్వతంత్ర దేశంలో ప్రాణవాయువు కరువైంది

ఆలోచించే వారికీ గాలి పీల్చే స్వేచ్ఛ లేదు ఆలనాపాలనా లేనివారికి ఆదరువు కావల్సిన సర్కారు దవాఖానాల్లో ఆక్సిజన్ సరఫరా లేదు

మనమంతా ఏ గాలి పీల్చి ఎట్లా బతికామో గాని భావితరానికి బతుకు భరోసా లేని కాలం వచ్చింది

కోటల్ని గెలిచిన అహంకారంతో రాజ్యాలు జెండాలు ఎగరేస్తున్నాయి గాలి వాగ్దానాలు చేస్తున్నాయి గారడీ విద్యలు చేస్తున్నాయి

గద్ద తన్నుకు పోతుంటే కోడిపెట్టైనా రెక్కలల్లార్చి కొక్కొక్కో అంటూ గద్దను ఎదిరించి పిల్లల్ని సందిట పొదువుకుంటుంది కదా మనుషులం కదా మనమేం చేయలేమా అని అడిగినాడో కవి

నాలుగు వందల ఒక్క సీట్లు గెలిచి 'నాసా'[1] విధించిన రాజ్యం రేపటి నుంచి ప్రజలు గాలి పీల్చకూడదంటే ఊరుకుంటామా అని రెచ్చగొట్టాడో కవి చీమూ నెత్తురూ ఉన్న మనుషుల్ని

ప్రాణవాయువు అంటే జీవించే హక్కు కదా

ప్రాణాలొడ్డి ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన బాధ్యత భావితరం కొరకు భవిష్యత్తు రచించవలసిన కర్తవ్యం జెండాల ముందు కాదు చరిత్ర ముందు వినమ్రులమై స్వీకరిద్దాం

■ వరవరరావు

నవ్య

కుటుంబ కదంబం



వర్క్ సిన్సియర్లీ! ఫెయిల్యూర్ వచ్చినా, కింద పడ్డా లేచి దులుపుకొని, పరిగెత్తండి. పరుగు ఆపకండి. సక్సెస్ మీ వెంట పరుగు పెడుతూ వస్తుంది. ఏ రంగంలోనైనా విజయ సూత్రం అదే!

పదేళ్ళుగా... వరుస ఫ్లాపుల బాధ...
అంతలోనే పసివాణ్ణి పోగొట్టుకున్న వేదన...
పడిపోయాడన్నారు... పని అయిపోయిందన్నారు..
కానీ, ఒక్క హిట్. ఒకే ఒక్క హిట్!
అంతే... దర్శకుడు తేజ లేచారు.
పడినంత వేగంగా పైకి లేచారు.
విజయోత్సాహంలో ఉన్న తేజ నవ్యతో పంచుకున్న మనసులో మాటలు... ఈ సండే స్పెషల్!

• డాక్టర్ రెంటాల జయదేవ

విజయ తేజహాసం

నేను, రానా డబ్బులు తీసుకోలేదు..

◆ **వర్మ 'రాత్'తో సినిమాటోగ్రాఫరై పాతికేళ్ళు. ఏమనిపిస్తోంది?**

అప్పుడే పాతికేళ్ళయిందా అనిపిస్తోంది. ఆ మాటకొస్తే ఎన్టీయార్ 'తీర్పు' సినిమాలో టైటిల్స్‌లో తొలిసారిగా నా పేరు పడింది. అంటే, సినిమా ఇండస్ట్రీలో నా సర్వీస్ నాలుగు దశాబ్దాలు దాటేసింది.

◆ **జాస్తి ధర్మతేజ.. తేజగా మారే క్రమంలో కష్టాలు పడ్డట్టున్నారు?**

పడ్డాను. ఎనిమిదేళ్ళ వయసులోనే పని చేయడం మొదలుపెట్టా. అదీ ఇదీ అని లేకుండా అడ్డమైనపనులూ చేశా. ఇప్పటికి ఈ స్థాయికి వచ్చా. కానీ, నేను యాంటీ క్యాస్ట్, యాంటీ రెలిజియన్, యాంటీ రీజియన్. అందుకే, అఫిషియల్‌గానే నా ఇంటి పేరు తీసేశా. (డ్రైవింగ్ లైసెన్స్ తీసి చూపిస్తూ) అన్నిచోట్లా తేజ.. ధర్మ అనే నా పేరుంటుంది.

◆ **ఫ్లాపుల గడ్డుకాలం ఎలా గడిచింది? ఏం తెలుసుకున్నారు?**

ఏమీ తెలుసుకోలేదు. గతం అసలు తలుచుకోను. హిట్స్ తలుచుకుంటే పొగరు, ఫ్లాపులు తలుచుకుంటే డిప్రెషన్ తప్ప ఏమీ రాదు. ఎప్పుడూ ముందుకే చూస్తా. ఈసారి 'నేనే రాజు...'లో రానా, సురేశ్ బాబు, పరుచూరి బ్రదర్స్, లక్ష్మీభూపాల్... ఇలా మంచి టీమ్ కుదిరింది. అందరం కష్టపడ్డాం. ఈ హిట్‌కి నా కన్నా వాళ్ళ కంట్రిబ్యూషనే ఎక్కువ.

◆ **కానీ, గతంలో ఎక్కడ తప్పు జరిగిందో విశ్లేషించుకోరా?**

కథను ఎంచుకోవడంలో, స్క్రీన్‌ప్లే చేయడంలో ఫెయిల్ అయ్యా కానీ, దర్శకుడిగా ఫెయిల్ కాలేదు. ఈసారి సురేశ్ బాబు వ్యక్తం చేసిన సందేహాలు, పరుచూరి బ్రదర్స్ అనుభవం కలిసొచ్చాయి. పరుచూరి బ్రదర్స్ సలహా వల్ల దాదాపు రెండు వేల అడుగుల పైగా నిడివి ఉండే దృశ్యాలను షూటింగ్ చేయకుండా, స్క్రిప్టు దశలోనే తొలగించాం. వాళ్ళ ఆలోచన మించడానికి కష్టపడ్డా. నేను, రానా పారితోషికం తీసుకోకుండా లాభాల్లో తీసుకొనేలా బడ్జెట్‌లో సినిమా తీశాం.

◆ **ఏమైతేనేం వరుస ఫ్లాపుల నుంచి విజయాల బాట పట్టారు!**

సినిమా తెలుగులో బాగా ఆడుతోంది. నాజర్‌ను పెట్టి తమిళంలో పార్ట్ రీషూట్ చేశాం. తమిళ (నాన్ ఆనయిట్టాల్), మలయాళ (రాజకిరీడం) వెర్షన్ల డబ్బింగ్ జరుగుతోంది. వచ్చే నెల 8న ఆ భాషల్లో రిలీజ్. హిందీలో స్టార్ టీవీ వాళ్ళకు శాటిలైట్ రైట్స్ అమ్మేశాం. అక్కడ థియేటర్లలో రిలీజ్ లేదు, టీవీలోనే వస్తుంది. సినిమా లాభాలు కురిపిస్తోంది. తేజ ఫ్లాపులే కాదు హిట్లు కూడా తీయగలడని నిరూపించా.

◆ **అయితే, మీలో మార్పు వచ్చినట్లుంది!**

పెద్ద హిట్స్ చూశా. తరువాత వరుస ఫ్లాపులూ చూశా. ఇప్పుడు మళ్ళీ హిట్ చూస్తున్నా. హిట్ వచ్చినా, ఫ్లాప్ ఇచ్చినా నేను మారను. నా జీవనశైలీ మారదు. కాకపోతే, చుట్టూ ఉన్నవాళ్ళ లుక్స్ మారతాయి. అవి కూడా ఇన్నేళ్ళలో చాలా చాలా చూసేశా (నవ్వులు).

◆ **అలవాటైన కథ, ధోరణి కాకుండా ఈసారి కొత్త బాట పట్టారు!**

సొసైటీలో అవతలివాళ్ళను జడ్జ్ చేయడం అలవాటు. తేజ ఇంతే... ఎప్పుడూ లవ్ స్టోరీలే తీస్తాడు అని మీరు ఫిక్స్ అయ్యారు.

◆ **మీరు ఎక్కువగా తీసినవి అవే కదా!**

రకరకాల కథలు తీశా. ప్రేమ కథలే బలంగా గుర్తున్నాయి. అయినా, ఒకటి చెప్పండి. 'నేనే రాజు... నేనే మంత్రి' కేవలం రాజకీయ సినిమానా? లేక భార్యాభర్తల కథా? నన్నడిగితే, ఇదీ వాళ్ళ మధ్య ప్రేమ కథే. ఎంతో ప్రేమించిన భార్య కోసం ఎంత దూరమైనా వెళ్ళి, ఆ క్రమంలో దూరమైపోయిన ఒక భర్త కథ. రామాయణం, మహాభారతం మొదలు 'టైటానిక్', 'అవతార్' దాకా - ఇలా ఏది తీసుకున్నా అమ్మాయి లేకుండా, ప్రేమ, ఆకర్షణ లాంటివి లేకుండా ఏ కథా రాయలేదు. రాయలేరు. ఒక వేళ రాసినా, నిస్సారంగా ఉంటుంది. అలాంటి సినిమా చూడరు. అంతెందుకు... హీరో చిరంజీవి అనగానే, మరి హీరోయిన్ ఎవరు అని అడుగుతాం. ఎక్కడైతే ప్రేమ ఉంటుందో, అక్కడ డెప్త్ ఉంటుంది. మనం చేసే పని కూడా ప్రేమించి చేస్తే, డెప్త్ వస్తుంది.

సత్తా కాకుండా సక్సెస్‌ను చూసేది ఇక్కడే!

◆ **మీ జీవితంలో పనికి ఎంత ప్రాధాన్యం ఇస్తారు?**

నా లైఫ్‌లో పది ప్రిఫరెన్సులు, ప్రియారిటీలుంటే... అందులో మొదటి అయిదూ నాకు పనే! భార్య, పిల్లలు, తిండి, నిద్ర, ఆఖరున డబ్బు - ఇవీ నా పది ప్రిఫరెన్సులు. సమాజంలో ఎవరికైనా విలువ వచ్చేది, ఇచ్చేది కేవలం వాళ్ళ పని వల్లే. ఇవాళ నాతో మీరు ఎందుకు ఇంటర్వ్యూ చేస్తున్నారు? నేను చేసిన పని, అంటే నా సినిమా బాగుండడం వల్ల, బాగా ఆడుతుండడం వల్ల! ఎవరైనా మన పనిని బట్టే తిడతారు, పొగుడుతారు. మనం కాదు, మన పనే శాశ్వతం.

◆ **కానీ, సినీరంగంలో గుర్తింపున్నది పనికా? సక్సెస్‌కా?**

సినీ రంగంలోకి వచ్చిన తొలి రోజుల నుంచి ఇప్పటి వరకు చూస్తే, కాఫీలు, టీలు అందించడం నుంచి ఇవాళ్టి దర్శకత్వం దాకా నేను చేయని పని లేదు. ఏ పని చేసినా, ఆ పని మీద గౌరవంతో చేశా. నా దృష్టిలో ఏ పని చేస్తున్నామన్నది కాదు. ఎంత బాగా చేస్తున్నామన్నదే ముఖ్యం. తన పని తాను బాగా చేసేవాణ్ణి అందరూ గుర్తుపట్టి మరీ తీసుకుంటారు. ప్రపంచమంతా పనితనాన్నే చూస్తారు. కానీ, సినిమాల్లోనే, అందులోనూ ఒక్క తెలుగు సినీ రంగంలోనే ఎఫిషియన్సీని కాదు, సక్సెస్‌ను చూస్తారు. దాన్నిబట్టి మనిషిని గౌరవిస్తారు.

◆ **అయితే, ఇవాళ ఎఫిషియన్సీని చూడడం లేదంటారా?**

ఎక్కువమంది చూడట్లేదు. హీరో స్థాయిని మించి స్క్రిప్టును ఎంచుకోవడం, సినిమా దమ్మును మించి ఖర్చు పెట్టడం చేస్తున్నారు. చిరంజీవి, బాలకృష్ణ, ప్రభాస్ లాంటి వాళ్ళు కొడితే పదిమంది లేచి పడ్డారంటే నమ్ముతారు. కానీ, పిట్టంత ఉన్న హీరో కొడితే, పదిమంది పడ్డారంటే ఎలా నమ్ముతారు. ప్రతి ఒక్కరూ చిరంజీవి, బాలకృష్ణ కారు కదా! అలా సరైన గేజింగ్ లేకుండా సినిమాలు తీస్తే దెబ్బతింటాం.

◆ **మీరు సక్సెస్‌లో లేకపోయినా, ఈ సినిమా ఛాన్సిచ్చారుగా!**

సురేశ్ బాబు, అల్లు అరవింద్ లాంటి మంచి నిర్మాతలు మినహాయింపు. వాళ్ళు సేలబులిటీ ఉన్న హీరోను మాత్రం తీసుకొని, మంచి కథ, సత్తా ఉన్న దర్శకుణ్ణి ఎంచుకుంటారు. అందుకనే ఏ.వి.ఎం, యశ్ చోప్రా, కరణ్‌జోహార్ లాంటి వాళ్ళు ఇన్నేళ్ళుగా నిలబడ్డారు. సినిమాలు తీస్తున్నారు. అలా కానివాళ్ళు మాత్రం పోయారు.

> వసూళ్ళ దగ్గర నుంచి ఏదైనా సరే నోరు విప్పితే నిజమే చెబుతా. ఆ మాట అందరికీ తెలుసు. తేజ చెబితే నిజమని అందరూ నమ్ముతారు. యథార్థం మాట్లాడినా, లోకానికి స్నేహితుడినే తప్ప, విరోధిని కాదు. ఈ పేరు మరి ఏ హీరోకూ, దర్శకుడికీ లేదు. ఓపెన్ ఛాలెంజ్.

◆ **మీరూ గత తొమ్మిదేళ్ళలో 5 ఫిల్మ్స్ చేశారు. అవీ ఫ్లాపులు!**

అవును. 2008 నుంచి 2012 మధ్య అసలు ఏమీ చేయలేదు. మా చిన్నబ్బాయి ఔరవ్ జబ్బునపడ్డాడు. వాడి వైద్యం కోసం దేశదేశాలు తిరిగాం. కానీ, వాడు మాకు దక్కలేదు. అప్పుడు నేను బాగా అప్ సెట్ అయ్యా. దాని నుంచి మళ్ళీ బయటకొచ్చేసరికి టైమ్ పట్టింది. ఇప్పుడు పూర్తి స్థాయిలో మళ్ళీ పుంజుకొని, సినిమాలు చేస్తున్నా.

◆ **చిన్నబ్బాయితో చాలా అనుబంధం అనుకుంటా. ఏం జరిగింది?**

ఇప్పుడిప్పుడే ఆ బాధ నుంచి బయటకొస్తున్నా. మళ్ళీ గతాన్ని గుర్తు చేయకండి. నాకు పిల్లలు, మొక్కలు, జంతువులు, ప్రకృతి ఇష్టం. చివరకు చీమలన్నా. కానీ, మాట మార్చేసే మనుషులంటేనే చీకాకు.

◆ **కానీ ఎవరు చెప్పినా వినరనీ, మీతో సినిమా కుదరదనీ..?**

చిన్నవాళ్ళ నుంచి పెద్దవాళ్ళ దాకా ఎవరు చెప్పినా నేను వింటా. కాకపోతే, కథలో లాజికల్ కరెక్షన్లు చెపితే ఓకె. లేదంటేనే కష్టం. అందుకే, తేజతో కుదరదనే మాట కరెక్టే. కొద్దిగా తెలివితేటలు ఉండేవాళ్ళతో, బుర్ర వాడేవాళ్ళతోనే నేను పని చేయగలను. బ్రెయిన్‌తోనూ, హార్ట్‌తోనూ చేయకపోతే ఏ పనీ వర్కౌట్ కాదు.

◆ **మొదట రాజశేఖర్‌తో చేద్దామనుకున్న ఈ 'నేనే రాజు'... సినిమా ఎందుకు కుదరలేదు? ఎవరి అహం అడ్డొచ్చింది?**

(నవ్వేస్తూ...) ఆ కథ పేరు అహం. కానీ, అడ్డొచ్చింది మా అహం కాదు. ప్రాక్టికల్‌గా కొన్ని సెట్ అవలేదు. అంతే. కొన్ని ప్రాజెక్టులు పట్టాలెక్కకపోవడానికి పైకి అనుకొనేవాటిని మించి వేరే కారణాలుంటాయి. వాటి గురించి నలుగురిలో చెప్పి, బాధపెట్టకూడదు.

వాళ్ళకు విశ్వాసం లేదు!

◆ **మీరెంతోమంది కొత్తవాళ్ళకు ఛాన్సులిచ్చారు...**

(మధ్యలోనే...) కానీ, అలా పైకొచ్చిన చాలామందికి ఆ విశ్వాసం కూడా లేదు. ఉంటుందని, ఉండాలని ఆశిస్తే, నా అంత పనికిమాలిన వాడు ఇంకొకడు ఉండడు. కృతజ్ఞత ఉండాలని మనం అనుకోవడం తప్పే. వాళ్ళను చూస్తే నాకు బాధ అనిపించదు కానీ, గొంగళిపురుగు, బొద్దింక లాంటివి చూసినప్పుడు కలిగే జుగుప్స కలుగుతుంది.

◆ **కానీ మీరు పని చేయించుకున్నా, డబ్బులు ఎక్కువ ఇవ్వరట!**

సినిమా బడ్జెట్‌ను బట్టి, అవతలి వ్యక్తి అర్హత, సామర్థ్యాలను బట్టి ఇస్తాం. అంతేకానీ, చిన్న సినిమా తీస్తూ లక్షలు,కోట్లు ఇవ్వలేముగా! గోపీచంద్‌కీ, నితిన్‌కీ నేను మొదట్లో ఇచ్చిన పారితోషికం 11 వేలే!

◆ **పైగా సరిగ్గా చేయకపోతే, కొత్తవాళ్ళతో కొడతారనీ టాక్.**

(నవ్వేస్తూ...) నా బుర్ర ఫాస్ట్‌గా పనిచేస్తుంది. గంటలో సినిమా కథ వండేస్తా. కొత్త థాట్ రాగానే పది సెకన్లలో తీసే షాట్ మార్చేస్తా. నా బ్రెయిన్ స్పీడుకు తగ్గట్లు రాయడానికి నా చేతులు అందుకోలేవు. అందుకని రికార్డ్ చేసి, రాయడానికి అసిస్టెంట్లకు ఇస్తా. ఎన్నిసార్లు చెప్పినా, అనుకున్నట్లు చేయలేనప్పుడు నేర్పిస్తూ చిన్న దెబ్బ వేస్తాం.

◆ **తొలి చిత్రం లక్ష్మీ కల్యాణంలో మీతో దెబ్బలు తిన్నదని వార్తలొచ్చిన కాజల్‌ను ఈసారి ఎలా ఒప్పించారు?**

'నువ్వు - నేను'లో అనితను కొట్టా. కాకపోతే, కావాలనే ఎక్కువ పబ్లిసిటీ చేశాం. లక్ష్మీకల్యాణంలో కాజల్‌ను టచ్ చేయనేలేదు. అయినా నేను కొట్టలేదని రాయకండి. కొట్టాననే రాయండి. ఆ ఇమేజ్ వల్ల సిన్సియర్‌గా ఉండేవాళ్ళే వస్తారు. టైమ్‌పాస్‌గా సినిమాల్లో వచ్చేవాళ్ళు రారు.

◆ **మరి, మళ్ళీ కొత్తవాళ్ళతో సినిమా ఏమైనా...?**

(అందుకొని...) చస్తే చేయను. వాళ్ళతో చేయడం శుద్ధ దండగ. ఏసు ప్రభువు లాగా నేనేమీ అందరినీ ఉద్ధరించడానికి రాలేదని ఈ మధ్యలో నాకు బుద్ధుడిలా జ్ఞానోదయం అయింది. అందుకే, ఇక నుంచి కథకు తగ్గ పేరున్న హీరోలనే పెట్టుకొని, సినిమాలు చేయాలనుకుంటున్నా. కొత్తవాళ్ళకు చెప్పి, నేర్పించి మన బేసిక్ థాట్‌ను తెర మీదకు తేవడానికి చాలా కష్టపడాలి. ఒక్కోసారి అనుకున్నట్లు రాదు. స్టార్స్ అయితే మన ఆలోచనను తరువాతి స్థాయికి తీసుకువెళతారు.

◆ **ఒకప్పుడు మహేశ్, రజనీకాంత్ లాంటివాళ్ళకు కథ చెప్పిన మీరు ఇప్పుడు స్క్రిప్టు పట్టుకొని, స్టార్స్ చుట్టూ తిరుగుతారా?**

నేనెప్పుడూ ఏ స్టార్ దగ్గరకూ వెళ్ళి దేహీ అనలేదు. అనను. చావనైనా చస్తాను కానీ, ఛాన్సుల కోసం కాకాలు పట్టడం నా వల్ల కాదు.

◆ **ఒకప్పుడు మీరూ బ్యానర్ పెట్టారు. నిర్మాత, డిస్ట్రిబ్యూటర్, ఎగ్జిబిటర్ అయ్యారు. అవన్నీ ఇప్పుడు పక్కన పెట్టేశారా?**


అదేమీ లేదు. మధ్యలో కొంత స్లో అయ్యాను. అందుకని చిత్ర నిర్మాణం, డిస్ట్రిబ్యూషన్ ఆగాయి. ఇప్పుడీ 'నేనే రాజు నేనే మంత్రి'లో నేను కూడా పార్ట్‌నర్‌నే. ఇప్పటికీ నాకు వైజాగ్‌లో థియేటర్ (రామా టాకీస్) ఉంది. థియేటర్ అనేది నా దృష్టిలో గుడి లాంటిది. దాన్ని ఎప్పటికీ వదిలిపెట్టను. ఇక, నా సొంత బ్యానర్ 'చిత్రం మూవీస్'పై సినిమా అంటారా, ఇక నేను కొత్తవాళ్ళతో తీయను. కాకపోతే, ట్యాలెంట్ ఉన్న కొత్త దర్శకులతో ప్రయోగాత్మక ధోరణి సినిమాలు మాత్రం నిర్మించాలని ఉంది. ఏం చేసినా నాకు తెలిసింది సినిమానే. కాబట్టి, నేను దీనిలోనే ఉంటా. ఈ పనిలోనే తుదిశ్వాస విడుస్తా.

(మిగతా లోపలి పేజీలో..)



నా వరస్ట్ అదే!





❖ **మీ టాప్ త్రీ సినిమాలు?**

'నేనే రాజు నేనే మంత్రి', 'చిత్రం', 'నిజం'.

❖ **మీ వరస్ట్ త్రీ సినిమాలు?**

నా కెరీర్‌లో వరస్ట్ సినిమా అంటే... 'ధైర్యం'. నేనింత వరకూ ఆ సినిమానే చూడలేదు. ఫస్ట్ కాపీ కూడా చూడలేదంటే నమ్మండి. సినిమా తీస్తుండగా మధ్యలోనే సినిమా పోతుందని అర్థమైపోయింది. మరో రెండు సినిమాలంటే, 'హోరాహోరీ', 'వేయి అబద్ధాలు'.

❖ **ఫ్లాప్ అని తెలిశాక, ఎలా?**

మనకు హోప్ (ఆశాభావం), రియాలిటీ (వాస్తవం) రెండూ ఉంటాయి. ఎక్కడో మిస్ కొడుతున్నామని రియాలిటీలో తెలుస్తుంది. కానీ, దాన్ని మన హోప్ ఎక్కువై, దాన్ని దాటేస్తుంది. అలా చేస్తే సక్సెస్ వస్తుంది లెమ్మని అనిపిస్తుంటుంది. అలా హోప్ మీద ఆధారపడి, ముందుకు వెళ్ళి, ఆనక సక్సెస్ కోసం దేవుడికి పూజలు, అభిషేకాలు చేస్తుంటాం. ఎవరమైనా చేసే తప్పు అదే.



గుణశేఖర్, ఉత్తేజ్, తేజ, వర్మ, కృష్ణవంశీ, గోపీచంద్

పదిహేనేళ్ళ క్రితం ఎటు చూసినా మీ లాంటి రామ్ గోపాల్ వర్మ శిష్యులే డైరెక్టర్లుగా రూల్ చేశారు. కానీ, ఇప్పుడు అందరూ వెనకబడ్డట్లున్నారు?

కొత్త నీరు రావడం ఎక్కడైనా సహజం. మ్యాక్ కంప్యూటర్ వన్ పాయింట్ వన్ ఉండేది. ఇప్పుడు టెన్ పాయింట్ త్రీ దాకా వచ్చింది. నోకియాతో మొదలై ఇప్పుడు ఐ ఫోన్ దాకా వచ్చాం. ఎప్పటికప్పుడు అప్ డేటెడ్ వెర్షన్ వస్తుంటుంది. మనమూ అలా అప్ డేట్ కావాలి. అవకపోతే, మనల్ని దాటి మరొకరు ముందుకు వచ్చేస్తారు.

ఫెయిల్యూర్‌కీ అదే టీమ్ కారణం!

ఒకప్పుడు ఆర్పీ పట్నాయక్ (సంగీతం), కులశేఖర్ (పాటలు), సమీర్ రెడ్డి (కెమేరా), శంకర్ (డ్యాన్స్), ఉష (ప్లేబ్యాక్) ఇలా తేజ టీమ్ అంటూ ఉండేది. మీరంతా కలసి పెద్ద హిట్లు ఇచ్చారు. ఎందుకు మీరంతా విడిపోయి, చెట్టుకొకరు పుట్టకొకరు అయ్యారు?



కులశేఖర్, తేజ, ఆర్పీ


మా సక్సెస్‌కీ అదే టీమ్ కారణం. ఫెయిల్యూర్‌కీ అదే టీమ్ కారణం. సక్సెస్ రాగానే అందరం అతిగా అదే చేసుకుంటూ వెళతాం. జనానికి విరక్తి వచ్చేదాకా అదే చేశాం. అక్కడ దెబ్బతిన్నాం. పడిపోయాం. మళ్ళీ లేచినవాడు... నేనే రాజు నేనే మంత్రి అంటాడు. మొదలవడానికి ముందు మేమంతా చెట్టుకొకరం పుట్టకొకరంగా ఉన్నాం. ఇప్పుడు మళ్ళీ ఒరిజినల్ ప్లేస్‌కు వెళ్ళిపోయాం.

మళ్ళీ మీరు కలసి పనిచేసే ఛాన్సుందా? అసలు మీ మధ్య మాటలున్నాయా?

గొడవలేమీ లేవు. ఇంకెప్పుడూ కలసి పనిచేయకూడదని శపథాలు చేసుకోవడం లాంటివీ ఏమీ లేదు. అయినా, నేను సక్సెస్‌లో ఉండి ఉంటే కదా, వాళ్ళను పిలవడానికి! ఇప్పటికీ ఆర్పీతో, కులశేఖర్‌తో అప్పుడప్పుడు మాట్లాడుతూనే ఉంటా. ఈ సినిమాకు కూడా కులశేఖర్‌తో రాయించాలని ప్రయత్నించా. కానీ, కుదరలేదు.

నాన్నా అన్న పిలుపుతో నన్ను ఫిదా చేసింది





OPEN HEART WITH RK

ఈ రోజు రాత్రి 8.30కి

ABN

వెటరన్ యాక్టర్ సాయిచంద్‌తో ఓపెన్ హార్ట్ విత్ ఆర్కే

త్రిపురనేని గోపీచంద్ కొడుకు సాయిచంద్ గౌతమ్ ఘోష్ 'మా భూమి' హీరో ఎలా అయ్యారు?

'అంకురం' తర్వాత తెరమరుగైన సాయిచంద్ పాతికేళ్ల తర్వాత ప్రేక్షకుల్ని ఎలా 'ఫిదా' చేశారు?

సాయిపల్లవితో ఎందుకంత ఎటాచ్‌మెంట్? 'ఫిదా' చిత్రాన్ని తాను ఎందుకు చూడనన్నారు?

సాయిచంద్ పెళ్లి ఎందుకు చేసుకోలేదు? మరో నాన్న పాత్ర వేయనని ఎందుకంటున్నారు?

రామస్వామి మనవడు, గోరా గారి శిష్యుడు సాయిచంద్ షిరిడి సాయి భక్తుడెలా అయ్యారు?

ఈ ఎపిసోడ్‌ని యూట్యూబ్ లైవ్‌లో చూసేందుకు... youtube.com/abntelugutv

దృశ్యం



రెండ్రోజుల్లో వచ్చేస్తా!

పెళ్లైన తర్వాత షూటింగ్‌లకు దూరం కావడమా...? నేనా?' అని అచ్చం సమంత అన్నట్టే అంటున్నారు ప్రియమణి. నాగచైతన్యతో వివాహం జరిగిన కొన్నాళ్లకే షూటింగ్‌లకు హాజరు కానున్నట్టు ఇటీవల సమంత ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పుడు అదే కోవలో ప్రియమణి కూడా తన వివాహానంతర షూటింగ్ ముచ్చటను వెల్లడించారు. వ్యాపారవేత్త ముస్తఫారాజ్‌తో ఆమె వివాహం ఈ నెల 23న జరగనుంది. దీని గురించి ఈ భామ మాట్లాడుతూ "మా పెళ్లి నిరాడంబరంగా రిజిస్టర్ ఆఫీస్‌లో జరుగుతుంది. మా ఇద్దరి సామాజిక నేపథ్యాలు వేరు కాబట్టి సాంప్రదాయికంగా వద్దనుకున్నాం. రిజిస్టర్ ఆఫీసులో పెళ్లిని నమోదు చేయించుకుంటే చాలని ఇద్దరం కలిసి నిర్ణయం తీసుకున్నాం. 'పెళ్లయిన తర్వాత షూటింగ్‌లకు గ్యాప్ తీసుకుంటారా?' అనే ప్రశ్న తరచూ ఎదురవుతోంది. కానీ మా పెళ్లైన రెండు రోజులకే నేను షూటింగ్‌లకు హాజరవుతాను. వివాహాన్ని కారణంగా చూపించి షూటింగ్‌లు వాయిదావేయడం నాకు ఇష్టం లేదు. చేయాల్సిన చిత్రాలు వరుసలో ఉన్నాయి" అని చెప్పారు. ఆమె ప్రస్తుతం మలయాళంలో 'సైలెంట్ రేడియో', 'పెర్ఫ్యూమ్', 'యస్ ఐ యామ్', 'పెయింటింగ్ లైఫ్', 'గ్రాండ్ మాస్టర్ 2', 'సత్యాన్వేషణ పరీకణగళ్'లో నటిస్తున్నారు.









తారక్‌లో ఆత్మబంధువును చూశా



అదివరకు పెద్దగా తెలీని ఆయన 'బిగ్ బాస్' షోలో కంటెస్టెంట్‌గా పాల్గొన్నాక అందరికీ సుపరిచితులైపోయారు. నాలుగు వారాల పాటు ఒక కొత్త ప్రపంచంలో గడిపి వచ్చిన ఆయన ముమైత్‌ఖాన్ స్నేహం సంపాదించారు. హోస్ట్ ఎన్టీఆర్‌ను ఆత్మబంధువుగా భావించానని అంటోన్న ఆయన.. సినీ దర్శకుడు, విమర్శకుడు కత్తి మహేశ్! 'బిగ్ బాస్' ద్వారా ఆయన పొందిన అనుభవాలేమిటో ఆయన మాటల్లోనే...

స్టార్ మా టీవీ వాళ్లు పిలిపించి 'బిగ్ బాస్' షోలో కంటెస్టెంట్‌గా ఉండమని అడిగినప్పుడు.. నాది సెలబ్రిటీ స్థాయి కాదనీ, అలాంటప్పుడు నన్ను తీసుకోవడం వల్ల ఉపయోగం ఉండదేమోననీ అన్నాను. అన్నీ ఆలోచించే నన్ను పిలిపించామన్నారు. మాట్లాడుకున్న రెండు వారాలకు అగ్రిమెంట్ రాసిచ్చాను. వాళ్లు ఆఫర్ చేసిన రెమ్యూనరేషన్ కూడా బాగానే అనిపించింది. అయితే నేను బిగ్ బాస్ హౌస్‌లోకి వెళ్లింది ఆర్థిక కారణాలతో మాత్రం కాదు. బయటి ప్రపంచంతో సంబంధం లేని ఇంకో ప్రపంచంలోకి వెళ్తున్నాననీ, అది జీవితాన్ని ప్రమాదంలో పడేసే ప్రపంచం కాదనీ తెలుసు. ఆ అనుభవం ఎలా ఉంటుందోననే అకడమిక్ ఇంటరెస్ట్‌తోనే వెళ్లాను. వారం లేదా రెండు వారాలకు మించి ఉండనేమోననుకొని వెళ్లినవాణ్ని, నాలుగు వారాల పాటు ఉండటం గొప్పే.

నాకు నేనే బోర్ కొట్టాను

బిగ్ బాస్ హౌస్‌లో ఫోన్ లేదు, మీడియా లేదు, కనీసం న్యూస్ పేపర్ కూడా లేదు. అంటే లిటరల్‌గా బయట ఏం జరుగుతోందో ఏమీ తెలీదు. అక్కడ నాకు తెలిసిన వాళ్లు ఇద్దరే.. సంపూర్ణేశ్ బాబు, ధనరాజ్. మిగతా వాళ్లెవరితోనూ నాకు పరిచయం లేదు. పైగా వయసులో అందరికంటే నేనే పెద్ద. కాస్త రిజర్వ్‌డ్ టైప్ కాబట్టి మొదటి వారం నాకు నేనే బోరింగ్‌గా ఉన్నా. ఎవరికీ నేను దగ్గర కాలేకపోయా. అందువల్ల మొదటి వారమే నన్ను ఎలిమినేట్ చేస్తారనుకున్నా. వారం తర్వాతే ఒక్కొక్కరితో దగ్గరవడానికి ప్రయత్నించా.

అతను వెళ్లడమే మంచిది



మొదటి వారం సంపూర్ణేశ్‌బాబు కెప్టెన్. కానీ కెప్టెన్సీ అంటే ఏమిటో కూడా అతనికి తెలీదు. అతను గేమ్ ఫార్మట్‌ను అర్థం చేసుకోకుండా ఈ షోకి వచ్చాడు. క్లాస్ట్రోఫోబియాకు గురయ్యాడు. అంటే నాలుగు గోడల మధ్య తను బందీ అయిపోయాననే దిగులు ఆవహించేసింది. హౌస్ భయంకరంగా కనిపించడం మొదలు పెట్టింది. మేం సంపూను ఆపడానికే ప్రయత్నించాం. వెళ్లాలనుకొంటే ఓటింగ్ ద్వారా వెళ్లవచ్చనీ, అలా కాకుండా స్వయంగా వెళ్లిపోతే పెనాల్టీ పడుతుందనీ చెప్పాం. ఒక వారం ఆగితే తననే నామినేట్ చేస్తామనీ అన్నాం. కానీ ఆడియెన్స్ తనని హౌస్‌లో ఉండేట్లు చేస్తే ఎలా?.. అనే భయం పట్టుకుంది అతడ్ని. దాంతో అతనిలో అంతకంతకూ కాంప్లెక్స్ పెరిగిపోయింది. సినిమాల్లో ఒక హీరోగా అందర్నీ అలరించిన అతను ఇక్కడ చిన్న పిల్లాడిగా మారిపోయి ఏడ్చేశాడు. యాక్టర్‌గా ఓకే కానీ ఒక మనిషిగా అతను చాలా బలహీనుడనే విషయం తెలిసింది. అతని బాధని మేం చూడలేకపోయాం. అతను అలా వెళ్లడమే మంచిదేమో. ఇంకా ఉండుంటే ఎలా ఉండేవాడో ఊహించలేం!

ఆమె స్నేహం దొరికింది

మొదటి వారం నేనెవరో తెలీదు కాబట్టి ముమైత్‌ఖాన్ నా పేరు నామినేట్ చేసింది. ఆ విషయం రెండు రోజుల తర్వాత నాకు చెప్పింది. అప్పట్నించే ఆమె నాతో కలివిడిగా ఉంటూ వచ్చింది. మాకు స్నేహం కుదిరింది. నాలుగు వారాల తర్వాత నేను బయటకు వస్తుంటే బాధపడింది ఆమె. ఒక ఐటమ్ గాళ్, సెక్స్ బాంబ్ అనే ఇమేజ్‌కు భిన్నమైన ముమైత్ అక్కడ కనిపిస్తోంది. ఎంతో సింపుల్‌గా ఉంటోంది. తను ఏ ఉద్వేగాన్నీ దాచుకోదు.

ఆయన వల్లే ఉండగలిగా



హోస్ట్‌గా తారక్ (జూనియర్ ఎన్టీఆర్) అతికినట్లు సరిపోయారు. వారం అంతా మా ముఖాలు మాత్రమే చూసుకొని చిరాకెత్తిపోయి, బయటి వ్యక్తి ముఖం, గొంతు వినిపిస్తుందేమోననే ఆరాటంలో ఉన్నప్పుడు తారక్ వస్తారు. మాతో ప్రేమగా మాట్లాడుతూ, మా తప్పొప్పుల్ని ఎత్తి చూపించి పర్సనల్ లెవల్‌లో కనెక్టయిపోతారు. మాకు ఒక ఆత్మబంధువుగా కనిపిస్తారే తప్ప ఒక స్టార్‌గా కనిపించరు. ఆత్మబంధువు పాత్రను ఆయన గొప్పగా పోషిస్తున్నారు. వారంలో వెళ్లొచ్చనుకున్న నేను నాలుగు వారాల పాటు ఉండగలిగానంటే కారణం ఆయనే. "మీరు చికెన్ వండటంలో గొప్ప అంటగా. కానీ ఇంతవరకు కిచెన్‌లో కనిపించలేదే?" అని ఆయన అన్నప్పుడు అందరి ఫోకస్ నాపైన పడింది. తెలుగువాళ్లంతా నేను చికెన్ చేయడాన్ని చూస్తున్నారనే ఊహ ఎంత ఉత్తేజాన్నిస్తుంది! అప్పటివరకూ షోలో అంటీముట్టనట్లు తిరుగుతున్నవాణ్ని అకస్మాత్తుగా ఫోకస్‌లోకి వచ్చేసరికి నేను ఏదో ఒకటి చేయాల్సిందే కదా! అంటే మోటివేషనల్ పర్సన్‌గానూ, అందర్నీ యాక్టివ్ చేసే పర్సన్‌గానూ ఆయన గొప్ప పని నిర్వర్తిస్తున్నాడనిపిస్తోంది. తప్పు చేస్తుంటే ప్రశ్నించి, వాళ్ల దిశను మార్చేందుకు ప్రయత్నిస్తున్నాడు.

ఆ ముగ్గురిలో ఒకరు!

హౌస్‌లో మాకు కల్పించిన లోకం కృత్రిమమైంది. కానీ మేం బతికిన బతుకు నిజం. దాన్ని ప్రొజెక్టెడ్ రియాలిటీ చేస్తున్నారు. రోజు మొత్తం మీద జరిగే విషయాల్ని గంట లేదా గంటన్నరకు కుదించి ప్రేక్షకులకు చూపిస్తున్నారు. ఆ అంశాల్నే జడ్జిమెంట్‌కు వాడుకుంటున్నారు. అయినప్పటికీ అక్కడున్న వాళ్లలో స్పిరిట్‌తో గేమ్ ఆడుతోంది ప్రిన్స్ అయితే, గేమ్‌తో సంబంధం లేకుండా 'నేనిలాగే ఉంటా'నంటూ ముక్కుసూటిగా వ్యవహరిస్తోంది ముమైత్. 'గెలిస్తే గెలుస్తాను, లేకపోతే లేదు' అంటూ నిస్వార్థంగా ప్రవర్తిస్తోంది హరితేజ. ఈ ముగ్గురూ ఎవరికీ హానికరం కాదు. నా దృష్టిలో గేమ్ గెలిచే అవకాశాలు ప్రిన్స్‌కు ఎక్కువగా ఉన్నాయి. అతను సిన్సియర్‌గా ఆడుతున్నాడు. తను ఎదుటివాళ్లను ఓడించి గెలవాలనుకోవట్లేదు. తను గెలిచే ప్రయత్నంలో మిగతా వాళ్లు ఓడిపోతారని ఆశిస్తున్నాడు.

జనం గుర్తు పడుతున్నారు

ఒక మనిషిగా నేను చాలా మందికి తెలిశాననే తృప్తి ఉంది. అదివరకు నేను తెలిసింది తక్కువ మందికే. కొంతమందికి ఒక సినీ విమర్శకుడిగా, ఒక హ్యూమనిస్ట్‌గా, అప్పుడప్పుడు చిన్న చిన్న పాత్రలు వేసే నటుడిగా తెలుసు. ఒక సినిమాని డైరెక్ట్ చేశాను. అంతకు మించిన ఎక్స్‌పోజర్ నాకు లేదు. ఎలాంటి ట్యాగ్‌లు లేకుండా షోలో ఉంది 'ఓన్లీ కత్తి మహేశ్'. అలాంటిది నన్ను 28 రోజుల పాటు కొన్ని కోట్లమంది చూశారు. ఒక మనిషిగా నేనెలా ఉన్నానో చూశారు. బయటకు వచ్చాక ఇప్పటివరకూ నన్ను కలిసినవాళ్లందరూ స్పిరిట్‌తోటే గేమ్ ఆడానన్నారు. రోడ్డు మీద నన్ను జనాలు గుర్తుపడుతున్నారనేది చాలా పెద్ద ఎచీవ్‌మెంట్! అది నేనుగా ఉంటే వచ్చిన ఇమేజ్. 'నేనే రాజు నేనే మంత్రి' సినిమాలో చాలా చిన్న పాత్ర చేశా. నేను కనిపించగానే థియేటర్‌లో కేకలు వేస్తున్నారంట. అంతకు మించి కావాల్సింది ఏముంటుంది!

ఆమెకు కష్టమే!

కలిసి ఉంటే సన్నిహిత స్నేహితులు కూడా కొట్లాడుకుంటారు. ఆ విషయాన్నే ఈ షో మరోసారి రుజువు చేస్తోంది. మనిషితనం కోల్పోయి గేమ్ గెలిచినా జనం మనసుల్ని గెలవలేరు. ఎవరెవరైతే మానవత్వాన్ని నిలుపుకొని బయటకు వస్తారో వాళ్లను ఈ సమాజం మరో స్థాయికి తీసుకెళ్లి సెలబ్రిటీలను చేస్తుంది. మానవత్వాన్ని కోల్పోయి బయటకు వచ్చిన వాళ్లను అథఃపాతాళానికి తొక్కేస్తుంది. నాకు తెలిసి బయటకు వచ్చాక అర్చన పరిస్థితి దారుణంగా ఉంటుంది. ఆమెకు ఉన్న అవకాశాలే తక్కువైతే, అసలు అవకాశాలు లేని పరిస్థితి వస్తుంది. మొత్తం ప్రపంచం నిజంగా అర్చన ఏమిటనేది చూసేసింది. 'నేను అది కాదు మొర్రో' అన్నా కూడా ఎవరూ నమ్మరు. అర్చన ప్రవర్తనతో ఆమె చాడీలు చెప్పే రకం, ఫ్రెండ్‌షిప్ కోసం నిలవని రకమని అందరికీ తెలిసింది. అందుకే ఆమె ఉంటే ఎవరెవరికి ఫిటింగ్ పెట్టేస్తుందోనని అందరూ భావిస్తున్నారు. అంతకు ముందు మూడు వారాల పాటు ఆమె ఎప్పుడూ నామినేట్ కాలేదు. ఆమె భవిష్యత్తు ఇక ప్రేక్షకుల చేతుల్లో ఉంది. ఈ షో ద్వారా 'స్టార్స్ ఆర్ మేడ్.. స్టార్స్ ఆర్ బ్రోకెన్' అనే విషయం కూడా రుజువైంది.



కత్తి మహేశ్

పుస్తకం తీసుకొస్తా



అన్ని రకాలుగానూ ఈ గేమ్‌ను గమనించే అవకాశం నాకు కలిగింది. ఇది నా అనుభవాల్ని దాటిన షోగా కనిపిస్తోంది. ఈ షో గురించి నిర్మాణాత్మక పద్ధతిలో రాస్తే ఎలా ఉంటుందనే ఆలోచన వచ్చింది. గేమ్ థియరీ, సైకో సోషల్ అనాలసిస్, షో ప్యాకేజింగ్‌కు సంబంధించిన టెలివిజన్ ప్రొడక్షన్, ఆడియెన్స్ రీసెర్చ్ అనే అంశాలుగా విభజించుకొని ప్రధానంగా నాలుగు చాప్టర్లతో దాన్ని తీసుకొద్దామనుకుంటున్నా. వాటితో పాటు కంటెస్టెంట్‌ల అనుభవాలూ పొందుపరుస్తా. నాకు తెలిసి తెలుగు టెలివిజన్ చరిత్రలో 16 నుంచి 17 రేటింగ్ పాయింట్లు ఏ షోకూ రాలేదు. అంటే ఇప్పటికే ఉన్న వీక్షకుల్ని కాకుండా కొత్త వీక్షకుల్ని ఈ షో సృష్టించుకుంది. ఇప్పటికే దీనిపై రీసెర్చి మొదలు పెట్టేశాను. ఎన్టీఆర్‌ను ముందుమాట రాయమని అడిగాను. రాస్తానన్నారు. పుస్తకాన్ని ఆయనే లాంచ్ చేస్తారు. ఎప్పుడనేది ఇంకా నిర్ణయించుకోలేదు.

వాళ్లు బాధపడలేదు

నా భార్య వెరీ సపోర్టివ్. మొదట "బిగ్ బాస్‌కు నువ్వు వెళ్లడమేంటి? ఫోన్ లేకుండా ఉండగలవా?".. అనడిగింది. నేను కూడా 'ఒకట్రెండు వారాల కంటే ఎక్కువ ఉండనులే' అని చెప్పాను. మా అబ్బాయికి తెలుగు రాదు. మా ఆవిడ బెంగాలీ. ఇంట్లో హిందీ మాట్లాడుకుంటాం. వాళ్లు లక్నోలో ఉంటే, నేను హైదరాబాద్‌లో ఉంటాను. ఆమె అక్కడ ఉద్యోగం చేస్తోంది. నేనిక్కడ సినిమాలంటూ తిరుగుతుంటే ఆమె అక్కడ సంపాదిస్తోంది. నేను నెలకోసారి వాళ్ల దగ్గరకు వెళ్తుంటా. ఈ నెలలో రానని వాళ్లు ఫిక్సయ్యారు. అందువల్ల నన్ను మిస్సవుతున్నాననే ఫీలింగ్ వాళ్లకు అంతగా లేదు.

ఎగిసే తారాజువ్వలు

షోకు వెళ్లక ముందే 'ఎగిసే తారాజువ్వలు' అనే బాలల చిత్రం రూపొందించాను. పిల్లల్లో సైంటిఫిక్ టెంపర్‌మెంట్ అనే అంశాన్ని ప్రధానంగా చేసుకొని తీశాను. దానికి నేను దర్శకుడ్ని, రచయితను. ఇండియన్ పనోరమ, బాలల చలన చిత్రోత్సవాలకు ఎంట్రీలు పంపాను. దాన్ని థియేటర్లలో విడుదల చేసే ప్లానింగ్‌లో ఉన్నా.

• యజ్ఞమూర్తి

నవ్య మొదటి పేజీ తరువాయి

నాకు చుక్కలు కనిపించాయి!



ఫొటో: ఎం.గోపికృష్ణ

బాహుబలి వన్ ఇప్పటికీ చూడలేదు!

గత వారం ఒకేరోజు పోటాపోటీ మూడు సినిమాల్లో ఒకటిగా మీ సినిమా వస్తున్నప్పుడు ఏమనిపించింది?

నిజం చెప్పాలంటే, విభిన్న తరహా సినిమాలు తీసే హను, హిట్ మీద ఉన్న నితిన్ సినిమా 'లై' టాప్ పొజిషన్‌లో ఉంటుందనుకున్నా. 'అల్లుడు శీను' హిట్. బోయపాటి 'సరైనోడు' హిట్ కాబట్టి, 'జయజానకి నాయక' కచ్చితంగా బాగుంటుంది. కనీసం రెండో పొజిషన్ అనుకున్నా. ఎటొచ్చీ హీరోగా రానాకు 'ఘాజీ' కొద్దిగా ఫరవాలేదనిపించే హిట్. నాకు పదేళ్ళుగా హిట్టే లేదు. కాబట్టి, మా సినిమా ఎనిమిది, తొమ్మిది స్థానాల్లో ఉంటుందనుకున్నా. ఒకేరోజు మూడు సినిమాల రిలీజు కాకుండా, మార్చేందుకు చర్చలు, మీటింగులు జరిగిన మాటా నిజమే. మిగిలినవాళ్ళతో సంబంధం లేకుండా మన పని మనం చేసుకుపోదామనేది రానా సిద్ధాంతం. చివరకు మూడు సినిమాలూ ఒకే రోజు వచ్చాయి. మేమూ తగ్గలేదు. వాళ్ళిద్దరూ తగ్గలేదు. (నవ్వుతూ...) రిలీజయ్యాక మా కలెక్షన్స్ తగ్గలేదు!

సినిమాలో గ్రాఫిక్స్, పబ్లిసిటీకి ఏ.ఆర్. విధానంలో సెల్ఫీలు... హంగామా చాలానే చేశారు.

ఏ.ఆర్. విధానంలో సెల్ఫీల పబ్లిసిటీ ఐడియా నాది కాదు. రానాది. విజువల్ ఎఫెక్ట్స్ కో ఆర్డినేటర్‌గా మొదలైనవాడు కాబట్టి, గ్రాఫిక్స్ కూడా తను చూసుకున్నాడు. సినిమాలో ప్రధానంగా మూడు గ్రాఫిక్స్ ఎపిసోడ్లున్నాయి. దానికే నాకు చుక్కలు కనిపించాయి. మాహిష్మతీ సామ్రాజ్యం లాంటివేవీ చుట్టూ లేకుండానే, వాటిని ఊహించుకుంటూ గ్రాఫిక్స్‌లో బాహుబలి తీసిన రాజమౌళి మీద నాకు గౌరవం పెరిగింది. అతనికి పద్మశ్రీ కాదు, అన్నిటికన్నా అతి పెద్ద అవార్డు ఉంటే అది అవ్వాలి.

రానాతో సినిమా తీశారు కాబట్టి, బాహుబలినీ, రాజమౌళినీ మెచ్చుకుంటున్నారా?

నాకు ఆ అవసరం లేదు. తెలుగు సినిమా సత్తా చూపిన సినిమా బాహుబలి.

మరి, అప్పట్లో బాహుబలి ఫస్ట్ పార్ట్ చూడలేదనీ, బాలేదని అందరూ అంటున్నారనీ అన్నట్లున్నారు.

అవును. నేనిప్పటికీ ఫస్ట్ పార్ట్ చూడలేదు. సెకండ్ పార్ట్ చూశా. బాగుంది. నాకు బాగా నచ్చింది. ఆ మాటే చెబుతున్నా. అయినా, నేనేమీ రివ్యూ రైటర్ని కాదు... సినిమాల్లో తప్పులు వెతకడానికి! ఇంట్లో క్యూబ్‌లు పెట్టుకొనే రకం కాదు. హాలుకెళ్ళి, అందరితో సినిమా చూసే, సగటు ప్రేక్షకుణ్ణి.

టైపు చేసే ప్రతివాడూ జర్నలిస్టా?

రివ్యూ రైటర్లంటూ జర్నలిస్టుల మీద ఈ మధ్య విమర్శలు చేశారేం?

'బాహుబలి వన్' బాలేదన్నారు. నా 'జయం' సినిమాకు అప్పట్లో రెండున్నర రేటింగ్ మించి ఇవ్వలేదు. ఒక ఇంగ్లీషు పేపర్‌లో అయితే, నా సినిమా 'నువ్వు - నేను' ను ఏకి పడేశారు. ఇప్పుడు అవే సినిమాలను కల్ట్ సినిమాలంటున్నారు. సరిగ్గా రివ్యూలు రాసేవారు, చెప్పేవారు ఓ అరడజను మంది ఉన్నారేమో. అంతే! ఇవాళ మొబైల్‌లో తెలుగు టైపు కొట్టడం వచ్చాక ప్రతివాడూ రివ్యూ రైటరైపోయాడు. నేనూ జర్నలిస్టునే అంటున్నాడు. బుర్ర, మనసు వాడకుండా, సినిమాకు ఒక మనసు, ఎమోషన్ ఉంటుందని చూడకుండా, ప్రతి రీలుకీ మొబైల్‌లో అప్‌డేట్లు పెడుతూ, ప్రేక్షకుడిగా కాక కేవలం తప్పులు పట్టడానికి వచ్చే వారిని ఏమనాలి? విషయం తెలిసి, పరిశోధన చేసి, సమాజాన్ని ప్రభావితం చేసే బాధ్యతాయుతమైన, గొప్ప వృత్తిలో ఉండే జర్నలిస్టులంటే నాకు గౌరవం. వాళ్ళు వేరు. టైప్ చేయడం, నోటికొచ్చింది చెప్పడం వచ్చిన రివ్యూ రైటర్లు వేరు. ఇద్దరినీ కలపకండి.

అలాగంటే, యూ ట్యూబ్ వచ్చాక ప్రతి ఒక్కడూ డైరెక్టరే అంటున్నారుగా?

అలా అనుకుంటున్నారేమో కానీ, సినిమా దర్శకుడు, టీవీ దర్శకుడు, యూ ట్యూబ్ దర్శకుడు, నాటకాల దర్శకుడు వేరు వేరనే క్లారిటీ మాకుంది! ఎవరి పరిధులు, పరిమితులు వాళ్ళకున్నాయి. అందుకే, నేనెప్పుడూ ఫిల్మ్ డైరెక్టర్ అనే వేసుకుంటా.

మా ఇంట్లో కేబుల్ కనెక్షన్ లేదు!

మీరు ఆర్గానిక్ ఫార్మింగ్ చేస్తారని విన్నాం!

మా ఆవిడ ఆర్గానిక్ ఫుడ్ లవర్. అన్ని రకాల పళ్ళ చెట్లు, కాయగూరల మొక్కలు సేంద్రియ పద్ధతుల్లో పెంచుతాం. అవి ఇంట్లో వాడతాం. మా తాతయ్యకు మొక్కలతో వైద్యం చేసేవారట. నాకూ చిన్నప్పటి నుంచీ అలాంటి అలవాట్లున్నాయి. ఇప్పటికీ కామెర్ల వ్యాధి లాంటి వాటికి నేల ఉసిరి లాంటి వాటితో వైద్యం చెబుతుంటా. మా పిల్లలకూ గోమూత్రం లాంటివి ఇస్తుంటా.

ఇంతకీ ఇంట్లో ఎవరు రాజు... ఎవరు మంత్రి?

రాజు, మంత్రీ... అంతా నా ఫ్యామిలీనే. వాళ్ళదే ఇల్లు. నేనొట్టి గెస్ట్ అప్పీయరెన్స్ అనుకోండి (నవ్వులు). నేనొట్టి ఆడియన్స్‌ని.



మీ భార్య, పిల్లల గురించి ఎప్పుడూ పెద్దగా చెప్పరు.

మా ఆవిడ శ్రీవల్లి కొద్దిగా ఫిలసాఫికల్. పాండిచ్చేరీ అరవింద మహర్షి భక్తులు. ఆమె కోసం నేనూ ఒకసారి అక్కడకు వెళ్ళా. ఆర్గానిక్ ఫుడ్ పండించడం, సామాజిక సేవ చాలా చేస్తుంటుంది. మా పిల్లలకు చిన్నప్పటి నుంచి వేసవి సెలవుల్లో మానసిక వికలాంగులకు సేవ చేయడం లాంటివి నేర్పింది. మా పెద్దబ్బాయి అమితవ్ తేజ న్యూయార్క్‌లో ఉంటాడు. వాడు ఏం చదువుతాడని అడగకండి. నాకూ తెలియదు. 'స్టాండ్ అప్ కామెడీ'ల లాంటివీ చేస్తుంటాడు. నేను ఎనిమిదేళ్ళ వయసులో బయటికొస్తే, వాడు పదహారేళ్ళ వయసుకే అమెరికా వెళ్ళి, వాడి కాళ్ళ మీద వాడు నిలబడి, చదువుకొనే ప్రయత్నం చేస్తున్నాడు. ఇక, మా అమ్మాయి ఐల. పదహారేళ్ళు. ఇక్కడే చదువుకొంటోంది. మూడో ఏట నుంచి తనకు ఇష్టమైనవన్నీ నేర్పించాం. కర్ణాటక, పాశ్చాత్య సంగీత గాయని, పియానో, వయొలిన్, గిటార్ వాయిస్తుంది. బొమ్మలు గీస్తుంది, చేస్తుంది కూడా. మా ఆఖరు అబ్బాయి ఔరవ్ నాలుగేళ్ళ వయసులో చనిపోయాడు. మాదో చిన్న కుటుంబం.

ఎప్పుడూ పనిలో తిరిగే మీకు కుటుంబ అనుబంధాలు ఎలా ఉంటాయి?

ఎంత పనిలో ఉన్నా, వీలైనంత వరకు మేమంతా రాత్రి కలిసి భోజనం చేస్తాం. నేనే అందరికీ ఆవకాయ అన్నం లాంటివి కలిపి ముద్దలు పెడతా. ఆ టైములో అందరం ఆ రోజు చేసినవన్నీ చెప్పుకుంటాం. అప్పుడే నేను నా సినిమా కథలు వినిపిస్తా. వాళ్ళూ విని, అభిప్రాయం చెబుతారు. ఏ సెలబ్రేషన్ అయినా ఇంట్లో వాళ్ళతోనే. షూటింగ్ లేకపోతే, ప్రతి శని, ఆదివారాల్లో మా కుటుంబం, నా అసిస్టెంట్లు అందరం కలసి హైదరాబాద్ ప్రసాద్స్‌లో తప్పకుండా సినిమా చూస్తాం. అది కంపల్సరీ. అక్కడ మాకు కొన్ని సీట్లు పర్మినెంట్‌గా రిజర్వ్ చేసి ఉంటాయి. (నవ్వులు)

పిల్లల పెంపకం విషయంలో మీ పద్ధతి ఏంటి?

మన చుట్టూ స్నేహితులు, చదివే పుస్తకాలు, చూసే ఇంటర్నెట్ ప్రోగ్రామ్‌లు మన కన్నా ఉన్నత స్థాయివి కావాలి. అప్పుడే మనం ఎదుగుతాం. పుట్టినప్పుడు మనందరి బుర్రలూ ఖాళీ హార్డ్ డిస్క్ లాంటివి. దానిలో మనం ఎక్కించే ఇన్‌పుట్‌ను బట్టే అవుట్‌పుట్ వస్తుంది. పిల్లలపై మన భావాలు రుద్దడం కాకుండా, వాళ్ళను ఆలోచించనివ్వాలి. కొన్నేళ్ళుగా మా ఇంట్లో కేబుల్ కనెక్షన్ లేదు. టీవీ కూడా డైనింగ్ రూములో, బెడ్ రూముల్లో కాకుండా ఎక్కడో మూల ఉంటుంది. ఆఫీసు నుంచి రాగానే టీవీ పెట్టుకొని కూర్చుంటున్నామంటే, హాయిగా కబుర్లు చెప్పుకోకుండా టీవీ చూస్తూ అన్నం తింటున్నామంటే కుటుంబంలో ఒకరికొకరం బోర్ కొట్టేశారని అర్థం. టీవీ ప్రోగ్రామ్‌ల వల్ల పిల్లల లోకజ్ఞానం పెరుగుతుందనుకోవడం శుద్ధతప్పు. ఆ సెకండరీ గ్రేడ్ ప్రోగ్రామ్స్, సీరియల్స్ కన్నా మంచి పుస్తకాలు చదివిస్తే, వాళ్ళలో ఆలోచన, సృజనాత్మకత పెరుగుతాయి. పిల్లలకు ఎనిమిది, తొమ్మిది నెలల వయసు నుంచే వాళ్ళను ఒళ్ళో పెట్టుకొని, మా ఆవిడ పుస్తకాలు చదివేది. అలా పెరుగుతున్నకొద్దీ పిల్లలకూ పుస్తకపఠనం అలవాటైంది. ఇప్పుడు మా పిల్లలే మంచి పుస్తకాలు కొనుక్కొని చదువుకుంటున్నారు.

తప్పు చేశా!

దేవుణ్ణి నమ్ముతారా?

నమ్ముతా. కాకపోతే, నా దేవుడు వేరు. మీ దేవుడు వేరు. మీ దేవుడు గుడిలో, చర్చిలో, మసీదులో ఉంటే, నా దేవుడు ప్రకృతిలో, ప్రతి జీవిలో ఉంటాడు. తప్పు చేసినా, తలనీలాలిచ్చి, హుండీలో డబ్బులు వేస్తామంటే మీ దేవుడు క్షమిస్తాడేమో కానీ, మా దేవుడు క్షమించడు. ఫలితం ఇక్కడే అనుభవించేలా చేస్తాడు.

మీరెప్పుడైనా తప్పు చేసి, ఫలితం అనుభవించారా!

తెలిసీ, తెలియక తప్పులు చేశా. వాటి ఫలితం ఎక్కడో చోట కొడుతుంది. ఎంత శ్రమపడినా, మా అబ్బాయి పోయాడు కదా! ఎంత కోటీశ్వరుడైనా జబ్బు లేని, చావు లేని, కష్టం లేని ఇంటినీ, మనిషినీ మనం చూడలేం.








SATHYA JYOTHI FILMS
టి. జి. త్యాగరాజన్
సమర్పించు
VAMSADHARA CREATIONS
నవీన్ శొంఠినేని (నాని)
READY TO RAGE
AUGUST 24
అజిత్ కుమార్ IN
వివేకం
శివ
సంగీతం అనిరుధ్
నిర్మాతలు సెంధిల్ త్యాగరాజన్ & అర్జున్ త్యాగరాజన్
DOP VETRI EDITOR RUBEN ART MILAN STUNT GANESH, KALOYAN CHOREOGRAPHY KALYAN LYRICS RAMAJOGAYYA SHASTRY, BHASKAR BATLA, YOGI B
DIALOGUES RAJESH CO-PRODUCED BY G SARAVANAN COSTUME DESIGN ANU VARDAN EXECUTIVE PRODUCER RAAHUL
PRODUCTION EXECUTIVES NIRMAL, R.ANBAZHAGAN STILLS SITTRARASU CO-WRITER ADI NARAYANA CO-DIRECTOR RAJA SEKAR PRO SURESH CHANDRA
PUBLICITY DESIGN GOPI PRASANNAA SOUND DESIGN UDAY KUMAR DUBBING KUMAR VFX HARI MAKE-UP SAKTHI TRAINER YOUSUF
RELEASE BY VAMSADHARA CREATIONS
SONY MUSIC
AK 25 YEARS


దెయ్యాల అరుపులు, ప్రేక్షకుల నవ్వులతో
దద్దరిల్లుతున్న థియేటర్లు "సూపర్ హిట్టు బొమ్మ"
70mm ENTERTAINMENTS
ఆనందో బ్రహ్మ
(భయానికి నవ్వంటే భయం)
HILARIOUS
HIT
Produced by Vijay Chilla & Shashi Devireddy Written & Directed by Mahi V Raghav
DOP Anish Tharun Kumar Music K Editor Shravan Katikaneni
Art Sabbani Ramakrishna & Monika Nigotre Sabbani Sound Design Sync Cinema VFX Eva Motion Studios

పదోన్నతుల్లో న్యాయం చేయండి

- హోంమంత్రి నాయినికి వరంగల్ రేంజ్ సీఐల వినతి
- సీనియారిటీ జాబితా తప్పుల తడకగా ఉందని ఫిర్యాదు
- ఒకేసారి 50 మంది సీఐల సెలవు

హైదరాబాద్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): పోలీస్ ఇన్‌స్పెక్టర్ల పదోన్నతుల్లో తమకు అన్యాయం జరుగుతోందని, ఈ విషయంలో హోంమంత్రి జోక్యం చేసుకుని న్యాయం చేయాలని వరంగల్ రేంజ్ సీఐలు కోరారు. శనివారం హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డిని, హోంశాఖ ముఖ్య కార్యదర్శి రాజీవ్ త్రివేదిని కలిసి విజ్ఞప్తి చేశారు. సీఐలు హోంమంత్రిని కలిసేందుకు శనివారం ఉదయం సచివాలయానికి రాగా.. ఆయన లేకపోవడంతో సాయంత్రం వరకు వేచి ఉండి వినతిపత్రం సమర్పించారు.



హైదరాబాద్ సచివాలయంలో హోంశాఖ కార్యదర్శిని కలిసి వస్తున్న 91వ బ్యాచ్ సీఐలు

ఇందుకోసం సుమారు 50 మంది సీఐలు ఒకేరోజు సెలవు పెట్టడం, రోజంతా హైదరాబాద్‌లో ఉండడం చర్చనీయాంశమయింది. వరంగల్ రేంజ్ సీఐల పదోన్నతికి సంబంధించి గత కొద్ది రోజులుగా పోలీస్ శాఖలో చర్చ జరుగుతోంది. ఇంటెలిజెన్స్‌లోని కొందరు అధికారులు, హోంమంత్రి వద్ద పనిచేస్తున్న కొందరి నిర్వాకం వల్ల తమకు అన్యాయం జరుగుతోందని వరంగల్ జోన్ సీఐలు ఆరోపిస్తున్నారు. అవసరమైతే సామూహిక సెలవుపై వెళ్లేందుకు నిర్ణయించుకున్నట్లు రెండు రోజుల క్రితం సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలోనే 50 మంది దాకా సీఐలు శనివారం సచివాలయానికి చేరుకున్నారు. లంచ్ వరకు మంత్రి రాకపోవడంతో రాజీవ్ త్రివేదిని కలిసి తమ సమస్యను వివరించారు. సాయంత్రం 6 గంటలకు హోంమంత్రి రావడంతో ఆయనను కలిసి.. తమకు న్యాయం చేయాల్సిందిగా కోరారు. అధికారులతో చర్చించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన హోంమంత్రి.. ఒకేసారి ఇంత మంది ఇన్‌స్పెక్టర్లు ఎలా వచ్చారని ప్రశ్నించారు. సెలవుపై వచ్చామని వారు చెప్పడంతో 'మీవని మీరు చేసుకోండి.. పదోన్నతుల విషయం నేను చూసుకుంటాం' అని చెప్పి పంపించారు.

సీఐలపై అధికారుల ఆగ్రహం

యూనిఫాం సర్వీసులో ఉండి.. సామూహిక సెలవులకు నిర్ణయం తీసుకోవడం, ఒకే రోజు 50 మంది ఇన్‌స్పెక్టర్లు సెలవుపై వెళ్లడం, అందులోనూ సచివాలయంలో రోజంతా ఉండటంపై పోలీస్ ఉన్నతాధికారులు ఆగ్రహంగా ఉన్నట్లు తెలిసింది. రాష్ట్రంలోని ఖమ్మం, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్ (పాత జిల్లాల పరిధిలో) జిల్లాల్లో కొంత ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో ఉన్నతాధికారులకు సరైన సమాచారం ఇవ్వకుండా అందరూ ఒకేసారి సెలవుపై వెళ్లడాన్ని వారు సీరియస్‌గా తీసుకుంటున్నారు. పైగా అధికారుల్లో బహిరంగ ఆరోపణలు చేస్తూ సొంతశాఖ పరువుకే భంగం కలిగించడంపైనా దృష్టి సారించారు. సమస్య ఉంటేనైనా సమస్యేమని, కానీ.. దానిని పరిష్కరించుకునే మార్గంపై కూడా కొంత ఆలోచన చేయాలని ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు.


గాంధీభవన్‌లో జరిగిన రాజీవ్‌గాంధీ స్మారక బాడీ బిల్డింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో బాడీ బిల్డర్లతో ఉత్తమ్

వర్షాలు సమృద్ధిగా కురవాలి

- దేవుణ్ని ఇదే మొక్కుకున్నా: ఉత్తమ్

శంషాబాద్ రూరల్: వర్షాలు సమృద్ధిగా కురవాలని శనైశ్చరుడిని మొక్కుకున్నట్లు టీపీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పరిధిలోని మదన్‌పల్లి శనైశ్చరాలయంలో శనివారం శని త్రయోదశిని పురస్కరించుకుని చతుర్భుజ నూతన దేవాలయానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ నగర శివారులో ఇంత పెద్ద శనైశ్చరుడి విగ్రహం ఉండడం సంతోషంగా ఉందన్నారు. అంతకు ముందు ఆలయ ధర్మకర్త స్వామీజీ శంకర్‌రాజ్ ముఖియా ఆధ్వర్యంలో శనైశ్చరుడికి తైలాభిషేకం, హోమాది కార్యక్రమాలు నిర్వహించారు. ఎంపీ నందీ ఎల్లయ్య, ఎమ్మెల్యే సంపత్‌కుమార్, మాజీ మంత్రి సబితారెడ్డి, మల్లు రవి పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి తలంబ్రాలు

గమనిక: ఆంధ్రజ్యోతి తలంబ్రాలు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయంగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి. సెల్ : 9985921380

వధువు కావలెను



★ రెడ్డి/37/Govt./60,000/-PM, వరునికి మొదటి సంబంధం రెడ్డి వధువు కావలెను కట్నం ప్రసక్తి లేదు. నో బ్రోకర్స్, డైరెక్ట్ కాంటాక్ట్ ఫోన్: 81068 91549 AJJ: 362162

★ ప.గో.జిల్లా /కాపు/తెలగ/5'8"/ తెలుపు/ జీ.15,000/ ప్రైవేట్ జాబ్/ సుమారు కోటి ఆస్తి/ వరునికి కట్నం ప్రసక్తి లేదు. డైరెక్ట్ కాం. ఫోన్: 9676149577 AJN-391548

★ క్షత్రియ బిజినెస్/46/ఆదాయం, నెలకు రూ.లక్ష కుల ప్రసక్తి లేదు. విడో, 1,2 వివాహం అయిన పరవాలేదు. బెంగళూరు. (డైరెక్ట్) ఫోన్: 8095538439. AJA-397861

★ SC: 30/5'7"/ Doctor M.S. Surgeon వెల్‌సెటిల్డ్ ఫ్యామిలీ, రన్నింగ్ హాస్పిటల్ ఉన్నది. 30 Crores Property ఉన్న వరునికి Doctor వధువు కావలెను. సెల్ 8317581782, 9493787611, Photo's Whatsapp AJK-399171

★ కుల, ప్రసక్తి లేదు/44/5'3"/ డిగ్రీ/ APలో 10 ఎ. తోటలు & కాలేజ్ రెంట్స్ 5L PM, వరునికి వధువు కావలెను. ఫోన్: 9963318106 AJH-1980

★ Age-44విడో 57" /C.Govt. Job/ 50,000/-/ పిల్లలు లేరు. డైవర్స్ ప్రాసెస్. 34-40 సం.ల అందమైన యువతి కావలెను. 1 వ 2 వ వివాహం ఫర్వాలేదు. నో బ్రోకర్స్ - ఫోన్:7800555737 AJI-118231

★ కుల ప్రసక్తి లేదు/ఒంటరి/కమ్మ/32Y/MCA / PVT Job / అందమైన వధువు, మ్యారేజ్ కొరకు బాగా స్థిరపడిన వధువు కావలెను. (Any Age , 2nd మ్యారేజ్ ఓకే) డైరెక్ట్:9885545596 AJB-392458

★ కమ్మ / 1st మ్యారేజ్ / 32y / 6" / HR ప్రైవేట్ / 50k p.m / వరునికి వధువు కావలెను. డైరెక్ట్ సంప్రదించండి ఫోన్: 9553053426 AJH-11861

★ CNB/45y/5'2"బిజినెస్, వెల్‌సెటిల్డ్, ఒంగోలు నివాసము, లేట్ మ్యారేజ్ వధువు 35 to 45సం.ల వయసు, మంచి విలువలు కావాలి (1వ, 2వ లేదా విడో అయిన) వధువు కావలెను. డైరెక్ట్‌గా సంప్రదించ 94922 18920 AJO-131

వరుడు కావలెను



★ గుంటూరు వైశ్య/36/5'4"/ B.Pharmacy, M.Sc, Bio. Tech గల వధువుకు గవర్నమెంట్, ప్రైవేట్ జాబ్, బిజినెస్, B.Tech, PG గల తెలంగాణ జిల్లాలో వరుడు కావలెను. ఫోన్: 9705875460 AJK-399029

★ రెడ్డి/విడో/45/5'4"/B.Com/సొంత ఇల్లు, సూపర్ మార్కెట్ 1L PM, వెల్ సెటిల్డ్ వధువుకు బంధాలేని వరుడు కావలెను. ఫోన్:9912038880 AJH-1980

★ కాపు/విడో/50/5'4"/Govt.Job (Vrs)/ 60,000/- PM, నెల్లూరులో కమర్షియల్ కాంప్లెక్స్ 1 షాపు సెల్లర్ ఈ మధ్యనే భర్తను కోల్పోయిన వధువుకు వరుడు కావలెను. ఫోన్:9948070006 AJH-1980

★ కమ్మ/ విడో / 48 / 5'4" / డిగ్రీ విజయవాడలో Import/ Export బిజినెస్ Hydలో ఇల్లు వెల్‌సెటిల్డ్ అందమైన వధువుకు FC/BC వరుడు కావలెను. ఫోన్: 9912753645 AJH-1980

★ క్షత్రియ/ విడో/ 55/ 5'3"/ డిగ్రీ, బిజినెస్, Hydలో షాపింగ్ కాంప్లెక్స్ 80,000/- PM, అందమైన వధువుకు బిజినెస్ చూసుకునే వరుడు కావలెను. ఫోన్: 9912916046 AJH-1980

★ కమ్మ/విడో/52/5'4"/Govt.Job, 40,000/- PM, ఫైనాన్స్ బిజినెస్, 1L PM, Hydలో సొంత ఇల్లు, 3 కోట్ల ప్రాపర్టీ గల వధువుకు వరుడు కావలెను. ఫోన్:8096850092 AJH-1980

★ FC/విడో/58/రిటైర్డ్ (VRS), పెన్షన్ & బిజినెస్, సొంత ఇల్లు మరియు రెంట్స్ గల ఏ బాధ్యత లేని వెల్‌సెటిల్డ్ వధువుకు వరుడు కావలెను. ఫోన్: 7330865089 AJH-1980

★ వైశ్య/విడో/47/5'4"/PG, రైల్వేలో జాబ్, సొంత రెస్టారెంట్, 12L ఆదాయం, 18 కోట్ల ప్రాపర్టీ కలిగిన సాంప్రదాయ వధువుకి FC/BC వరుడు కావలెను. ఫోన్: 7702157827 AJH-1980

★ రెడ్డి/విడో/32/5'5"/Fair, B.Sc, B.Ed/ Govt. జాబ్, 45K PM, 2 కోట్ల ప్రాపర్టీ గల వెల్ సెటిల్డ్ వధువుకు వరుడు కావలెను. ఫోన్: 7093717220 AJH-1980

★ కాపు/లేట్ మ్యారేజ్/29/5'5"/ఇండియన్ ఆయిల్ సబ్ డీలర్, 10 కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు కుల పట్టింపు లేని వరుడు కావలెను. ఫోన్: 8897900922 AJH-1980

★ కుల, ఆస్తి, ప్రసక్తి లేదు/విడో/38/5'4"/ సొంత రెస్టారెంట్, ల్యాండ్స్, 4L PM, 15 కోట్ల ప్రాపర్టీ గల వధువుకు వరుడు కావలెను. ఫోన్: 7075641950 AJH-1980

★ కమ్మ/విడో/36/5'5"/ఇంటర్, 18 కోట్ల ఆస్తి 2 సం.ల పాప, Hydలో 4 Individual ఇల్లు ప్రమాదంలో ఫ్యామిలీని కోల్పోయిన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9121736501 AJH-1980

★ ముదిరాజ్/ డైవర్స్/ 29/ 5'4"/ బ్యూటీషియన్ & బొటిక్ 4 కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 8978377133 AJH-1980

★ కుల పట్టింపు లేదు/విడో/40/5'2"/ డిగ్రీ, సొంత కాటేజ్ హోమ్స్, అపార్ట్‌మెంట్స్ 5L PM, 10 కోట్ల ప్రాపర్టీ గల వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9502176085 AJH-1980

★ కుల ప్రసక్తి లేదు/ విడో/ 39/ 5'3"/డిగ్రీ/ సొంత బిజినెస్, పొలాలు 3L PM స్థిరాస్థి గల వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9912508927 AJH-1980

★ కుల ప్రసక్తి లేదు/విడో/36/ 5'3"/ M.Com Govt. Job, Hydలో సొంత ఇల్లు, 1.5L PM, 5 కోట్ల ప్రాపర్టీ గల వధువుకు వరుడు కావలెను. ఫోన్: 8106594986 AJH-1980

★ రెడ్డి/ విడో/ 30/ 5'3"/ సొంత ట్రావెల్స్ బిజినెస్, Hydలో సొంత ఇల్లు, 12 కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9553894172 AJH-1980

★ కుల ఆస్తి పట్టింపు లేదు/విడో/46/పేపర్ కంపెనీ, ఆంధ్రాలో 23 ఎ. కొబ్బరి తోటలు, 18 కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 7702147604 AJH-1980

★ కాపు/ 29/ 5'5"/ Un Married, fair, సొంత ఫైనాన్స్ బిజినెస్ & రియల్ ఎస్టేట్, 15 కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9030171329 AJH-1980

★ గౌడ్/ విడో/ 36/ M.Sc జాబ్ సొంత ఇల్లు పొలాలు 30 లక్షల ప్రాపర్టీ ఫ్యామిలీని కోల్పోయిన అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9703542104 AJH-1980

★ కమ్మ/ విడో/ 39/ 5'3"/ M.A. B.Ed, Govt. Job, 45,000/- PM, సొంత ఇల్లు, బిజినెస్, 12 కోట్ల ప్రాపర్టీ, వెల్ సెటిల్డ్ గల వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9640990158 AJH-1980

★ చౌదరి/Un Married/28/5'5"/PG, ప్లాస్టిక్ ఇండస్ట్రీ, అగ్రికల్చర్ ల్యాండ్, రెంట్స్, 5L PM, 20 కోట్ల ఆస్తి గల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 8008701632 AJH-1980

★ కాపు/ 27/5'4"/ డైవర్స్, ట్రాన్స్‌పోర్ట్ బిజినెస్ & హోల్ సేల్ హౌస్ Hydలో 13 కోట్ల ఆస్తి గల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్:9640990158 AJH-1980

★ కమ్మ/విడో/30/5'3"/ PG, Govt. Job సొంత ఇల్లు కమర్షియల్ కాంప్లెక్స్, ఫైనాన్స్, 11 కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 7993410711 AJH-1980

స్నేహ మ్యారేజ్ బ్యూరో
(కమ్మవారికి మాత్రమే)



గత 20 సంవత్సరముల నుండి దేశ విదేశాలలో ఉన్న వేలాది కమ్మ జంటలను కలిపిన అత్యుత్తమ కమ్మ వివాహ వేదిక www.snehamarriage.com. H.O : VJA : 92465 12689, 98480 79629, Hyd : 040-48540511, 9951032647, Rjy : 92901 97179, Vsp : 92985 55658, Khm : 98485 79629, (whatsapp) 83745 39819

వరుడు కావలెను

కమ్మ 26, 5.8, MD (GM), 25 Cr ★ 26, 5.6, MD (రేడియాలజీ), 150 Cr ★ 27, 5.5, MD (డెర్మటాలజీ), 35Cr ★ 28, 5.3, MD (డెర్మటాలజీ), 40Cr ★ 30, 5.6, MD (రేడియాలజీ), 50Cr ★ 98485 79629

కమ్మ 26, 5.6, MS(Gyn), 25Cr ★ 27, 5.7, PG (రేడియేషన్ అంకాలజీ), 6Cr ★ 24, 5.6, MS(GS), 5Cr ★ 25, 5.5, MS (OBG), 20Cr ★ 29, 5.3, MD (పీడియాట్రిక్స్), 10Cr ★ 99510 32647

కమ్మ 27, 5.3, MDS, 100Cr ★ 22, 5.7, BDS, 50Cr ★ 23, 5.3, MBBS, 50Cr ★ 23, 5.5, BDS, 10Cr ★ 23, 5.2, BDS, 6Cr ★ 92985 55658

కమ్మ 31, 5.8, MBA, 24L/A, 50Cr ★ 23, 5.5, CA, 10Cr ★ 24, 5.7, IIT, 17L/A, 6Cr ★ 25, 5.5, MBA, 40L/A, 30Cr ★ 25, 5.5, NIT(MBA), 21L/A, 8Cr ★ 98485 79629

కమ్మ 30, 5.8, MS, $120K, 70Cr ★ 25, 5.4, MS, $120K, 50Cr ★ 26, 5.7, MS, $85K, 25Cr ★ 25, 5.8, MS, $90K, 50Cr ★ 25, 5.7, MBA (US), 25Cr ★ 99510 32647

కమ్మ 26, 5.7, IIT, MS(Phd), 2Cr ★ 26, 5.1, NIT (MUD), 10Cr ★ 28, 5.6, MS (ఫ్యాషన్ డిజైనింగ్), 5Cr ★ 29, 5.7, MS, $100K, 1Cr ★ 30, 5.6, MS, $110K, 6Cr ★ 92985 55658

కమ్మ 25, 5.8, M.Tech, 10L/A, 15Cr ★ 26, 5.5, M.Tech, 4L/A, 10Cr ★ 26, 5.8, M.Tech, 5L/A, (Govt), 2Cr ★ 29, 5.3, M.Tech, 16L/A, 2Cr ★ 32, 5.5, IIT, 26L/A, 3Cr ★ 98485 79629

కమ్మ 25, 5.7, Pharm-D, 3L/A, 7Cr ★ 26, 5.4, Pharm-D, 5L/A, 2Cr ★ 28, 5.5, M.Sc (సైకాలజీ), 15Cr ★ 26, 5.4, M.Sc., 10L/A, 3Cr ★ 27, 5.4, MCA, 5Cr ★ 92985 55658

కమ్మ 24, 5.2, BE, 5L/A, 1Cr ★ 25, 5.4, BE, 6L/A, 2Cr ★ 25, 5.4, BE, 7L/A, 5Cr ★ 28, 5.6, BE, 8L/A, 1Cr ★ 29, 5.4, BE, 10L/A, 1Cr ★ 99510 32647

కమ్మ 23, 5.5, BE, 6L/A, 10Cr ★ 23, 5.6, BE, 4L/A, 15Cr ★ 24, 5.5, BE, 6L/A, 15Cr ★ 24, 5.2, BE, 5L/A, 3Cr ★ 27, 5.7, BE, 5L/A, 2Cr ★ 98485 79629

కమ్మ (కన్వర్ట్): 25, 5.6, MS, $60K, 2Cr ★ 25, 5.4, MS, $50K, 1Cr ★ 28, 5.4, BE, 6L/A, 2Cr ★ 28, 5.4, MD (Internal Med), 1Cr ★ 29, 5.6, PG (అనస్థీషియా), 1Cr ★ 99510 32647

కమ్మ:(డైవర్స్) 27, 5.7, BE, 150Cr ★ 29, 5.3, MD (GM), 40Cr ★ 30, 5.5, MD (డెర్మటాలజీ), 10Cr ★ 31, 5.7, MS, $150K, 5Cr ★ 35, 5.5, MS, $130K, 40Cr ★ 92985 55658

వధువు కావలెను

కమ్మ 24, 5.7, BS (Own S/W కంపెనీ), 500 Cr ★ 27, 6, BBM, 200 Cr ★ 27, 6.1, ACM, 25 L/A, 50 Cr ★ 26, 5.10, M.Arch, 1.5 Cr/A, 50 Cr ★ 98485 79629

కమ్మ 29, 5.10, DM (న్యూరాలజీ), 100 Cr ★ 29, 5.10, MCH (సర్జికల్ అంకాలజీ), 10 Cr ★ 26, 5.10, MS (GS), 20 Cr ★ 29, 5.10, MD (ఆర్థో), 15 Cr ★ 31, 5.9, MS (GS), 20 Cr ★ 99510 32647

కమ్మ 24, 5.7, MS (GS), 20 Cr ★ 26, 6, MS, (GS), 10 Cr ★ 27, 6, MD (పల్మనాలజీ), 40 Cr ★ 29, 5.10, MD (GM), 5 Cr ★ 31, 6.2, MD (రేడియాలజీ), 10 Cr ★ 92985 55658

కమ్మ 28, 6, MBA (IIM), 12 L/A, 15 Cr ★ 29, 6, IIT (Ph.D), 8 Cr ★ 30, 6, IIT (IIM), 70 L/A, 10 Cr ★ 30, 6.1, IIT (IIM), 48 L/A, 25 Cr ★ 30, 5.9, IIM, 42 L/A, 3 Cr ★ 98485 79629

కమ్మ 25, 5.11, Bits (MS), $ 120K, 50 Cr ★ 25, 5.11, VIT (MS), $ 110K, 50 Cr ★ 26, 6, MS, $ 70K, 15 Cr ★ 27, 5.8, VIT (MS), $ 125K, 30 Cr ★ 28, 6.1, MS, VIT (MS), $ 130K, 3 Cr ★ 99510 32647

కమ్మ 29, 6, MS, $ 120K, 40 Cr ★ 31, 5.11, MS, $ 100K, 20 Cr ★ 30, 5.11, MS, $ 120K, 10 Cr ★ 28, 5.6, MS, $ 100K, 5 Cr ★ 31, 5.11, MS, $ 130K, 5 Cr ★ 92985 55658

కమ్మ 29, 5.7, MS, 25 L/A, 30 Cr ★ 29, 5.9, MBA, 24 L/A, 25 Cr ★ 30, 5.10, MS, 10 L/A, 4 Cr ★ 31, 58, MS, 30 L/A, 40 Cr ★ 32, 5.8, MS, 12 L/A, 10 Cr ★ 98485 79629

కమ్మ 28, 5.9, BE (MBA), 12 L/A, 8 Cr ★ 31, 6, BE (MBA), 10 L/A, 8 Cr ★ 31, 6, BE (MBA), 20 L/A, 5 Cr ★ 31, 5.10, BE (MBA), 12 L/A, 7 Cr ★ 34, 6.1, BE (MBA), 18 L/A, 15 Cr ★ 99510 32647

కమ్మ 25, 5.11, M.Tech, 10 L/A, 2 Cr ★ 25, 6, M.Tech, 8 L/A, (Govt), 25 Cr ★ 29, 5.7, M.Tech, 6 L/A, 8 Cr ★ 30, 5.9, M.Tech, 8 L/A, 15 Cr ★ 29, 6, CFA, 9 L/A, 1 Cr ★ 92985 55658

కమ్మ 26, 5.9, BE, 16 L/A, 10 Cr ★ 26, 6, BE, 24 L/A, 4 Cr ★ 27, 6, BE, 16 L/A, 25 Cr ★ 29, 6, BE (ICT), 20 L/A, 15 Cr ★ 30, 5.10, BE, 15 L/A, 4 Cr ★ 98485 79629

కమ్మ (డైవర్స్): 35, 6.2, Fellwship (కార్డియాలజీ), $ 500K, 50 Cr ★ 34, 5.7, MD (పీడియాట్రిక్స్), 12 L/A, 40 Cr ★ 29, 5.11, BE (MBA), 20 L/A, 50 Cr ★ 30, 5.8, MBA, 24 L/A, 40 Cr ★ 99510 32647

★ కాపు/విడో/ 51/5'4"/ MCA, Rice బిజినెస్/ 4 L PM, 9 కోట్ల ప్రాపర్టీ కలిగిన అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్: 8977771349 AJH-1980

★ పద్మశాలి/విడో/ 54/ 5'3"/ M.Com, Govt. Job, (Genco), 50,000/- PM సొంత ఇల్లు, కలిగిన అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 8121764799 AJH-1980

★ ముదిరాజ్/ డైవర్స్/ 47/ 5'3"/ Degree హార్డ్ వేర్ బిజినెస్, 2L PM, 6కోట్ల ప్రాపర్టీ కలిగిన అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్:8121764799 AJH-1980

★ కమ్మ/విడో/ 52/ 5'5"/ MBA, Bike World, బిజినెస్, 4L PM, 12 కోట్ల ప్రాపర్టీ కలిగిన అందమైన వధువుకు తగిన FC/BC వరుడు కావలెను. ఫోన్: 8712344858 AJH-1980

★ కమ్మ/విడో/48/ 5'3"/ B.Com, కమర్షియల్ కాంప్లెక్స్, స్టేట్ గవర్నమెంట్ జాబ్, సొంత ఇల్లు, 2L PM, సెక్యూర్డ్ ప్రాపర్టీ గల వధువుకు వరుడు కావలెను. ఫోన్: 7893379440 AJH-1980

★ తెలగ కాపు/విడో/45/ 5'4"/ M.Com, Central Govt. Job, V.R.S., Rents, 80,000/- పొలాలు మీదా ఆదాయం 5 ప్రాపర్టీ గల వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9666814973 AJH-1980

★ వైశ్య/ విడో/ 48/ 5'4"/ BSNL Job, సొంత ఇల్లు, 10ఎకరములు వరి పొలము వధువుకు వరుడు కావలెను. ఫోన్: 8142303843 AJH-1980

★ యాదవ్/ విడో/44/ 5'3"/ B.Sc, Govt. Nurse, ఆంధ్రాలో సొంత ప్లాట్స్, సొంత ఇల్లు 4 కోట్ల ప్రాపర్టీ గల వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9603538675 AJH-1980

★ రెడ్డి/విడో/55/5'4"/Fair, M.Com, Central Govt. 10ఎ. విజయవాడలో కమర్షియల్ కాంప్లెక్స్, Hydలో సొంత ఇల్లు, వధువుకు వరుడు కావలెను. ఫోన్: 8686723142 AJH-1980

★ బ్రాహ్మణ/విడో/55/ 5'3"/ M.Com, Bank, Job, Hydలో సొంత ఇల్లు, అమరావతి దగ్గర పొలము గల వధువుకు వరుడు కావలెను. ఫోన్: 7794812442 AJH-1980

★ FC/ విడో/ 58/ 5'4"/ M.A, B.Ed. Fair, 25000/- PM, Govt. Head Master, Rents, వెల్ సెటిల్డ్ వధువుకు FC/BC వరుడు కావలెను. ఫోన్: 9160779236 AJH-1980

★ Patnayak/ విడో/ 49/ 5'4"/ సొంత ఫైనాన్స్, బిజినెస్, గ్రూప్ ఇల్లు, కమర్షియల్ కాంప్లెక్స్, 10 కోట్ల ప్రాపర్టీ గల వధువుకు వరుడు కావలెను. ఫోన్: 9160772537 AJH-1980

అన్నపూర్ణ మ్యారేజెస్

● అన్ని కులముల వారికి పెళ్ళి సంబంధములు కుదర్చబడును ●

"అన్నపూర్ణ మ్యారేజెస్"ని తలిచారా!! "మీకు కళ్యాణ ఘడియలు వచ్చినట్లే!!" నేడే మీ ప్రొఫైల్‌ని ఉచితంగా మా వెబ్‌సైట్ www.annapurnamarriages.com నందు రిజిస్ట్రేషన్ చేసుకోండి.
గుంటూరు హెడ్ ఆఫీస్ - 9397979718, ఒంగోలు బ్రాంచ్ ఆఫీస్ - 8886953666, తెనాలి బ్రాంచ్ ఆఫీస్ - 9397979720, నెల్లూరు బ్రాంచ్ ఆఫీస్ - 9397979740

వరుడు కావలెను

★ కమ్మ-*(0104); A-28, 5'9", MD(Medical); Doctor; ఆస్థి- 8 Crores; *(0102); A-27, 5'6", MD(Medical); Doctor; *(0760); A-27, 5'5", MBBS; ఆస్థి- 3 Crores; 9397979710

★ కమ్మ-*(11814); A-30, 5'7", M.Sc; SBI Employee; 3.6 La/Pa; ఆస్థి- 1 Crore; *(16699); A-25, 5'2", B.Com; Govt.Job; 6.31 La/Pa; ఆస్థి- 4 acres land; 8501855777

★ కమ్మ-*(15179); A-25, 5'3", MBA; Bank Employee; ఆదాయం- 3.5 La/Pa; ఆస్థి- 50 Lakhs; *(14523); A-29, 5'5", MS(Eng) at USA; ఆస్థి- 4 acres land; 7675034666

★ కమ్మ-*(13904); A-25, 5'3", MS(Eng); SWE at USA; 48.35 La/Pa; ఆస్థి- 25 acres land; *(13905); A-25, 5'3", MS(Eng); SWE at USA; 31.91 La/Pa; ఆస్థి- 1 Crore; 8297547666

★ కమ్మ-*(12905); A-25, 5'8", MS(Eng); SWE at USA; ఆదాయం- 12 La/Pa; *(12647); A-25, 5'6", MS(Eng); SWE at USA; 60.36 La/Pa; 3 Crores; *(12574); A-25, 5'2", MS(Eng);SWE at USA; 67.32 La/Pa; 8465922555

★ కాపు-*(16731); A-23, 5'2", B.Tech; Govt.Job; 2.4 La/Pa; 50 Lakhs; *(16614); A-26, 5'9", B.Tech; SWE; 3 La/Pa; 20 Lakhs; *(16189); A-26, 5'5", B.Tech; SWE; 4.8 La/Pa; 2 Crores; 9397979710

★ కాపు-*(15854); A-30, 5'4", M.Pharmacy; Pvt.Job; 7.5 La/Pa; *(14891); A-28, 5'4", B.Tech; Pvt.Job; 3 La/Pa; 50 Lakhs; *(14730); A-27, 5'4", B.Tech; SWE; 4 La/Pa; Land & Gold; 8465922555

★ కాపు-*(14617); A-25, 5'3", B.Tech; 1 house & gold; *(14560); A-24, 5'3", M.Tech; 1 House; *(14518); A-27, 5'6", B.Tech; 2 Crores; 8297547666

★ కాపు-*(13768); A-26, 5'7", BDS; 1 Crore; *(13433); A-25, 5'4", B.Tech; SWE; 3 La/Pa; 2 Crores; *(13152); A-25, 5'4", CA final Year; 5 Lakhs; 7675034666

★ కాపు-*(12947); A-23, 5'3", BDS; 1 Crore; *(12945); A-26, 5'5", MD(Medical); doing PG at USA; 1 Crore; *(11961); A-25, 5'3", B.Tech; 25 Crores; 8501855777

వధువు కావలెను

★ కమ్మ-(16787); A-29, 5'8", MCA; SWE; 7.5 La/pa; 12 acres land & 2 houses; ★ (16535); A-30, 6', B.Tech; SWE; 9 La/pa; 3 Crores; ★ (16354); A-27, 5'8", MS (Eng); SWE at USA; 50 La/pa; 4.5 Crores; 8297547666

★ కమ్మ-(16335); A-27, 5'8", MS (Eng); SWE at USA; 52 La/pa; 6 Crores ; ★ (16150); A-27, 6'1", MS (Eng); SWE; 40 La/pa; 1 Crore; ★ (16109); A-32, 5'9", B.Tech; Business; 12 La/pa; 17 acres land, House & 3 Theaters. 9397979710

★ కమ్మ-(15893); A-31, 5'10", B.Tech; SWE; 6 La/pa; 4 Crores ; ★ (15606); A-30, 5'6", MS (Eng); SWE at USA; 54.82 La/pa; 6 Crore; ★ (15474); A-28, 5'8", B.Tech; SWE; 8 La/pa; 4 acres land & 1 House. 8465922555.

★ కమ్మ-(15073); A-30, 5'6", M.Pharmacy; Job at USA; 40 La/pa; 2 Crores ; ★ (14791); A-26, 5'11", MS (Eng); SWE at USA; 70 La/pa; 63 Crores; ★ (14488); A-29, 6', M.Tech; SWE at USA; 57.88 La/pa; 2 Crores. 7675034666.

★ కమ్మ-(14307); A-30, 5'11", MBA at Spin; 49 La/pa; 25 Crores ; ★ (14103); A-26, 6', MS (Eng); SWE at USA; 48 La/pa; 15 Crore; ★ (14020); A-29, 6', B.Tech; Business; 12 La/pa; 2 Sites & House. 8501855777

★ కాపు-(16629); A-28, 5'8", B.Tech; SWE; 8La/pa; 3.5 Crores ; ★ (16569); A-28, 5'9", B.Tech; Bank Employee; 7.5 La/pa; 1 Site; ★ (16568); A-36, 5'11", MS (Eng); SWE at USA; 3 Crores, 2 House. 8096733555

★ కాపు-(16453); A-25, 5'10", B.Tech; SWE; 5La/pa; 1Crore ; ★ (16315); A-28, 5'9", MD (Medical); Doctor; 3 Sites & House; ★ (16286); A-29, 5'6", MCA; SWE; 7.5La/pa. 7799389555

★ కాపు-(16156); A-27, 5'7", BL; advocate; 2.4La/pa; 40 Lakhs ; ★ (15882); A-32, 5'9", MBA; Pvt. Job; 6 La/Pa; ★ (15837); A-26, 5'10", MBA; Pvt. Job; 3La/pa; 1 Crore. 8465922555.

★ కాపు-(15805); A-25, 5'7", B.Tech; C.G.Job; 7.8La/pa; 10 Crores; ★ (15699); A-29, 5'7", B.Tech; Pvt. Job; 3.6 La/Pa; 1 Crore; ★ (15631); A-29, 5'9", B.Tech; Pvt. Job; 6La/pa; 2 Crores. 9397979710

★ కాపు-(15614); A-29, 5'11", M.Tech; SWE; 18.5La/pa; ★ (15585); A-31, 5'11", B.Tech; Manager; 24La/Pa; 2 Crores; ★ (15541); A-27, 5'9", B.Com; Business; 5La/pa; 40 Lakhs. 8297547666.

★ కులపట్టింపు లేదు (2వ పెళ్ళి)/50/ 5'4", ఓన్ బిల్డింగ్‌కి రెంట్స్ 40,000/- 1Cr. ప్రాపర్టీగల వధువుకు వరుడు కావలెను. ఫోన్:7337090627 AJH-4530

★ కులపట్టింపు లేదు (2వ పెళ్ళి) / 46 / 5'4"/ ఇంటర్/ఫ్యామిలీ పెన్షన్ 30 వేలు 1Cr. ప్రాపర్టీగల వధువుకు వరుడు కావలెను. ఫోన్:7032764715 AJH-4530

★ రెడ్డి/లేట్ మ్యారేజ్/20 కోట్లకు పైగా ఆస్తి/ ఫైనాన్స్ బిజినెస్ కలిగిన 34 సం.ల అందమైన వధువుకు కుల, ఆస్తి ప్రసక్తి లేని వరుడు కావలెను. 7337269487 AJH-4530

★ వాల్మీకి బోయ/B.TECH/C.Govt. P.O./SBI బ్యాంక్ / 35,000/- pm, 5'4" ఎత్తు, 24 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. 9618007823 AJH-4530

★ కుమ్మరి/MCA/C.Govt./ క్యాషియర్/సిండికేట్ బ్యాంక్ /32,000/-pm, 5'4" ఎత్తు, 25 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. 9618008271 AJH-4530

★ గౌడ / M.TECH / C.Govt.P.O. / ఆంధ్రా బ్యాంక్ / 35,000/-pm, 5'5" ఎత్తు, 25 సం.ల అందమైన వధువుకు వరుడు కావలెను. 9618008271 AJH-4530

★ వడ్డెర / B.Tech / C.Govt. Asst. ఇంజినీర్ /ఎలక్ట్రికల్ Dept./50,000/-pm, 5'4" ఎత్తు, 24 సం.ల వధువుకు వరుడు కావలెను. 9618007823 AJH-4530

★ బ్రాహ్మణ, డైవర్స్/34y/ 5'4"/ ప్రైవేట్ జాబ్ 20 లక్షల ఆస్తి గల అందమైన వధువుకి వరుడు కావలెను. మ్యారేజ్ బ్యూరో ఫోన్: 9603705769 AJH-11861

★ రెడ్డి / 23y / 5'4"/ B.TECH/20 Cr. స్థిరాస్థి పేరెంట్స్ లేని అందమైన ఏకైక వధువుకు వరుడు కావలెను. ఆస్తి కుల ప్రసక్తి లేదు. Whats App No: 9989693592 AJH-11861

★ రెడ్డి (విడో) / 47y ఒంటరి/ఆంధ్రాలో పొలాలు, తోటలు, / Hyd.లో సొంత బిజినెస్/ రెంట్స్ / వధువుకి వరుడు కావలెను. 9849435205 / 9177300345 AJH-11861

★ కాపు/28/5'4"/B.Sc., / Computer Section Incharge / 30,000/- pm గల ఏకైక వధువుకు తగిన వరుడు కావలెను. ఫోన్:9121881429 AJH-1980

★ రెడ్డి /విడో/55/5'4"/Group-II/మున్సిపల్ కమీషనర్ (VRS) 70,000/- pm పెన్షన్ / స్వంత ఇల్లు / వెల్ సెటిల్డ్ వధువుకు కుల పట్టింపు లేని వరుడు కావలెను. ఫోన్:9121881498 AJH-1980

★ కమ్మ / 26/ 5'4"/ రైల్వే జాబ్ / స్టెనోగ్రాఫర్ / 38,000/- pm / గల అందమైన వధువుకు వరుడు కావలెను. ఫోన్: 8978930291 AJH-1980

★ పద్మశాలి/లేట్ మ్యారేజ్ /32 / 5'4" / B.Tech / రైల్వే కాంట్రాక్టర్ / 2 LP/M ఏకైక వధువుకు వరుడు కావలెను. ఫోన్:9121881421 AJH-1980

★ కమ్మ/34 / 5'3" /విడో / B.Sc,. B.Ed., Govt టీచర్ విజయవాడలో బిజినెస్ 32 P.M ఇన్‌కం 8 కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు FC/BC వరుడు కావలెను. ఫోన్:9676613841 AJH-1980

★ పద్మశాలి/45/విడో/5'4"/B.Ed.,/ గవర్నమెంట్ జాబ్. 60,000/-, సొంత బిజినెస్. 12 Cr. ప్రాపర్టీ. Hyd. లో సొంత ఇల్లు. Well settled వధువుకు వరుడు కావలెను. ఫోన్:8142446175 AJH-1980

అన్నపూర్ణ మ్యారేజెస్

● అన్ని కులముల వారికి పెళ్ళి సంబంధములు కుదర్చబడును ●

Doctors,NRI,Software,Business,Govt.&Pvt.Jobs,క్లాస్ మరియు మిడిల్ క్లాస్ వారు సంబంధములకై సంప్రదించండి. ఫ్రీగా లాగిన్ అవ్వండి. www.annapurnamarriages.com
గుంటూరు హెడ్ ఆఫీస్ - 9397979718, ఒంగోలు బ్రాంచ్ ఆఫీస్ - 8886953666, తెనాలి బ్రాంచ్ ఆఫీస్ - 9397979720, నెల్లూరు బ్రాంచ్ ఆఫీస్-9397979740

వరుడు కావలెను

★ కమ్మ-(16764); A-26, 5'4", CA-IPCC; Team Leader;ఆదాయం-3.4 La/pa; ఆస్థి-1acres land & Gold; ప్రాపర్టీ కలిగిన సాంప్రదాయమైన అందమైన వధువుకు M.Tech చదివి SWE జాబ్ చేసే వరుడు కావలెను. 9985144113

★ కాపు-(16737); A-31, 5'5", MS (Eng); Commencing at USA; చక్కటి చదువు కలిగిన సాంప్రదాయమైన అందమైన వధువుకు MS (Eng) చేసి USAలో జాబ్ చేసే వరుడు కావలెను. 7675034666

★ కాపు-(16792); A-24, 5'4", MBBS; Preparing for USMLE; చక్కటి చదువు కలిగిన సాంప్రదాయమైన అందమైన వధువుకు MS / MD (Medical) చేసిన Doctor వరుడు కావలెను. 9397979710

★ రెడ్డి-(16589); A-26, 5'4", M.Tech; ఆస్థి- 25 Lakhs ప్రాపర్టీ కలిగిన సాంప్రదాయమైన అందమైన వధువుకు M.Tech చదివి SWE జాబ్ చేసే వెల్ సెటిల్డ్ వరుడు కావలెను. 8501855777

★ బ్రాహ్మణ-(16117); A-27, 5'5", M. Pharmacy; Assistant professor; ఆదాయం-2.4 La/pa; ఆస్థి-2 Lakhs; ప్రాపర్టీ కలిగిన సాంప్రదాయమైన అందమైన వధువుకు M.Tech చదివి SWE జాబ్ చేసే వరుడు కావలెను. 8096733555.

★ రజక-(16221); A-25, 5', M.Com; ఆస్థి- 5 Lakhs; ప్రాపర్టీ కలిగిన సాంప్రదాయమైన అందమైన వధువుకు M.Tech చదివి వెల్‌సెటిల్డ్ జాబ్ చేసే వరుడు కావలెను. 8501855777

★ విశ్వబ్రహ్మణ-(16500); A-26, 5'4", B.Sc; ఆస్థి- 2 Lakhs; ప్రాపర్టీ కలిగిన సాంప్రదాయమైన అందమైన వధువుకు డిగ్రీ చదివి Pvt. Job చేసే వరుడు కావలెను. 8096733555

★ వాల్మీకిబోయ -డైవర్స్(16459); A-27, 5'2", B.Com; ఆస్థి- 1acre land ప్రాపర్టీ కలిగిన సాంప్రదాయమైన అందమైన వధువుకు డిగ్రీ చదివి Pvt. Job చేసే వరుడు కావలెను. 8501855777

★ SC -(16905); A-27, 5'2", B.Sc; C.G.Job, ఆదాయం-6 La/pa; ఆస్థి- 1 House ప్రాపర్టీ కలిగిన వధువుకు డిగ్రీ చదివి C.G / S.G Job చేసే వరుడు కావలెను. 8886953666

★ మాల -(16726); A-31, 5'2", M.Sc (Chimistry), Govt. Job; ఆదాయం-2.88La/pa; వెల్‌సెటిల్డ్ జాబ్ కలిగిన వధువుకు PG చదివి Govt. Job చేసే వరుడు కావలెను. 8501855777

వధువు కావలెను

★ కమ్మ-(16921); A-31, 5'9", B.Tech; MBA; Purchase Officer; ఆదాయం- 24 La/Pa; ఆస్థి- 5 Crores; ప్రాపర్టీ కలిగిన వెల్‌సెటిల్డ్ వరుడుకు B.Tech చదివిన సాంప్రదాయమైన అందమైన వధువు కావలెను. 9985144113

★ రెడ్డి-డైవర్స్(11492); A-40, 6'2", M.Sc; Business; ఆదాయం- 30 La/Pa; ఆస్థి- 100 Crores; ప్రాపర్టీ కలిగిన వెల్‌సెటిల్డ్ వరుడుకు కమ్మ/రెడ్డి Caste లో సాంప్రదాయమైన అందమైన వధువు కావలెను. 7799389555

★ కాపు-(16729); A-30, 5'6", MBA; Pvt.Job; ఆదాయం- 4.5 La/Pa; చక్కటి ఆదాయం కలిగిన వెల్‌సెటిల్డ్ వరుడుకు B.Tech చదివి SWE జాబ్ చేసే అందమైన వధువు కావలెను. 8096733555

★ కమ్మ-డైవర్స్(16909); A-34, 5'11", M.Sc; SWE at USA; ఆదాయం- 44.8 La/Pa; ఆస్థి- 1 Site, House and Cash; ప్రాపర్టీ కలిగిన వరుడుకు B.Tech చదివిన అందమైన వధువు కావలెను. 9397979718

★ బ్రాహ్మణ-(16814); A-30, 5'6", B.Com; Pvt.Job & Business; ఆదాయం- 6 La/Pa; ఆస్థి- 1 House; ప్రాపర్టీ కలిగిన వరుడుకు డిగ్రీ చదివిన సాంప్రదాయమైన అందమైన వధువు కావలెను. 9397979760

★ అగ్నికులక్షత్రియులు-(16857); A-30, 5'8", BA; Pvt.Job; ఆదాయం- 1.8 La/Pa; ఆస్థి- 1 House; ప్రాపర్టీ కలిగిన వరుడుకు డిగ్రీ చదివిన సాంప్రదాయమైన అందమైన వధువు కావలెను. 9397979760

★ రజక-(16904); A-30, 5'5", BBM; Pvt.Job; ఆదాయం- 4 La/Pa; ఆస్థి- 2 sites & 1 House; ప్రాపర్టీ కలిగిన వరుడుకు డిగ్రీ చదివిన సాంప్రదాయమైన అందమైన వధువు కావలెను. 8501855777

★ రెడ్డి-(16722); A-30, 6', M.Pharmacy; Pvt.Job; ఆదాయం- 6 La/Pa; ఆస్థి- 7 Crores; ప్రాపర్టీ కలిగిన వెల్‌సెటిల్డ్ వరుడుకు డిగ్రీ చదివిన సాంప్రదాయమైన అందమైన వధువు కావలెను. 7675034666

★ యాదవ-విడో(16718); A-42, 5'6", Ph.D; Principal; ఆదాయం- 4.8 La/Pa; ఆస్థి- 1 Plot and 2 acres land; ప్రాపర్టీ కలిగిన వరుడుకు డిగ్రీ చదివిన వధువు కావలెను. 8886953666

★ నాయిబ్రాహ్మణ-(16826); A-33, 5'3", Intermediate; Pvt.Job; ఆదాయం-1.8 La/Pa; ఆస్థి-1 flat; cash & gold; ప్రాపర్టీ కలిగిన వరుడుకు 10th చదివిన సాంప్రదాయమైన అందమైన వధువు కావలెను. 8096733555

★ కమ్మ/విడో / ఒంటరి / 42y / 5'3" / Degree / బిస్కెట్ కంపెనీ / 2L pm / 6 కోట్ల ఆస్తి కల్గిన వధువుకి బిజినెస్ చూసుకునే వరుడు కావలెను. ఫోన్: 9985035976, 9703238657 AJH-367987

★ రాజులు విడో, Age 36, ఇంటర్, fair, 5'3", కుల ప్రశక్తి లేదు. 18 కోట్ల ఆస్థి గల అందమైన వధువుకు 1,2వ వరుడు కావలెను. saritha9170 @gmail.com 8106372901 AJG-233

★ చౌదరి, కుల, ఆస్థి పట్టింపు లేదు. 27 Age, M.Tech, 5'4", 20 కోట్ల ఆస్థి గల అందమైన వధువుకు వరుడు కావలెను. sriram7909 @gmail.com 8297445705 AJG-237

★ కుల, ఆస్థి ప్రశక్తి లేదు. రెడ్డి విడో, Age 30, డిగ్రీ, 5'4", Fair, 3 years papa, 28 కోట్ల ఆస్థి గల అందమైన వధువుకు వరుడు కావలెను. reddys0011@gmail.com. 9121495381 AJG-236

★ కుల, ఆస్థి పట్టింపు లేదు. Age 28, B.Tech, 5'5", Fair, 18 కోట్ల ఆస్థి గల అందమైన వధువుకు వరుడు కావలెను. kalyanam646@ gmail.com, ఫోన్:8790645110 AJG-235

★ కాపు, Age 24, B.Tech, 5'4", Fair, కుల, ఆస్థి పట్టింపు లేదు. 15 ఎకరాల కొబ్బరితోట గల అందమైన వధువుకు వరుడు కావలెను. sunny99008@gmail.com ఫోన్: 9014590610 AJG-234

కళ్యాణ వేదిక

★ 100% ఉచిత వివాహ సమాచార వెబ్‌సైట్. jeelakarrabellam.com నందు ఫ్రీగా రిజిష్టర్ చేసుకొని మీకు నచ్చిన Profiles ఫోన్ నెంబర్లు ఉచితంగా చూసుకోండి, సంప్ర: 9849744707 AJG-5017

★ Whats App your photo & Bio Data to 9347262769 we will send Suitable Matches www.pellisandadi.com AJH-1980

★ కులపట్టింపులేని, అన్ని కులాల 1వ, 2వ, లేటు, డైవర్స్, విడో, విడోయర్స్, రిటైర్డ్, పెన్షనర్స్ & వెరీ రిచ్ మ్యాచెస్. ఫోన్: 8500671845, (వాట్సప్ నెం- 9676453353 AJH-4530

★ మీ పెళ్ళి తోరణం మాతోనే ప్రారంభం. అమీర్‌పేట్ : 040 - 23743366 / 7675818080 / 9390999999, బెంగళూర్, చెన్నయ్, పాండిచ్చేరి, విజయవాడ, కోయంబత్తూర్, గుంటూరు, రాజమండ్రి, కాకినాడ, విశాఖపట్నం, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, www.kaakateeya.com AJH-384731

శ్రీవారి కళ్యాణం మ్యాట్రిమోని

★ కమ్మ వారికి దేశ / విదేశ / 1వ, 2వ వివాహాల్కై సంప్ర॥ Doct., Eng., SWE., Govt., P.Job, బిజినెస్ & కమ్మ కన్వర్టెడ్ వారికి సంప్ర॥: 9966655686. srivarikallyanam@gmail.com AJH-11650



ఆంధ్రజ్యోతి తలంబ్రాలు ప్రకటనల కొరకు

మహబూబ్‌నగర్ : 9985411365	ఖమ్మం : 9985401672	అనంతపురం : 9985411165	గుంటూరు : 9985411217	శ్రీకాకుళం : 9985411066
నిజామాబాద్ : 9985411453	నల్గొండ : 9985410384	కడప : 9985411183	విజయవాడ : 9985411614	విజయనగరం : 9985411522
కరీంనగర్ : 9985411273	రంగారెడ్డి : 9985410909	తిరుపతి : 9985411423	తణుకు : 9985411543	మీ దగ్గరలోని ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయాలలో సంప్రదించండి
ఆదిలాబాద్ : 9985411293	మెదక్ : 9985410904	నెల్లూరు : 9985411013	కాకినాడ : 9985411204	
వరంగల్ : 9985411172	కర్నూలు : 9985411363	ఒంగోలు : 9985411483	విశాఖపట్నం : 9985411641	

ప్రతి 4 లైన్ల ప్రకటనకు రూ.800/- (కంబైన్డ్) ప్రతి అదనపు లైన్‌కు రూ.130/- (GST అదనం)

ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, ప్లాట్ నం.76, రోడ్ నం.70, అశ్విని లే అవుట్, హుడా హైట్స్, జూబ్లీహిల్స్, హైదరాబాద్ - 33. ఫోన్: 040-23558233/44/55/66. సెల్: 9985921380.

ఇన్ఫోసిస్‌కు ఏమైంది?

రూ.13,000 కోట్ల షేర్ల బైబ్యాక్

తీవ్ర వివాదాల్లో కొట్టుమిట్టాడుతున్న ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ శనివారం కంపెనీ వాటాదారులకు శుభవార్త చెప్పింది. ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న షేర్ల బైబ్యాక్‌కు కంపెనీ డైరెక్టర్ల బోర్డు ఆమోదం తెలిపింది. 11.3 కోట్ల షేర్లను ఒక్కోటి 1,150 రూపాయల చొప్పున ఇన్వెస్టర్ల నుంచి బైబ్యాక్ చేసేందుకు అంగీకరించింది. ఈ షేర్లు కంపెనీ పెయిడప్ ఈక్విటీలో 4.9 శాతానికి సమానం. శుక్రవారం స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల్లో కంపెనీ షేరు ముగింపు ధరతో పోలిస్తే ఇది 25 శాతం ఎక్కువ. ఇందుకు రిజర్వు నిధుల నుంచి రూ.13,000 కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా. కంపెనీ వాటాదారులు కూడా ఈ బైబ్యాక్ ఆఫర్‌ను ప్రత్యేక తీర్మానం ద్వారా ఆమోదించాల్సి ఉంది.

దేశీయ ఐటి దిగ్గజాల్లో ఒకటైన ఇన్ఫోసిస్ అంతర్జాతీయంగా గౌరవమన్నలు ఉన్న కార్పొరేట్ సంస్థల్లో ఒకటి. గత కొద్ది నెలలుగా బహిరంగంగానే సంస్థ వ్యవస్థాపకులకు, ప్రస్తుతం సంస్థ బాధ్యతలను చూస్తున్న బోర్డుకు మధ్య విభేదాలు భగ్గుమంటున్నాయి. ఇరువర్గాలు మీడియాను వేదికగా చేసుకొని ఆరోపణ, ప్రత్యారోపణలకు దిగడంతో వ్యవహారం నాటకాన్ని తలపించేట్టుగా తయారైంది. ఈ వివాదాల మధ్య పనిచేయడం తన వల్ల కాదంటూ కంపెనీ సిఇఒ, ఎండి విశాల్ సిక్కా రాజీనామా చేయడంతో వ్యవహారం పతాకస్థాయిని చేరింది.



అమెరికాలో కేసుల భయం!



విశాల్ సిక్కా నిష్క్రమణ నేపథ్యంలో అమెరికాలో ఇన్ఫోసిస్ న్యాయపరమైన సమస్యలు ఎదుర్కొనే ప్రమాదం కనిపిస్తోంది. శుక్రవారం జరిగిన పరిణామాలతో న్యూయార్క్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో ఇన్ఫోసిస్ ఎడిఆర్ ఒక దశలో తొమ్మిది శాతం వరకు నష్టపోయింది. దీంతో అమెరికా ఇన్వెస్టర్లూ పెద్ద మొత్తంలో నష్టపోయారు. ఈ మొత్తం వ్యవహారంలో ఇన్ఫోసిస్ కంపెనీ, అధికారులు, డైరెక్టర్లు అమెరికా స్టాక్ మార్కెట్ నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించారా? లేదా? అనే అంశంపై అమెరికాకు చెందిన నాలుగు న్యాయ సేవల సంస్థలు దర్యాప్తు ప్రారంభించాయి. ఈ దర్యాప్తులో ఏ మాత్రం తప్పున్నట్టు తెలిసినా, అమెరికాలో ఇన్ఫోసిస్‌కు మరిన్ని చిక్కులు తప్పవు. ఒక న్యాయ సేవల సంస్థ అయితే కంపెనీ అమెరికా ఇన్వెస్టర్లకు ఏమైనా తప్పుదారి పట్టించే సమాచారం ఇచ్చిందా? అనే కోణంలో దర్యాప్తు చేస్తోంది. ఇది నిజమని తేలితే వాటాదారులు ఎంత నష్టపోతే అంత మొత్తాన్ని ఇన్ఫోసిస్ నుంచి రాబట్టుకునేందుకు కేసు దాఖలు చేసే అవకాశం ఉంది.



నీలేకని చేతికి పగ్గాలు!

సిక్కా సిఇఒ పదవి నుంచి తప్పుకోవడంతో ఇప్పుడు అందరి దృష్టి ఇన్ఫోసిస్ కొత్త సిఇఒ ఎవరనే దానిపై పడింది. సిక్కా అనుభవంతో బయటి వ్యక్తులెవరూ ఇందుకు ముందుకు రాకపోవచ్చని భావిస్తున్నారు. దీంతో కంపెనీ సహ వ్యవస్థాపకుల్లో ఒకరైన నందన్ నీలేకని మళ్లీ ఇన్ఫోసిస్ బోర్డులోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. నీలెకని అయితే నారాయణ మూర్తితో సహా మిగతా సహ వ్యవస్థాపకుల ఆశయాలకు సరిపోతారని, పోయిన పరువు ప్రతిష్టలతో పాటు కంపెనీ పరపతిని మళ్లీ గాడిలో పెట్టగలుగుతారని పరిశ్రమ వర్గాల అంచనా. అయితే నీలేకని మాత్రం ఇప్పటి వరకు దీనిపై నోరు మెదపడం లేదు. తాత్కాలిక సిఇఒ ప్రవీణ్ రావు పేరు కూడా వినిపించినా ఆయన అబ్బే నాకిష్టం లేదని తేల్చేశారు. దీంతో ఇపుడు అందరి దృష్టి నీలేకనిపైనే ఉన్నట్టు సమాచారం.

సిక్కా రాజీనామాతో ఇన్ఫోసిస్ మార్కెట్ క్యాప్ 22 వేల కోట్ల రూపాయల మేర తగ్గింది. కేవలం నారాయణమూర్తి దగ్గర ఉన్న షేర్ల విలువనే 700 కోట్ల రూపాయల మేర తగ్గినట్టు అంచనా. మొత్తం వివాదంలో ప్రధానంగా ప్రస్తావనకు వచ్చిన అంశాలు.. కార్పొరేట్ గవర్నెన్స్, కంపెనీ వ్యవహారాల నియంత్రణపై వాటాదారులకు, ప్రొఫెషనల్ మేనేజ్‌మెంట్‌కు మధ్య పేచీలు, మారుతున్న వాతావరణంలో ఇన్ఫోసిస్ అనుసరించాల్సిన వ్యాపార వ్యూహాలపై అభిప్రాయబేధాలు.. వగైరా అనేకం ఉన్నాయి. దేశీయ ఐటి రంగంలో ఇన్ఫోసిస్ అత్యంత ప్రాధాన్యం ఉన్న కంపెనీ. 1,000 కోట్ల డాలర్ల టర్నోవర్, దాదాపు 2 లక్షల మంది ఉద్యోగులున్న ఈ సంస్థ గత రెండు దశాబ్దాల కాలంలో కొన్ని వందల మంది ఉద్యోగులను, వేల సంఖ్యలో షేర్ హోల్డర్లను కోటీశ్వరులుగా మార్చింది. ఏటా వేల సంఖ్యలో డిగ్రీలతో బయటకొస్తున్న విద్యార్థులకు ఆశాకిరణంగా ఉంటోంది. విలువలను పాటించే కంపెనీగా గుర్తింపు పొందిన ఈ సంస్థ ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని అర్థం చేసుకోవాలంటే కొన్ని కీలకవిషయాలను అవగాహన చేసుకోవాలి. సంక్షోభం భగ్గుమనడానికి తక్షణ కారణాలున్నా ఇవి రాజుకోవడానికి దోహదం చేసిన నేపథ్య కారణాలు కూడా కీలకమైనవి.

గ్లోబల్ ప్రపంచం నుంచి ట్రంప్ లోకంలోకి...

అమెరికాలో ట్రంప్ అధికారంలోకి వచ్చిన తర్వాత అమెరికా విదేశీ వాణిజ్య సరళిలో మార్పు వచ్చింది. దీనివల్ల అనిశ్చిత వాతావరణం ఏర్పడింది. దీనికి తోడు ప్రపంచవ్యాప్తంగా యాంటి గ్లోబలైజేషన్ ధోరణులు పెరుగుతున్నాయి. అమెరికాతో పాటు కీలకమైన ఐరోపా దేశాలు తీవ్రస్థాయి జాతీయవాదానికి పట్టంగడుతున్నాయి. ట్రంప్ వంటి నేతలు మైగ్రేషన్‌ను వ్యతిరేకిస్తుండటం, వీసాలపై కఠినమైన ఆంక్షలు ప్రవేశపెట్టడం, తమ దేశంలో ఉద్యోగాలు తమ దేశస్తులకే అంటూ గర్జించడం ఇందులో భాగమే. ప్రపంచవ్యాప్తంగా ఉన్న బడా కార్పొరేట్ సంస్థలకు, మరీ ముఖ్యంగా అమెరికాలోని కార్పొరేట్ సంస్థలకు ఐటి సర్వీసులను అందించడంపై ఆధారపడిన కంపెనీలకు తాజా పరిణామాలు అశనిపాతంగా మారాయి. ఒక రకంగా వ్యాపార వాతావరణంలో అనూహ్యమైన అనిశ్చితి ఏర్పడింది.

పరిస్థితులు మారినా వ్యూహం మారలేదు..

నారాయణమూర్తి ఆయన సహచరులు ఇన్ఫోసిస్‌ను స్థాపించిన నాటి పరిస్థితులకు ప్రస్తుత పరిస్థితులకు మధ్య తేడా ఉంది. పెద్ద సంఖ్యలో ఇంజినీర్లను రిక్రూట్ చేసుకొని విదేశాల్లోని క్లయింట్లకు అవసరమైన ఐటి సర్వీసులను చౌకగా అందించడంపై ఆధారపడిన మోడల్ ఏళ్లుగా అవిచ్ఛిన్నంగా కొనసాగుతూ వచ్చింది. ఔట్‌సోర్సింగ్ ఉభయతారకంగా ఉండటంతో దేశంలోని పలు ఐటి కంపెనీలు ఇదే నమూనాతో వ్యాపారాన్ని నిర్మించాయి. అయితే ప్రొఫెషనల్స్ అయి ఉండి కూడా నారాయణమూర్తి ఆయన సహచరులు ప్రొడక్ట్ ఇన్నోవేషన్‌పై దృష్టి పెట్టలేదనే విమర్శలున్నాయి.



పెద్ద సంఖ్యలో రిక్రూట్ చేసుకున్న ఇంజినీర్లను కూలీల తరహాలో వినియోగించుకోవడమే తప్ప వారి బుర్రలకు పదునుపెట్టే విధంగా ఆర్ అండ్ డి కార్యకలాపాలను ప్రోత్సహించలేదన్న అభిప్రాయాలున్నాయి. ఇన్ఫోసిస్ ప్రారంభమైన సమయంలోనే మైక్రోసాఫ్ట్ కూడా బిజినెస్‌లోకి ప్రవేశించింది. బిజినెస్ మోడల్‌లో తేడా వల్ల ప్రపంచశ్రేణి సంస్థగా మైక్రోసాఫ్ట్ నిలబడింది. విశాల్ సిక్కా, రవి వెంకటేషన్ సారథ్యంలో మౌలిక స్థాయిలోనే మార్పులకు ప్రయత్నాలు మొదలయ్యాయని చెబుతారు. ఈ మార్పుల ఇన్ఫోసిస్‌లోని పాతతరానికి రుచించక పోయి ఉండొచ్చన్న భావన కూడా విశ్లేషకుల్లో ఉంది.

కార్పొరేట్ పాలన.. పారదర్శకత

కార్పొరేట్ గవర్నెన్స్, పారదర్శకత.. విషయంలో ఇన్ఫోసిస్ మొదటి నుంచి ఆదర్శంగానే ఉంటోంది. ఆచరణరీత్యా కాపిటలిస్ట్ అయినప్పటికీ నారాయణమూర్తి తరుచుగా "కారుణ్య పెట్టుబడి దారి విధానం" అనే మాటను ఉపయోగిస్తుంటారు. విశాల్ సిక్కాతో సహా ఇతర ప్రొఫెషనల్స్‌కు బాధ్యత అప్పగించిన తర్వాత వారు అనుసరిస్తున్న పద్ధతులు తాము ఏర్పరిచిన విలువల చట్రాన్ని అధిగమిస్తున్నాయన్న భావనతో మూర్తి తరుచు విమర్శలకు దిగడం మొదలు పెట్టారు. ఈ మొత్తం వివాదంలో 2015లో ఇన్ఫోసిస్ 25 కోట్ల డాలర్లతో కొనుగోలు చేసిన అమెరికా కంపెనీ పనయా ఇంక్, స్కావా అండ్ నోవా కన్సల్టింగ్ ఎల్ఎల్‌సి కేంద్ర బిందువుగా ఉన్నాయి. అదే సమయంలో సిక్కా వార్షిక వేతన ప్యాకేజీని రెట్టింపు చేసి ఏకంగా 1.1 కోట్ల డాలర్లకు పెంచారు. రాజీనామా చేసిన సిఎఫ్ఒ రాజీవ్ బన్సాల్‌కు సెటిల్‌మెంట్ కింద 23 కోట్ల రూపాయలను ఆఫర్ చేశారు. సిక్కా రాజీనామా దరిమిలా తాత్కాలిక సిఇఒగా బాధ్యతలు స్వీకరించిన చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ప్రవీణ్ రావు వేతనం కూడా భారీగా పెంచారు.

బాణం ఎక్కుపెట్టిన మూర్తి..

ఈ వ్యవహారాలపై ఈ ఏడాది ప్రారంభంలో నారాయణ మూర్తి మీడియా ఇంటర్వ్యూలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు (ఆ తర్వాత నుంచి ఆరోపణ, ప్రత్యారోపణలు రోజు వారి వ్యవహారంగా మారిపోయాయి) సాధారణ ఉద్యోగుల జీతాలతో పోలిస్తే టాప్ మేనేజ్‌మెంట్ వేతనాలు అనేక రెట్లు ఎక్కువగా ఉండటం సబబుకాదని అన్నారు. రాజీవ్ బన్సాల్‌కు రాజీనామా అనంతర సెటిల్‌మెంట్ కింద 23 కోట్ల రూపాయలను ఆఫర్ చేయడాన్ని తప్పుబట్టారు. పనయా కొనుగోలు వ్యవహారంలోనే అక్రమాలు చోటుచేసుకున్నట్టుగా వచ్చిన అభియోగాలను ప్రస్తావించారు. వాస్తవిక విలువ కంటే చాలా ఎక్కువ మొత్తాన్ని పనయా కొనుగోలుపై వెచ్చించారని, ఈ డీల్‌లో కంపెనీ ప్రముఖులు కొందరు లాభపడ్డారని ఆరోపణలున్నాయి. దీనిపై ఇన్ఫోసిస్ దర్యాప్తు కూడా జరిపింది. అయితే నివేదికను బయటపెట్టలేదు. నారాయణమూర్తి నివేదికను బయటపెట్టాలని పలు సందర్భాల్లో డిమాండ్ చేశారు. పనయా డీల్‌పై మొదటి నుంచి బన్సాల్ వ్యతిరేకంగా ఉన్నారని ఆయన రాజీనామా చేసిన నేపథ్యంలో ఆయన నోరువిప్పకుండా చూసేందుకే భారీ సెటిల్‌మెంట్ ప్యాకేజ్ ఆఫర్ చేశారన్న ఆరోపణలున్నాయి. ఈ డీల్‌ను నడిపించిన మరో టాప్ ఎగ్జిక్యూటివ్ రితికా సూరి కూడా గత నెలలోనే రాజీనామా చేశారు.

సంస్థ నిలబడాలి..

ఇప్పుడున్న పరిస్థితిలో సంస్థ బోర్డు, వ్యవస్థాపకులు పరస్పరం రాళ్లు రువ్వుకోవడం కంటే కలిసి కూర్చొని చర్చల ద్వారా ఏకాభిప్రాయసాధనకు ప్రయత్నించాలని, సంస్థ పురోగతికి ఏమాత్రం దెబ్బతగలకుండా జాగ్రత్త పడాలన్నది షేర్ హోల్డర్లు, మార్కెట్ ఎనలిస్టులు, భారత ఐటి రంగంపై ఆధారపడిన లక్షలాదిమంది ఆకాంక్ష.

22న బ్యాంకుల సమ్మె యథాతథం

- బ్యాంక్ యూనియన్లతో చర్చలు విఫలం
- ఎపి, తెలంగాణల్లో 5,000 శాఖలు బంద్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): బ్యాంకు ఉద్యోగులు తలపెట్టిన సమ్మెను విరమింపజేసేందుకు ఢిల్లీలో చీఫ్ లేబర్ కమిషనర్ సమక్షంలో బ్యాంకు ఉద్యోగుల సంఘాలతో జరిగిన చర్చలు విఫలమయ్యాయి. దీంతో ఈ నెల 22న దాదాపు 10 లక్షల మంది బ్యాంకింగ్ ఉద్యోగులు సమ్మెకు సిద్ధమవుతున్నారు. ప్రభుత్వరంగ బ్యాంకులు(పిఎస్‌బి), గ్రామీణ బ్యాంకులు(ఆర్‌ఆర్‌బి), ప్రైవేట్ రంగానికి చెందిన పాత బ్యాంకుల అధికారులు, సిబ్బంది ఈ సమ్మెలో పాల్గొంటారు. పిఎస్‌బిలను నిర్వీర్యం చేసేలా పథకం ప్రకారం ప్రభుత్వం చేపట్టిన ప్రజా వ్యతిరేక సంస్కరణలకు నిరసనగా ఈ సమ్మె తలపెట్టినట్టు యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యుఎఫ్‌బిఐ) ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ విభాగం కన్వీనర్ వివిఎస్ఆర్ శర్మ చెప్పారు. దీంతో మంగళవారం దేశ వ్యాప్తంగా లక్షల కోట్ల రూపాయల విలువైన బ్యాంకింగ్ లావాదేవీలకు అంతరాయం ఏర్పడనుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లోని 5,000 బ్యాంకింగ్ శాఖలకు చెందిన 80,000 మంది ఉద్యోగులూ ఈ సమ్మెలో పాల్గొంటారని అంచనా. కంపెనీల నుంచి మొండి బకాయిల(ఎన్‌పిఎ) వసూలు కోసం పార్లమెంటరీ కమిటీ చేసిన సిఫారసులను కాదని, ఏకంగా బకాయిలు రద్దు చేయడంపై ఉద్యోగ సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. గత నాలుగేళ్లలోనే ఇలా రూ.2.5 లక్షల కోట్ల బకాయిలు రద్దు చేశారని శర్మ చెప్పారు. నియామకాలు, విధానపరమైన నిర్ణయాల్లో బ్యాంకులపై కర్ర పెత్తనం చేస్తున్న బ్యాంక్స్ బోర్డు బ్యూరోని(బిబిబి) వెంటనే రద్దు చేయాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి. ప్రతిపాదిత ఎఫ్ఆర్‌డిఐ బిల్లునీ ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి.

ఇచ్చింది తక్కువ... తీసుకుంది ఎక్కువ

ప్రభుత్వ రంగ బ్యాంకుల మూలధన పటిష్ఠీకరణ కోసం ఆపరేషన్ ఇంద్ర ధనుష్ పేరుతో ప్రభుత్వం ఇస్తున్న రూ.70,000 కోట్ల నిధులపైనా ఉద్యోగ సంఘాలు పెదవి విరుస్తున్నాయి. గత పదేళ్లలో పిఎస్‌బిల నుంచి ఆదాయ పన్ను రూపంలో రూ.1.6 లక్షల కోట్లు, డివిడెండ్ల రూపంలో తీసుకున్న రూ.30,000 కోట్లతో పోలిస్తే ఇదెంత అని యుఎఫ్‌బిఐ) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ విభాగం కన్వీనర్ వివిఎస్ఆర్ శర్మ ప్రశ్నించారు. పథకం ప్రకారమే సంస్కరణల పేరుతో పిఎస్‌బిలను ప్రైవేటీకరించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఉద్యోగ సంఘాలు ఆరోపిస్తున్నాయి. పిఎస్‌బిలపై నమ్మకంతోనే కోట్ల మంది ప్రజలు వివిధ డిపాజిట్ల రూపంలో రూ.75 లక్షల కోట్లు దాచుకున్న విషయాన్ని గుర్తు చేశారు.

పెద్ద సంఖ్యలో ఉద్యోగులు రిటైర్ అవుతున్నా అరకొర నియామకాలతో సరిపెట్టడాన్నీ ఉద్యోగ సంఘాలు తప్పుపడుతున్నాయి. వచ్చే రెండు మూడేళ్లలో 50,000-60,000 మంది ప్రభుత్వ రంగ బ్యాంకుల సిబ్బంది రిటైర్ అవుతారని అంచనా.

25 వరకు జిఎస్‌టి రిటర్నుల గడువు పొడిగింపు

న్యూఢిల్లీ: జూలై నెల జిఎస్‌టి పన్ను చెల్లింపులను, రిటర్న్‌ల దాఖలు గడువును ఈ నెల 25 వరకు పొడిగిస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. గతంలో చెల్లించిన పన్నులకు సంబంధించి ఫారం 'ట్రాన్స్ 1'లో క్రెడిట్ క్లెయిమ్ చేసుకునే పన్ను చెల్లింపుదారులైతే ఈ నెల 28లోగా రిటర్న్‌లు అప్‌లోడ్ చేయాలని కోరింది. అలా అని చివరి తేదీ వరకు వేచి చూడకుండా వీలైనంత త్వరగా రిటర్న్‌లు అప్‌లోడ్ చేసి పన్నులు చెల్లించాలని పేర్కొంది.

విజయవాడలో లాట్ మొబైల్స్ భారీ స్టోర్




హైదరాబాద్: లాట్ మొబైల్స్ విజయవాడలో తొమ్మిదో స్టోర్‌ను ఏర్పాటు చేసింది. ఏలూరు రోడ్డు, సూర్యారావు పేట్‌లో ఏర్పాటు చేసిన ఈ స్టోర్‌ను టాలీవుడ్ హీరోయిన్ పూజా హెగ్డే ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పూజా హెగ్డే మాట్లాడుతూ.. లాట్ ఐదో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలో అతిపెద్ద షోరూమ్‌ను ఏర్పాటు చేసిందని, వార్షికోత్సవ ఆఫర్‌లో భాగంగా 5 కోట్ల రూపాయల విలువైన బహుమతులను లక్కీ డ్రాలో గెలుపొందవచ్చని తెలిపారు. షోరూమ్ ప్రారంభోత్సవం సందర్భంగా సామ్‌సంగ్ జె7, ఎల్‌జి కె10 మొబైల్ కొనుగోలుపై 3,850 రూపాయల టవర్ ఫ్యాన్ ఉచితంగా అందిస్తున్నట్లు లాట్ మొబైల్స్ తెలిపింది. ఐఫోన్ 6పై 3,000 రూపాయల డిస్కౌంట్, మైక్రోమాక్స్ క్యు300పై 55 శాతం వరకు డిస్కౌంట్ ఇస్తున్నట్లు పేర్కొంది.

బులియన్


బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	ప్రొద్దుటూరు	ముంబై	చెన్నై
24 క్యారెట్లు	30,110	30,100	29,850	29,285	--
క్రితం ముగింపు	30,080	30,100	29,950	29,285	--
22 క్యారెట్లు	29,510	27,900	27,730	29,135	27,950
క్రితం ముగింపు	29,480	27,900	27,790	29,135	27,950
వెండి (కిలో)	40,250	40,200	40,000	39,300	--
క్రితం ముగింపు	40,000	40,300	40,000	39,300	--

రిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 4.15 — నెక్ (100 గుడ్లు)



హైదరాబాద్	355.00	వరంగల్	357.00
విజయవాడ	359.00	చెన్నై	397.00
గోదావరి	359.00	నమక్కల్	387.00
బెంగళూరు	382.00	చిత్తూరు	390.00
విశాఖపట్నం	362.00	ముంబై	400.00

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	86.00	గోదావరి	88.00
కరీంనగర్	87.00	విజయవాడ	88.00
వరంగల్	86.00	గుంటూరు	88.00
మహబూబ్‌నగర్	86.00	ఒంగోలు	90.00
కర్నూలు	86.00	చిత్తూరు	86.00
విశాఖపట్నం	79.00	నెల్లూరు	86.00

కంపెనీలు ఇవ్వని తృప్తి

కాలేజీలు ఇస్తాయి..



దేశంలో సిమెంట్ పరిశ్రమకు ఆద్యులుగా బివి రాజును చెబుతారు. ప్రభుత్వ రంగ సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా చైర్మన్‌గా పదవీ విరమణ తర్వాత రాశి, విష్ణు సిమెంట్ కంపెనీల వ్యవస్థాపకులుగా, తెలుగురాష్ట్రాల్లో పారిశ్రామికీకరణకు మార్గదర్శిగా, విద్యారంగంలో సేవలను అందించిన వ్యక్తిగా పద్మశ్రీ పురస్కారాన్ని కూడా పొందారు. ఆయన మనవడు కెవి విష్ణురాజు తాతగారి స్ఫూర్తితో అంజనీ సిమెంట్ ద్వారా పారిశ్రామిక రంగంలోకి ప్రవేశించి ఇప్పుడు విద్యారంగంలో తనదైన ముద్రతో రాణిస్తున్నారు. బివిఆర్ఐటి చైర్మన్‌గా ఉన్న కెవి విష్ణురాజు ఎబిఎన్ ఆంధ్రజ్యోతి 'బెస్ట్ ఇన్ ది బిజినెస్' ఇంటర్వ్యూలో పంచుకున్న విశేషాలు.

తాతగారితో మీ అనుబంధం...

మా తాతకు ముగ్గురు అమ్మాయిలు. పెద్ద అమ్మాయి మా అమ్మ. మా నాన్న డాక్టర్. యుకెలో ఎఫ్ఆర్‌సిఎస్ చేసి 14 ఏళ్లు అక్కడే ఉన్నారు. నేను నర్సరీ యుకెలో చదివినా తర్వాత ఇండియాకు పంపించారు. మా తాతగారి పెంపకంలో ఉన్నాను కాబట్టి ఆయన ప్రభావం నాపై చాలా ఎక్కువ. ఆయన స్ఫూర్తి తో నేను ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నాను.

మీ కెరీర్ ఎలా ప్రారంభమైంది...

రాశి సిమెంట్ 1981లో ప్రారంభమైంది. దేశంలోనే లాభదాయకమైన కంపెనీల్లో ఒకటిగా నిలిచింది. నేను అమెరికా వెళ్లి మిచిగన్ యూనివర్సిటీలో ఎంఎస్ పూర్తి చేసిన తర్వాత డ్యూపాంట్‌లో పని చేశాను. 1991లో ఇండియా వచ్చిన తర్వాత రాశి సిమెంట్‌లో చేరి టెక్నికల్ సంబంధిత వ్యవహారాలు చూసే వాణ్ణి. 1998 వరకు అక్కడే పని చేశాను. రాశి సిరామిక్స్ నిర్వహణ బాధ్యతలు చూసుకునే వాణ్ణి.

రాశి సిమెంట్‌ను 1998లో ఇండియా సిమెంట్ టేకోవర్ చేసింది....అప్పట్లో అదొక పెను సంచలం. ఇది ఎలా జరిగింది ?

అది ఒక పాఠం. మా తాతగారు ఫైనాన్స్ విషయాలు, షేర్ హోల్డింగ్‌కన్నా రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు కావాలన్న ఆకాంక్షతో, ఇతర సిమెంట్ కంపెనీలను బాగా ప్రోత్సహించారు. రాశి సిమెంట్స్, విష్ణు సిమెంట్స్ కలిపి ఆరోజుల్లోనే 35 లక్షల టన్నుల సామర్థ్యం ఉండేది. దక్షిణాదిలోనే అతిపెద్ద సిమెంట్ ఫ్యాక్టరీ రాశి సిమెంట్స్. అనుబంధంగా రాశి రీఫ్రాక్టరీస్, సిరామిక్స్ కంపెనీలను కూడా ఏర్పాటు చేశాం. దృష్టంతా పరిశ్రమ వృద్ధిపైనే ఉండటం వల్ల సరిగ్గా ప్లానింగ్ చేసుకోలేదు. పెద్ద కుటుంబం, ఆలోచనలు మారుతుంటాయి. ఎవరి దారి వారిది అనుకుంటున్న సమయంలో 1998లో ఎగ్జిట్ కావడం జరిగింది. ఇండియా సిమెంట్స్‌కు రెండు సిమెంట్ ఫ్యాక్టరీలను విక్రయించారు.

అంజనీ పోర్ట్‌లాండ్ సిమెంట్‌ను ఎందుకు చెట్టినాడ్ సిమెంట్‌కు విక్రయించారు?

రాశి సిమెంట్‌లో చేరిన తర్వాత ఖాయిలా పడిన రాశి సిరామిక్స్‌ను నడిపించే బాధ్యతలు చేపట్టాను. ఖమ్మంలో మూత పడిన పేపర్ ఫ్యాక్టరీ ఉండేది. దాన్ని కూడా నడిపించాను. తాతయ్య ఏది చెబితే అది ఒక అవకాశంగా తీసుకుని పని చేశాను. 1998లో రాశి, విష్ణుసిమెంట్ విక్రయం తర్వాత నాకు పనిలేదు. నాకు తెలిసింది సిమెంట్ ఒక్కటే. అప్పుడు నల్గొండలో షెజ్ సిమెంట్ ఫ్యాక్టరీ మూత పడింది. దాన్ని 1999లో టేకోవర్ చేసి అంజనీ పోర్ట్‌లాండ్ సిమెంట్ కింద మార్చాను. పదేళ్లు అభివృద్ధి చేసి 12 లక్షల టన్నుల సామర్థ్యానికి తెచ్చాం. పరిస్థితులు మారిన నేపథ్యంలో వాటాదారులతో చర్చించి మంచి వాల్యూయేషన్‌తో చెట్టినాడ్ సిమెంట్‌కు విక్రయించాం.

విద్యారంగంలో బివిఆర్ఐటి ఎలా రాణిస్తోంది...

నర్సాపూర్‌లో బివిఆర్ఐటి ప్రధాన క్యాంపస్ ఉంది. 1992లో మా తాత గారు శ్రీ విష్ణు ఎడ్యుకేషన్ సొసైటీ నిఏర్పాటు చేశారు. దీనికి ఆయన చైర్మన్, నేను సెక్రటరీగా ఉండేవాడిని. 2002లో తాత స్వర్గస్తులయ్యారు. తర్వాత నేను చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టాను. భీమవరంలో పెద్ద క్యాంపస్ ఉంది. ఇందులో 10 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. అమ్మాయిలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. విమెన్స్ ఇంజనీరింగ్ ప్లేస్‌మెంట్స్, అకడెమిక్స్ పరంగా ముందంజలో ఉంది. డెంటల్, ఫార్మాసూటికల్ కళాశాలలు సహా ఎనిమిది ఇనిస్టిట్యూషన్లు అక్కడ ఉన్నాయి. తెలంగాణలో మెదక్ జిల్లాలోని నర్సాపూర్‌లో 110 ఎకరాల్లో కళాశాలను ఏర్పాటు చేశాం. మొత్తంగా 1600 మంది ఫ్యాకల్టీ, 800 వరకు నాన్ టీచింగ్ ఫ్యాకల్టీ ఉన్నారు. విద్యా రంగంలో లాభాలు, డివిడెండ్స్ ఉండవు. వీటన్నింటికన్నా ఎక్కువగా సంతృప్తిని ఈ రంగం ఇస్తుంది. సిరామిక్స్, సిమెంట్స్ రంగంలో ఏడాది పూర్తికాగానే ఒక బ్యాలెన్స్‌షీట్‌ను తయారు చేస్తాం. ఈ రంగంలో టార్గెట్లు ఉంటాయి. విద్యా రంగంలో మా టార్గెట్ విద్యార్థుల అభివృద్ధి. గత ఐదారేళ్ల నుంచి మంచి ఇంపాక్ట్ క్రియేట్ అయింది. విద్యా రంగంలో ఎక్కువ సంతృప్తి ఉంది. ఎన్ని సిమెంట్ ఫ్యాక్టరీలు, ఇండస్ట్రీలు ఏర్పాటు చేసినా కొంత మంది మాత్రమే ప్రభావితం అవుతారు. కానీ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్ వల్ల వేల మంది పిల్లలు మంచి విద్యను అభ్యసిస్తున్నారు. వారి కుటుంబాలు బాగుపడుతున్నాయి.

సిరామిక్స్ వ్యాపారం గురించి వివరిస్తారా?

సిరామిక్‌లో టైల్స్, సానిటరీవేర్ ఉంటాయి. దక్షిణాదిలో సిరామిక్ కంపెనీలు తక్కువగా ఉండటం మాకు ఒక అవకాశం. విజయవాడ దగ్గర ఒక ప్లాంట్‌ను ఏర్పాటు చేశాం. అంజనీ టైల్స్ ప్లాంట్‌ను నెల్లూరు జిల్లాలో నెలకొల్పాం. ముడిసరుకుల లభ్యత, మార్కెటింగ్ అవకాశాలనుదృష్టిలో పెట్టుకుని ఈ ప్లాంట్లను ఏర్పాటు చేశాం. జాయింట్ వెంచర్ల ద్వారా ఈ ప్లాంట్లను పూర్తి స్థాయి సామర్థ్యంతో నడుపుతున్నాం. మున్ముందు కొత్త టెక్నాలజీ వినియోగం, కొత్త ప్లాంట్లు, ఉత్పత్తులపై దృష్టిసారిస్తాం.

మీకు ప్రింటింగ్ రంగంపై ఎలా ఆసక్తి కలిగింది?

అమెరికాలో చదువుకోవడం వల్ల కొన్నిఐడియాలు అక్కడి నుంచి వచ్చాయి. ఇందులో భాగంగానే భీమవరం క్యాంపస్‌లో కమ్యూనిటీ రేడియో స్టేషన్‌ను ఏర్పాటు చేశాం. ఎడ్యుకేషన్‌లో ప్రింటింగ్‌వైపు వెళ్లాలన్న ఆలోచనతో 2007 సంవత్సరంలో విజయవాడ వద్ద ఒక యూనిట్‌ను కొనుగోలు చేశాం. మా సంస్థలతోపాటు 85 యూనివర్సిటీలకు దీని ద్వారా ప్రింటింగ్ పనులు చేస్తున్నాం. దీని సామర్థ్యం వంద శాతానికి చేరడంతో హైదరాబాద్ శివారులోని పటాన్‌చెరు వద్ద ఒక యూనిట్ ఏర్పాటు చేశాం.

ఫుడ్స్ విభాగంలోకి కూడా ప్రవేశించారు. విశాఖ పట్నంకు బేకరీ ఫుడ్స్ రుచి చూపుతున్నారు. దీని గురించి చెబుతారా?

సూపర్ మార్కెట్ల మీద బాగా ఆసక్తి ఉండేది. 1993-94నాటికి మన దేశంలో వ్యవస్థీకృత రిటైల్ ఇంకా లేదు. బెంగళూరులో నీలగిరీస్ అనే సూపర్ మార్కెట్ చెయిన్ యజమానులను కలిశాను. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ వీటిని ప్రారంభించాలన్న యోచన చేశాం. ఇందులో బేకరీని ప్రత్యేక వ్యాపారంగా చేసి వైజాగ్‌లో ఒక బేకరీని ఏర్పాటు చేశాం. ఈ నగరంలో ఫ్రెష్ చాయిస్ పేరుతో 20 ఔట్‌లెట్లను ఏర్పాటు చేశాం. ఈ వ్యాపార విస్తరణలో భాగంగా హైదరాబాద్‌లో ఒక ఫ్యాక్టరీని ఏర్పాటు చేయనున్నాం.

వర్షాతిరేకం

రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు

ఉప్పొంగిన వాగులు.. నిండిన చెరువులు



కామారెడ్డి జిల్లా కేంద్రంలో కురుస్తున్న వర్షం

తెలంగాణకు ఆగస్టు దెబ్బ

- సగటుకన్నా 15 శాతం తగ్గిన వర్షపాతం
- ఖరీఫ్‌పై ప్రభావం చూపే అవకాశం
- ఏపీలో సగటు కన్నా 11 శాతం ఎక్కువ

న్యూఢిల్లీ, ఆగస్టు19(ఆంధ్రజ్యోతి): నైరుతి రుతుపవనాలు తెలంగాణ రాష్ట్రాన్ని దెబ్బకొట్టాయి. ఆగస్టు నెలలోనూ ఆశించిన స్థాయిలో వర్షపాతం నమోదు కాలేదు. ఆంధ్రప్రదేశ్‌లో కొంత మేర సానుకూలంగా ఉన్నా, తెలంగాణలో మాత్రం సగటు కంటే తక్కువ వర్షపాతం నమోదైంది. జులై చివరి వారం నుంచి ఆగస్టు 16 వరకు వర్షపాతం సగటు కంటే తక్కువగా నమోదయ్యింది. కోస్తాంధ్రలోనూ జులై చివరి వారంలో వర్షపాతం సగటు కంటే తక్కువగానే నమోదైనా, తర్వాత పరిస్థితి మెరుగుపడింది. అలాగే, రాయలసీమలోనూ జూలై చివరి వారంలో వర్షపాతం ఆశాజనకంగా లేకపోయినా, ఆగస్టు మూడో వారానికి సగటు కంటే 58 శాతం అధికంగా వానలు కురిశాయి. మొత్తం నైరుతి రుతుపవనాల సీజన్ చూసుకుంటే జూన్ 1 నుంచి ఆగస్టు 19 వరకు తెలంగాణలో సగటు కన్నా 15 శాతం తక్కువగా, ఏపీలో 11 శాతం అధికంగా వర్షపాతం నమోదైంది.

తెలంగాణలో ఖరీఫ్‌కు ఇబ్బందే

తెలంగాణలో వర్షపాతం సగటు కంటే తక్కువగా నమోదవడంతో ఈ ఏడాది ఖరీఫ్ సీజనులో అనుకున్న స్థాయిలో దిగుబడి రాదని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ముఖ్యంగా 8 జిల్లాల్లో వర్షపాతం సగటుకన్నా తక్కువగా ఉంది. పాతజిల్లాల ప్రకారం ఆదిలాబాద్ 32 శాతం, నిజామాబాద్ 31, కరీంనగర్ 22, మహబూబ్‌నగర్, మెదక్ 21, రంగారెడ్డి 18, నల్గొండ 11, వరంగల్ 2 శాతాల మేర సగటు కంటే తక్కువ వర్షపాతం నమోదైంది. దాంతో రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ప్రభావం పడనుంది. మరోవైపు ఏపీలో 13 జిల్లాలకు గాను అనంతపూర్ (-6), కడప(-3), విజయనగరం (-3)జిల్లాల్లో సగటు కన్నా తక్కువ వర్షపాతం నమోదు కాగా, మిగిలిన చోట్ల సంవృద్ధిగా వర్షాలు పడ్డాయి.

(ఆంధ్రజ్యోతి న్యూస్‌నెట్‌వర్క్)

రైతుల్లో ఈ సీజన్‌లో మునుపెన్నడూ లేని 'వర్షాతిరేకం'! వాగులూ వంకలన్నీ ఉప్పొంగాయి. చెరువులన్నీ జలకళను సంతరించుకున్నాయి. నిన్నటిదాకా నేలచూపులు చూసిన పంటలన్నీ నిటారుగా నిలబడ్డాయి. ముఖ్యంగా మడికట్లు బొర్లేంత వానతో వరిపంటకు జవసత్వాలొచ్చాయి. మొత్తంగా తొలకరిలో ఆశలు రేపి ముఖంచాటేసిన మేఘం.. కసితీరా కురిసింది! బంగాళాఖాతంలో అల్పపీడన ద్రోణి ప్రభావంతో శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు పడ్డాయి. మెట్ట, తరి పంటలకు ఈ వర్షంతో మేలు జరిగింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో 8.2 సెంటీమీటర్లు, కామారెడ్డి జిల్లాలో 5 సెంటీమీటర్లు, భద్రాద్రి జిల్లాలో 4.1 సెంటీమీటర్లు, ఖమ్మం జిల్లాలో 3.2 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. వర్షం ధాటికి ఖమ్మం జిల్లా మధిరలోని దర్గావద్ద మూ డు శతాబ్దాల నాటి చింత చెట్టు కూలిపోయింది. భద్రాద్రి జిల్లా పాల్వంచలోని కిన్నెరసాని రిజర్వాయర్‌కు నీరు అధికంగా రావడంతో మూ డు గేట్లు ఎత్తివేసి 15వేల క్యూసెక్కుల నీటిని కిందకు వదిలారు. చర్ల మండలంలోని ఈతవాగు చప్టాపై నుంచి భారీగా నీరు ప్రవహిస్తుండటంతో ఐదారు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వర్షానికి జిల్లాలోని సింగరేణి ఓపెన్‌కాస్ట్ గనుల్లో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. నిజామాబాద్ జిల్లాలో ఈ సీజన్‌లోనే పెద్ద వర్షం కురవడంతో నిన్నటిదాకా వాడు ముఖం పట్టిన కంది, పెసర, మినుము, మొక్కజొన్న పంటలు ఇక చేతి కొచ్చినట్టేనని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి వెయ్యి క్యూసెక్కుల నీరు వచ్చిచేరిందని అధికారులు తెలిపారు. జయశంకర్ జిల్లాలో భారీ వర్షాలకు ఏటూరునాగారం మండలం రామన్నగూడెం పుష్కరఘాట్ వద్ద గోదారి ఉధృతి పెరుగుతోంది. మహబూబ్‌నగర్ జిల్లాలో మోస్తరు వర్షాలకు పత్తి, కంది, ఆముదం పంటలకు ఊరట లభించింది. భారీ వర్షానికి వరంగల్ రూరల్ జిల్లా ఖానాపురం మండలంలోని పాకాల సరస్సు వర్షానికి నిండుకుండను తలపిస్తోంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ములుగు మండలం నర్సాపూర్, అంకన్నగూడెం గ్రామాల మధ్య బొగ్గుల వాగు ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో రాకపోకలు నిలిచిపోయాయి. రేగొండ మండలం రంగయ్యపల్లిలో భారీ వర్షానికి విద్యుత్ స్తంభం పడటంతో గేదె మృతిచెందింది. భారీ వర్షానికి ఆదిలాబాద్ జిల్లాలో ప్రధానంగా పత్తి, సోయా పంటలకు ప్రయోజనం కలిగింది. కామారెడ్డి జిల్లా గాంధారి మండలం లొంక తండా-గుజ్జల్ తండా మధ్య గల వాగులో పడి శనివారం రాత్రి దేవీసింగ్ (30) అనే యువకుడు గల్లంతయ్యాడు. బైక్‌పై సొంతూరు లొంక తండాకు తిరిగివస్తుండగా వాగును దాటే క్రమంలో అతడు బైక్‌తో పాటు కొట్టుకుపోయాడు. హైదరాబాద్‌లో శనివారం ఉదయం నుంచి సాయంత్రం దాకా జల్లులు కురిశాయి. కాగా తెలంగాణ వ్యాప్తంగా మరో 24 గంటల పాటు ఓ మోస్తారు నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని బేగంపేట వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా, పశ్చిమ మధబంగాళాఖాతంలో అల్పపీడనం కేంద్రీకృతమైందని, దానికి అనుగుణంగా ఉపరితల ఆవర్తనం 7.6 కిలో మీటర్లు ఆవరించి ఉందని తెలిపారు. ఈ కారణంగా తెలంగాణ వ్యాప్తంగా అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నట్లు చెప్పారు.





నిజామాబాద్ జిల్లా కేంద్రంలో భారీగా కురుస్తున్న వర్షం

కూలిన రామప్ప దేవాలయం ప్రాకారం

వెంకటాపురం(రామప్ప): రెండురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జయశంకర్ జిల్లా వెంకటాపురం మండలంలోని పాలంపేట గ్రామంలో ఉన్న సుప్రసిద్ధ రామప్ప దేవాలయం తూర్పు ప్రాకారం శనివారం సాయంత్రం కూలింది. గతంలోనూ తూర్పు ముఖద్వారం కూలిపోగా దానిని అనుకుని ఉన్న సుమారు 36మీటర్ల పొడవైన గోడ పూర్తిగా నేలమట్టమైంది. నంది మంటపం వెనుక ఉన్న గోడ కొంతకాలంగా శిథిలావస్థలో ఉంది. రాతిశిలలతో నిర్మించిన గోడను పురావస్తుశాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో పూర్తిగా కూలిపోయింది.

జల ధగధగల బొగత

వాజేడు: భారీ వర్షాలకు జయశంకర్ జిల్లా చీకుపల్లి అటవీప్రాంతంలో గల బొగత జలపాతం ఉధృతంగా ప్రవహిస్తోంది. జల ధారలు యాభై అడుగుల ఎత్తునుంచి పడుతుండటంతో బొగత అందాలు రెట్టింపయ్యాయి. జలపాత ఉధృతికి ఇటీవల నిర్మించిన రాళ్లకట్టలు కొంతమేర దెబ్బతిన్నాయి. బోగత అందాలను చూసేందుకు శనివారం సుదూర ప్రాంతాల నుంచి పర్యాటకులు పోటెత్తారు. పర్యాటకుల కోసం రెస్క్యూ టీం రక్షణ చర్యలను పటిష్టం చేసింది.



వాగులో చిక్కుకున్న కానిస్టేబుల్

ములుగు: రోడ్డుపై ప్రవహిస్తున్న నీటిని దాటే ప్రయత్నంలో ఆ కానిస్టేబుల్.. భారీగా ఉప్పొంగి ప్రవహిస్తున్న వరదలో చిక్కుకున్నాడు. దిక్కుతెన్నూ లేక గంటపాటు నరకయాతన అనుభవించాడు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ములుగు మండలం పంచోత్కులపల్లి గ్రామ సమీపంలో జరిగిందీ ఘటన. నల్లబెల్లిలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఏటూరునాగారం మండలం తుపాకులగూడానికి చెందిన మల్లెల నాగేశ్వర్‌రావు.. ఓ అంత్యక్రియలో పాల్గొనేందుకు పంచోత్కులపల్లికి వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో ఆయన.. భారీగా వరద నీరు ప్రవహిస్తున్న చక్రాల ఒర్రె రోడ్డును కాలినడకన దాటే ప్రయత్నంలో విఫలమై వరద ఉధృతికి కొట్టుకుపోయాడు. కొద్దిదూరం వెళ్లి ఓ చెట్టును ఆసరాగా చేసుకొని ఆగిపోయాడు. ఎట్టకేలకు గ్రామస్థుల సాయంతో ఆయన తాడు సహాయంతో మెల్లగా ఒడ్డుకు చేరుకున్నాడు.



వరద నీటిలో సైనిక శిబిరాలు

- భారత్-బంగ్లాదేశ్ సరిహద్దుల్లో బీఎస్ఎఫ్ కష్టాలు
- భారత రైల్వేకు రూ.150 కోట్ల నష్టం
- ఆహార కొరత.. అంటువ్యాధుల ముప్పు

న్యూఢిల్లీ, ఆగస్టు 19: ఏవిపత్తు వచ్చినా రెక్కలు కట్టుకుని వాలిపోయే జవాన్లకు ఇప్పుడు కష్టాలొచ్చిపడ్డాయి. ఎడతెరిపిలేని వర్షాలు, ఆకస్మిక వరదల వల్ల సరిహద్దుల్లోని సైనిక శిబిరాలు నీటమునిగాయి. పశ్చిమబెంగాల్‌లోని మాల్దా జిల్లాలో బంగ్లాదేశ్ సరిహద్దుల్లో ఉన్న సరిహద్దు భద్రతా దళం(బీఎస్ఎఫ్) జవాన్లను తాజా పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది. వారి అవుట్‌పోస్టులు వరదనీట మునిగాయి. చొరబాట్లను అడ్డుకోవడంలో నిస్సహాయులుగా మిగిలిపోవాల్సి రావడంతో జవాన్లు కలవరం చెందుతున్నారు. జగ్జీవన్‌పూర్, తికాపరా, కుటాదహా, హరిశ్చంద్రపూర్ సరిహద్దుల్లోని పలు అవుట్‌పోస్టుల్లోకి వరదనీరు పోటెత్తింది. పెట్రోలింగ్‌కు పడవలే దిక్కయ్యాయి. వరద గుప్పిట్లో అసోం, బెంగాల్, బిహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు చిక్కుకున్న దరిమిలా భారత రైల్వేకు గత వారం రోజుల్లో రూ.150 కోట్ల నష్టం వాటిల్లింది. నార్త్‌ఈస్ట్ ఫ్రాంటియర్ రైల్వే(ఎన్ఎఫ్ఆర్)కు ప్రయాణ, సరుకు రవాణా ఆదాయంలో రోజుకు రూ.12 కోట్లు కోతపడింది. నీటమునిగిన ట్రాక్‌ల మరమ్మతులకు మరో రూ.10 కోట్లు ఖర్చవుతుందని అంచనా. తూర్పు మధ్య రైల్వే(ఈసీఆర్) పరిస్థితీ అంతే. ఈ రెండు రైల్వే జోన్లలో 511 రైళ్లు పూర్తిగా, 256 రైళ్లు పాక్షికంగా రద్దయ్యాయి. కాగా, నేపాల్, బంగ్లాదేశ్‌లనూ వరదలు వెన్నాడుతున్నాయి. వరదప్రాంతాల్లో బాధితులకు ఆహారం అందడంలో జాప్యం జరుగుతోంది. మరోవైపు అంటువ్యాధుల ముప్పు ఆందోళన కలిగిస్తోంది.



4 రాష్ట్రాల్లో ఇదీ పరిస్థితి

రాష్ట్రం	మృతులు	నిరాశ్రయులు (లక్షల్లో)
బిహార్	153	108
అసోం	144	31
బెంగాల్	52	15
యూపీ	52	14

పోలీసుల అదుపులో మావోయిస్టు మాజీ నేత?



శ్రీనివాస్ అలియాస్ సుదర్శన్ (ఫైల్)

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సిద్దిపేట/కీసర : మావోయిస్టు పార్టీ మాజీ అగ్రనేత శ్రీరాముల శ్రీనివాస్ అలియాస్ సుదర్శన్‌ను సిద్దిపేట పోలీసులు మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారంలోని తన నివాసంలో అదుపులోకి తీసుకున్నారు. 1990ల్లో మావోయిస్టు పార్టీలో చేరి దళసభ్యుడిగా, జిల్లా కమిటీ సభ్యుడిగా, జిల్లా కార్యదర్శిగా ఉమ్మ డి మెదక్ జిల్లాలో శ్రీనివాస్ కీలకపాత్ర పోషించారు. 2014లో అజ్ఞాతం వీడి జనజీవన స్రవంతిలో కలిసిపోయారు. ఇటీవల సిద్దిపేట జిల్లా చిన్న కోడూరు మండలం గంగాపూర్‌కు చెందిన జనశక్తి నేత మూర్తి శ్రీనివాస్‌రెడ్డి, ఆయన సోదరుడు అశోక్‌రెడ్డి మధ్య భూ వివాదం తలెత్తగా అశోక్‌రెడ్డిని జనశక్తి మాజీ సభ్యుడు వసంత్‌తో కలిసి శ్రీనివాస్‌రెడ్డి బెదిరించారు. వారివద్ద నుంచి పోలీసులు ఓ రివాల్వర్, 16 బుల్లెట్లు స్వాధీ నం చేసుకున్నారు. రివాల్వర్ అందించడంలో శ్రీరాముల శ్రీనివాస్ పాత్ర ఉందనే సమాచారంతో సిద్దిపేట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ఏడుగురికి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

హైదరాబాద్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రం నుంచి ఏడుగురు ఉపాధ్యాయులు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. 2016 విద్యా సంవత్సరానికి ప్రాథమిక విద్యాశాఖ నుంచి నలుగురు, ఉన్నత విద్య నుంచి ముగ్గురు ఎంపికయ్యారు. వీరికి ఉపాధ్యాయ దినోత్స వం సెప్టెంబరు 5న కేంద్ర ప్రభుత్వం ప్రశంసాపత్రం, రూ.50 వేల నగదు పారితోషికాన్ని అందించనుంది. **అవార్డు గ్రహీతలు..** వల్గోట్ కిషన్-ఎస్‌జీటీ (ఎంపీపీఎస్, పటాహ ఎల్లాపూర్, నిర్మల్), కుక్కముడి జనార్దన్-పీఎస్ హెచ్ఎం (శివన్నగూడ నల్లగొండ), మందాటి నారాయణ-ఎస్ఏ (యూపీఎస్ పల్కపల్లి, నాగర్‌కర్నూల్), నునుగొండ విజయలక్ష్మి-ఎంపీపీఎస్, (కులాస్‌పూర్, నిజామాబాద్), గుండేటి యోగేశ్వర్-ఎస్ఏ, (జడ్పీఎస్ఎస్ బాలుర, మంచిర్యాల), డాక్టర్ కందుకూరి సురేందర్-ఎస్ఏ, (జడ్పీహెచ్ఎస్, జగిత్యాల), పొట్ల రామారావు-ఎస్ఏ (జడ్పీఎస్ఎస్, ఎన్కూర్, ఖమ్మం)

విధ్వంస బోగీ

(మొదటి పేజీ తరువాయి)

మరణించారు. మరో 100 మందికిపైగా గాయపడ్డారు. శనివారం సాయంత్రం 5.46 గంటలకు ఈ దుర్ఘటన జరిగింది. రైలుకు మొత్తం 23 బోగీలు ఉంటే వాటిలో ఏకంగా 14 బోగీలు పట్టాలు తప్పాయి. కొన్ని బోగీలు అయితే ఒకదానిపైకి మరొకటి ఎక్కాయి. పట్టాలు ఊళ్లోంచి వెళుతుండడంతో ఒక బోగీ అయితే సమీపంలోని ఇంట్లోకి దూసుకుపోయింది. మృతుల్లో ఏ రాష్ట్రానికి చెందిన వారు ఎంతమందనే వివరాలు ఇంకా వెల్లడి కాలేదు. ఘటన విషయం తెలిసిన వెంటనే ఎన్డీఆర్ఎఫ్, పీఏసీ తదితర భద్రతా దళాలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నాయి. సహాయ పునరావాస కార్యక్రమాలను ముమ్మరం చేశాయి. బోగీలను వేరు చేసి క్షతగాత్రులను వెన్వెంటనే ముజఫర్‌నగర్ ఆస్పత్రికి తరలించాయి. బోగీల్లో చిక్కుకున్న ప్రయాణికులందరినీ సురక్షితంగా బయటకు తీసుకొచ్చి, సమీపంలోని ఆరు ఆస్పత్రుల్లో చేర్పించామని ఈ దుర్ఘటనను పర్యవేక్షిస్తున్న యూపీ మంత్రి సంజీవ్ బల్యాన్ చెప్పారు. బోగీల్లో ఇంకా మృతదేహాలు ఉన్నాయని, మృతుల సంఖ్య ఇంకా పెరగవచ్చని తెలిపారు. అయితే, మంత్రి వ్యాఖ్యలను స్థానికులు కొట్టిపారేస్తున్నారు. బోగీల్లో పదుల సంఖ్యలో ప్రయాణికులు ఇంకా చిక్కుకుని ఉన్నారని వారు వివరిస్తున్నారు. సహాయ పునరావాస కార్యక్రమాల్లో స్థానికులు చురుగ్గా పాల్పంచుకున్నారు. చీకటి పడడంతో సహాయ కార్యక్రమాలకు అంతరాయం ఏర్పడింది. కాగా, రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రైల్వే శాఖ, యూపీ ప్రభుత్వం అన్ని రకాల సహాయ కార్యక్రమాలను పర్యవేక్షిస్తాయని ట్విటర్లో పేర్కొన్నారు. రైల్వే మంత్రి సురేశ్ ప్రభు స్వయంగా పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఘటనపై వెంటనే దర్యాప్తునకు ఆదేశించారు. రైల్వే నిర్లక్ష్యం ఉందని తేలితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. యూపీ ప్రభుత్వం, రైల్వే శాఖ సమన్వయంతో సహాయ పునరావాస కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయని చెప్పారు. దుర్ఘటన విషయం తెలిసిన వెంటనే ఇద్దరు మంత్రులను యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఘటనా స్థలికి పంపారు. బాధితులకు పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఆదేశించారు. కాగా, ఒడిసా రాష్ట్రానికి చెందిన మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ నష్ట పరిహారం ప్రకటించారు. క్షతగాత్రులకు రూ.50 వేల చొప్పున ఇస్తామని చెప్పారు. అలాగే, మృతుల కుటుంబాలకు రూ.3.5 లక్షల చొప్పున; తీవ్రంగా గాయపడిన వారికి రూ.50 వేలు; క్షతగాత్రులకు రూ.25 వేల చొప్పున నష్ట పరిహారాన్ని రైల్వే మంత్రి సురేశ్ ప్రభు ప్రకటించారు. కాగా, ఈ దుర్ఘటన రైల్వే వైఫల్యమని ఆర్జేడీ అధినేత లాలు ప్రసాద్ యాదవ్ మండిపడ్డారు. రైల్వే మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మోదీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ మూడేళ్లలో 27 ప్రమాదాలు జరిగాయని, వాటిలో 259 మంది చనిపోయారని, 899 మంది గాయపడ్డారని కాంగ్రెస్ అధికార ప్రతినిధి రణదీప్ సూర్జేవాలా మండిపడ్డారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ కూడా ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.





పట్టాలు తప్పి ఊరిలోకి చొచ్చుకొచ్చిన ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్

ఉగ్రవాద కోణం ఉందా!?

ఉత్కళ్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పిన విషయం తెలిసిన వెంటనే ఉత్తరప్రదేశ్ ఉగ్రవాద నిరోధక బృందం (ఏటీఎస్) కూడా హుటాహుటిన ఘటనా స్థలానికి తరలి వెళ్లింది. ఉగ్రవాద కోణంలో దర్యాప్తు చేస్తోంది.





కల్వకుర్తి ఆయకట్టు పెంచడమే ద్రోహమా?

- ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ఆయకట్టును లక్షా ఇరవై వేల ఎకరాలకు పెరిగేందుకు కృషి చేసిన పాలమూరు జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, టీఆర్ఎస్ నేతలు ద్రోహులెలా అవుతారని టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రశ్నించారు. టీఆర్ఎస్ఎల్పీలో ఎమ్మెల్యేలు బాలరాజు, చిట్టెం రాంమోహన్‌రెడ్డితో కలిసి శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కల్వకుర్తి ప్రాంత అభివృద్ధికి వంశీచందర్‌రెడ్డి చేసిందని శూన్యమని చెప్పారు. రాజకీయంగా ఉనికి కోల్పోతామనే మంత్రి జూపల్లిపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని వంశీచందర్‌రెడ్డిపై మండిపడ్డారు.

మద్య నిషేధం కోసం ఉద్యమం: లక్ష్మణ్

- త్వరలో బీజేపీలో భారీ చేరికలు: దత్తాత్రేయ

హైదరాబాద్/నిజామాబాద్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): మద్యనిషేధం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కె. లక్ష్మణ్ ప్రకటించారు. ఖైరతాబాద్‌లోని ఇంజనీర్స్ ఇనిస్టిట్యూట్‌లో 'తెలంగాణలో మద్యం అమ్మకాలు' అంశంపై శనివారం జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. బిహార్‌లో మద్య నిషేధం సాధ్యమైనపుడు తెలంగాణలో ఎందుకు సాధ్యం కాదని ప్రశ్నించారు. కాగా, నిజామాబాద్‌లో శనివారం నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో కేంద్ర కార్మిక శాఖ మంత్రి దత్తాత్రేయ సెప్టెంబరు 10, 11, 12 తేదీల్లో అమిత్‌షా పర్యటన సందర్భంగా బీజేపీలో భారీ చేరికలు ఉంటాయని తెలిపారు.

ఉద్యోగాల భర్తీ ఒట్టిమాటే: తమ్మినేని

- సీసీఎల్ఏను నియమించండి: చాడ

హైదరాబాద్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): యువతకు ఉద్యోగాల కల్పనపై సీఎం కేసీఆర్ పంద్రాగస్టు నాడు చేసిన ప్రకటన తప్పుల తడకగా ఉందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. నిరుద్యోగ యువతను మభ్యపెట్టడం మానుకోవాలని శనివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. కాగా, రెవెన్యూ శాఖలో అత్యంత కీలకమైన భూ పరిపాన ప్రధాన కమిషనర్ (సీసీఎల్ఏ) పోస్టును భర్తీ చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆయన సీఎం కేసీఆర్‌కు లేఖ రాశారు.

భూసర్వేతోనూ ఒరిగేదేం లేదు: జీవన్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): స్టేట్ లెవెల్ బ్యాంకర్స్ కాన్ఫరెన్స్‌కి రాని ఏకైక సీఎం కేసీఆర్ అని సీఎల్పీ ఉపనేత జీవన్‌రెడ్డి అన్నారు. సీఎం ఆ సమావేశానికి వస్తే బ్యాంకర్లు కొంత మెరుగ్గా పనిచేసే అవకాశం ఉంటుందన్నారు. శనివారం అసెంబ్లీ మీడియా హాల్‌లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. మండలానికి ఒక్క సర్వేయర్ కూడా దిక్కులేని పరిస్థితి రాష్ట్రంలో ఉందన్నారు. సమగ్ర కుటుంబ సర్వే పేరుతో హంగామా చేసిన ప్రభుత్వం.. జనాన్ని పరిగెత్తించడం తప్ప సాధించిందేం లేదన్నారు. ఇప్పుడు సమగ్ర భూసర్వే ద్వారా కూడా ఒరిగేదేం లేదన్నారు. కేవలం కాలయాపన చేసేందుకే ఈ సర్వేని ప్రభుత్వం చేపట్టిందని విమర్శించారు.

మహిళల హెల్ప్‌లైన్ కోసం 181

అన్ని వేళలా సహాయం అందించేలా ఏర్పాటు... రాష్ట్రంలో ఏ మహిళా కన్నీరు పెట్టకూడదు

- మహిళల అభివృద్ధి గురించే సీఎం ఆలోచన
- వారి సంక్షేమమే ఆయన లక్ష్యం: తుమ్మల
- మహిళా హెల్ప్‌లైన్‌ను ప్రారంభించిన మంత్రి

హైదరాబాద్ ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): సీఎం కేసీఆర్ ఎప్పుడూ మహిళల అభివృద్ధి, సంక్షేమం గురించే ఆలోచిస్తుంటారని మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మహిళల రక్షణ, భద్రత కోసమే ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. రాష్ట్రంలో ఏ మహిళా కన్నీరు పెట్టకూడదనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ద్వారా మహిళల కోసం ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ 181ను మంత్రి తుమ్మల శనివారం సచివాలయంలో ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ హెల్ప్‌లైన్‌ను పెద్ద ఎత్తున ప్రచారంలోకి తీసుకురావాలని, ప్రతి మహిళ నోట్లో హెల్ప్‌లైన్ నెంబర్ నానేలా చూసే బాధ్యతను అధికారులు తీసుకోవాలని సూచించారు. పబ్లిక్, ప్రైవేటు ప్రదేశాల్లో, కుటుంబంలో, సమాజంలో, పని ప్రదేశాల్లో వేధింపులకు, హింసకు గురవుతున్న మహిళలకు సహాయం అందించే విధంగా మహిళా హెల్ప్‌లైన్ 181 పని చేస్తుందని తెలిపారు. ఈవ్ టీజర్ల నుంచి మహిళలకు రక్షణ కల్పించేందుకు షీ టీమ్‌లను ఏర్పాటుచేసి విజయవంతం కావడంతో మహిళల భద్రత కోసం ఈ హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రంలోని ఏ మారుమూల ప్రాంతం నుంచైనా, ఏ నెట్‌వర్క్ ఫోన్ నుంచైనా మహిళలు సహాయం కోసం 181కు ఫోన్ చేయవచ్చునన్నారు. శారీరక, లైంగిక, మానసిక, ఆర్థిక హింసలకు గురయిన మహిళలకు ఈ హెల్ప్‌లైన్ ద్వారా 24 గంటలు, 365 రోజులు సహాయ సహకారాలు అందించనున్నట్లు తుమ్మల తెలిపారు. అవసరాన్ని బట్టి సఖీ సెంటర్లు, వైద్య, అంబులెన్స్, పోలీసుల సేవలను నేరుగా అందించనున్నట్లు పేర్కొన్నారు. అత్యవసర సేవల నిర్వహణలో జాతీయ స్థాయిలో అత్యంత నైపుణ్యం, అనుభవం కలిగిన జీవీకే- ఈఎమ్ఆర్ఐ సంస్థ సాంకేతిక సహకారంతో రాష్ట్రంలో ఈ మహిళా హెల్ప్‌లైన్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ హెల్ప్‌లైన్ కోసం కేంద్ర ప్రభుత్వం కాల్ సెంటర్ ఏర్పాటుకు రూ.17.50 లక్షలు, నిర్వహణకు రూ.68.16 లక్షలు కేటాయించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి, మహిళా కార్పొరేషన్ చైర్‌పర్సన్ గుండు సుధారాణి, మహిళ, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి జగదీశ్వర్, డైరక్టర్ విజయేందిర బోయి, హైదరాబాద్ జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.



సచివాలయంలో మహిళా హెల్ప్‌లైన్‌పై పోస్టరు ఆవిష్కరిస్తున్న మంత్రి తుమ్మల



జలసౌధలో నీటిపారుదల శాఖపై సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న మంత్రి హరీశ్

న్యాయ చిక్కులు తొలగించండి

- సాగు నీటి ప్రాజెక్టులపై కౌంటర్ వేయండి
- కోర్టుల్లో వాదనలు బలంగా సాగాలి
- అన్ని కేసుల్లో ప్రభుత్వమే గెలవాలి: హరీశ్
- ప్రభుత్వ లాయర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లతో సమీక్ష

హైదరాబాద్/పెద్దశంకరంపేట, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): కోర్టు కేసులు ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉండడంతో ప్రభుత్వ ఖజానాపై తీవ్ర భారం పడుతోందని, నిర్ణీత కాల వ్యవధిలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేయలేకపోతే రైతులకు న్యాయం చేయలేమని సాగునీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం నాడిక్కడ ప్రభుత్వ న్యాయవాదులు, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రాజెక్టుల నిర్మాణానికి కోర్టు కేసులు అడ్డంకి కాకూడదన్నారు. ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసేందుకు న్యాయపరమైన చిక్కులను త్వరగా పరిష్కరించాలన్నారు. గట్టిగా వాదించి అన్ని కేసుల్లో ప్రభుత్వమే గెలిచేలా చేయాలన్నారు. ఆయా ప్రాజెక్టులపై ఉన్న కేసులకు సంబంధించి కౌంటర్ అఫిడవిట్లను సకాలంలో దాఖలు చేయకపోవడం, సమర్థంగా వాదించకపోవడం వల్లే కోర్టు తీర్పులు, ఉత్తర్వులు కొన్ని సందర్భాల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా వస్తున్నాయన్నారు. సాగునీటి ప్రాజెక్టుల ప్రాముఖ్యం, రైతాంగ ప్రయోజనాలు, వ్యవసాయ రంగ సంక్షోభ నివారణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి కోర్టులో బలంగా వాదించాలన్నారు. జిల్లా కోర్టుల్లో వాదించేందుకు అవసరమైతే హైదరాబాద్, ఢిల్లీ నుంచి సీనియర్ న్యాయవాదులు, నిష్ణాతులను రప్పించాలన్నారు. రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు నివారించడానికి సీఎం కేసీఆర్ దీర్ఘకాలిక వ్యూహాలతో సాగునీటి ప్రాజెక్టులకు రూపకల్పన చేశారని, అందుకు అనుగుణంగా సాగునీటి పారుదల, రెవెన్యూ, న్యాయ శాఖలు, ఇతర ప్రభుత్వ సంస్థలు సమన్వయంతో పనిచేయాలని హరీశ్‌రావు కోరారు. దేవాదుల, ఏఎంఆర్‌పీ, కల్వకుర్తి తదితర ప్రాజెక్టులకు సంబంధించి 10, 20 ఎకరాల భూసేకరణ సమస్యలు కూడా కోర్టుల్లో దశాబ్దాలుగా ఉన్నాయని, దీంతో వేలాది ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించలేని పరిస్థితి నెలకొందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్టులను అడ్డుకునేందుకు కొందరు వ్యక్తులు, కొన్ని శక్తులు గ్రీన్ ట్రైబ్యునల్‌లో, హైకోర్టులో తప్పుడు కేసులు వేస్తున్నారని, వీటిని సమర్థంగా ఎదుర్కోవాలని, ప్రజాప్రయోజనాల గురించి బలంగా వాదించాలని న్యాయవాదుల బృందానికి సూచించారు. కొన్ని సందర్భాల్లో ప్రాజెక్టు నిర్మాణ వ్యయం కన్నా భూనిర్వాసితుల పరిహారం చెల్లింపులు అసాధారణంగా ఉన్నాయని, మిడ్‌మానేరు ప్రాజెక్టు వ్యయం రూ.400 కోట్లు కాగా, పరిహారం చెల్లింపుల కోసం రూ.1400 కోట్లు ఇవ్వాల్సి వస్తోందన్నారు. కోర్టులు కొన్ని కేసుల్లో స్టే ఇవ్వడంతో ప్రాజెక్టులు, కాలువల నిర్మాణ పనులు పెండింగ్‌లో పడుతున్నాయని, స్టేను త్వరగా వెకేట్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలు, ప్రాజెక్టుల వారీగా భూసేకరణ, ఇతర అంశాలపై కోర్టుల్లో ఉన్న కేసుల జాబితాను సిద్ధం చేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇరిగేషన్, రెవెన్యూ, ప్రభుత్వ ప్లీడర్ల మధ్య సమన్వయ లోపంతో కేసుల పరిష్కారంలో జాప్యం జరుగుతోందని కొందరు జిల్లా జీపీలు మంత్రి దృష్టికి తెచ్చారు. సమన్వయ లోపం లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు మంత్రి సూచించారు. కోర్టు కేసుల చిక్కుముడుల పరిష్కారానికి ఇరిగేషన్ శాఖలో ఓ లీగల్ విభాగాన్ని ప్రత్యేకంగా నెలకొల్పామని హరీశ్‌రావు గుర్తు చేశారు. అధికారులంతా కలిసి ఓ వాట్సాప్ గ్రూపును ఏర్పాటు చేసుకుని, సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవాలని మంత్రి సూచించారు.

పెండింగ్ ప్రాజెక్టులకు ప్రాధాన్యత

పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి హరీశ్‌రావు మెదక్ జిల్లా పెద్దశంకరంపేటలో అన్నారు. 21 అడుగుల పంచముఖి ఆంజనేయ స్వామి విగ్రహాన్ని శనివారం ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని జిల్లాలను సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా, రైతులకు సాగు నీరు అందించడమే ధ్యేయంగా తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉండగా ఒక్క ప్రాజెక్టునూ పూర్తి చేయలేక పోయిందని, తాము వేగంగా పూర్తి చేస్తున్నామన్నారు.

నగరంలో వైమానిక విశ్వవిద్యాలయం

న్యూకాన్ ఏరోస్పేస్ ప్లాంట్ ప్రారంభిస్తూ కేటీఆర్



విమానం విడి భాగాల తయారీ గురించి తెలుసుకుంటున్న మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే తదితరులు

- బయ్యారం స్టీల్‌ప్లాంట్ కోసం కేంద్రంపై ఒత్తిడి

హైదరాబాద్/సరూర్‌నగర్, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో వైమానిక విశ్వవిద్యాలయం ఏర్పాటు కోసం లండన్‌కు చెందిన క్రేన్‌ఫీల్డ్ యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చుకున్నామని పరిశ్రమలు, ఐటీ శాఖమంత్రి కేటీఆర్ తెలిపారు. శనివారం నాదర్‌గుల్‌లో న్యూకాన్ ఏరోస్పేస్ ప్లాంట్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ.. ఇప్పటికే ఆదిబట్ల, శంషాబాద్‌ప్రాంతాల్లో రెండు ఏరోస్పేస్ పార్కులు అభివృద్ధి అయ్యాయని, మూడో పార్కును త్వరలోనే ఏర్పాటు చేస్తామన్నారు. హైదరాబాద్‌ను రక్షణ-వైమానిక రంగాల హబ్‌గా మార్చడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. నగరంలో త్వరలో రక్షణ ఉత్పత్తుల ప్రదర్శన నిర్వహిస్తామన్నారు. రెండేళ్లలో4100కు పైగా పరిశ్రమలకు అనుమతులిచ్చామని, 10 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చాయని, 2.10 లక్షల మందికి ప్రత్యక్ష ఉపాధి లభించిందన్నారు. హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. పరిశ్రమలు పెట్టడానికి ముందుకొచ్చేవారికి సహకరిస్తామన్నారు. కేంద్ర రక్షణ శాఖ మాజీ మంత్రి పల్లం రాజు మాట్లాడుతూ.. రక్షణ రంగ ఉత్పత్తులకు తెలంగాణ కేంద్రంగా మారిందని, దీనిని మరింతగా ప్రోత్సహించాలన్నారు. ప్రపంచ స్థాయి ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయటంలో తెలంగాణ ప్రభుత్వం, భాగస్వాములు ఎంతగానో తోడ్పాటు అందించారని న్యూకాన్ చైర్మన్, ఏండీ హేమంత్ జలాన్ అన్నారు. కాగా, బయ్యారంలో స్టీల్‌ప్లాంట్ ఏర్పాటునకు వెంటనే చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ కోరారు. శనివారం ఆయన కేంద్ర గనుల శాఖ కార్యదర్శి అరుణ్‌కుమార్‌తో సమావేశమై రాష్ట్రంలో పలు పెండింగ్ అంశాలను చర్చించారు. విభజన చట్టంలో పేర్కొన్న అంశాలను నెరవేర్చడంలో పూర్తి స్థాయిలో సఫలం కాలేదన్నారు. స్టీల్‌ప్లాంట్ కోసం రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని, వెంటనే కార్యాచరణను ప్రారంభించాలని కోరారు.

బీడీలపై జీఎస్టీ తగ్గింపునకు కేంద్రంపై ఒత్తిడి

జీఎస్టీ పన్నుపోటు బీడీ పరిశ్రమ ఉనికినే ప్రశ్నార్థకంగా చేసేలా ఉందని మంత్రికి బీడీ పరిశ్రమల యజమానులు విన్నవించగా పన్నురేటు తగ్గించాలని కేంద్రానికి సీఎం కేసీఆర్ లేఖ రాశారని కేటీఆర్ తెలిపారు. జీఎస్టీ సమావేశంలోనూ మరోసారి కేంద్రంపై ఒత్తిడి తెస్తామన్నారు.

బీ ఫార్మసీలో 100% సీట్లు భర్తీ

- ఈ నెల 24 వరకు ఫీజు చెల్లింపు గడువు

హైదరాబాద్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): బీ ఫార్మసీ కోర్సులో దాదాపు 100 శాతం సీట్లు భర్తీ అయ్యాయి. కన్వీనర్ కోటాలో 7839 సీట్లకు 7829 సీట్లు భర్తీ అయ్యాయని కౌన్సెలింగ్ క్యాంపు అధికారి బి.శ్రీనివాస్ ప్రకటించారు. 127 కాలేజీలకు 125 కాలేజీల్లో వంద శాతం సీట్లు భర్తీ అయినట్లు తెలిపారు. ఈనెల 24వ తేదీ వరకు ఫీజు చెల్లించి 26వ తేదీలోగా కాలేజీల్లో ప్రవేశాలు పొందాలని పేర్కొన్నారు.

సిరిసిల్లలో నర్సింగ్ కళాశాల

హైదరాబాద్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం సిరిసిల్లలో నర్సింగ్ డిగ్రీ కళాశాల ఏర్పాటు కానుంది. 2018-19 విద్యా సంవత్సరం నుంచి వంద సీట్లతో కళాశాల ప్రారంభిస్తారు. కళాశాల స్థాపనకు రూ.36.45 కోట్లు వ్యయమవుతుందని అంచనా వేశారు. నిరభ్యంతర ధ్రువీకరణ పత్రం జారీ చేస్తూ వైద్య, ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ తివారీ శనివారం ఉత్తర్వులు ఇచ్చారు.

బీసీల ట్యూషన్ ఫీజు రీయింబర్స్ విడుదల

బీసీ, ఈబీసీ విద్యార్థుల ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద రూ.150.79 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. రెండో విడత నిధులుగా రూ.112.99 కోట్లు బీసీ, రూ.37.20 కోట్లు ఈబీసీల విద్యార్థుల ట్యూషన్ ఫీజుకు కేటాయించారు. మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లకు రూ.6.01 కోట్లు, స్టడీసర్కిల్‌కు రూ.2.10 కోట్లు విడుదల చేస్తూ బీసీ సంక్షేమశాఖ ప్రధానకార్యదర్శి అశోక్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

వర్గీకరణ అధికారం రాష్ట్రాలకివ్వాలి: పిడమర్తి

ఎస్సీ వర్గీకరణ అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకే ఇవ్వాలని ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ పిడమర్తి రవి కేంద్రాన్ని డిమాండ్ చేశారు. చదువుకున్న నాయకత్వం ద్వారానే ఎస్సీ వర్గీకరణ సాధ్యమవుతుందని వ్యాఖ్యానించారు. శనివారం తెలంగాణ భవన్‌లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. సీజన్‌కో పార్టీ, పూటకో నేత ముందు మాదిగల మనోభావాలను మందకృష్ణమాదిగ తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు.

సీవీ ఆనంద్‌ను కలిసిన టీజీవోఏ నాయకులు

తెలంగాణ పౌరసరఫరాల శాఖలో అసిస్టెంట్ సివిల్ సప్లయ్ ఆఫీసర్స్(ఏసీఎస్‌వో)ను డిప్యూటీ సివిల్ సప్లయ్ ఆఫీసర్స్ (డీసీఎస్‌వో)గా అప్‌గ్రేడ్ చేయాలని టీజీవోఏ నాయకులు ఆ శాఖ కమిషనర్ సీవీ ఆనంద్‌కు విజ్ఞప్తి చేశారు. శనివారం అసోసియేషన్ అధ్యక్షుడు ఎంబీ కృష్ణాయాదవ్ ఆధ్వర్యంలో బృందం కమిషనర్‌ను కలిసింది.

23న భూముల సర్వేపై సమావేశం

హైదరాబాద్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): ప్రగతి భవన్‌లో సమగ్ర భూ సర్వేపై ఈ నెల 20న జరగాల్సిన విస్తృతస్థాయి సమావేశం 23వ తేదీకి వాయిదాపడింది. సీఎం కేసీఆర్ ఆరోగ్యం సరిగ్గా లేకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేసినట్లు సీఎంవో వర్గాలు తెలిపాయి.సర్వే సందర్భంగా చేయాల్సిన పనులకు సంబంధించి కలెక్టర్లు, సీనియర్ రెవెన్యూ అధికారులతో కూడిన బృందం అధ్యయనం చేసింది.

కేసీఆర్‌కు వ్యవసాయ పురస్కారం

(మొదటిపేజీ తరువాయి)

ఫ్యాలెస్‌లో జరిగే అంతర్జాతీయ వ్యవసాయ నాయకత్వ సదస్సులో కేసీఆర్‌కు అవార్డును అందజేస్తారు. వ్యవసాయ రంగంలో విద్యుత్ వెతలు తీర్చడం, కొత్త సాగునీటి ప్రాజెక్టులకు రూపకల్పన చేయడం, రైతులకు ఏకరాకు రూ.8 వేల చొప్పున వచ్చే ఏడాది నుంచి ఇవ్వనున్నట్లు ప్రకటించడం వంటి చర్యలు, పథకాలతో అవార్డుకు ఎంపిక చేశామని మండలి పేర్కొంది. వ్యవసాయాన్ని లాభసాటి చేయడానికి క్రాప్ కాలనీలు పెంచడం, 30 లక్షల మందికి పైగా రైతులకు రూ.17 వేల కోట్ల మేర రుణమాఫీ చేయడం వంటి చర్యలను సీఎం చేపట్టారు. తెలంగాణలో 45 వేల చెరువుల పునరుద్ధరణకు 'మిషన్ కాకతీయ' పేరుతో శ్రీకారం చుట్టారు. వ్యవసాయ రంగానికి 9 గంటల పాటు నిరాఘాటంగా విద్యుత్ సరఫరాకు చర్యలు చేపట్టారు. ప్రయోగాత్మకంగా మూడు పూర్వపు పాత జిల్లాలు మెదక్, కరీంనగర్, నల్గొండలలో 24 గంటల విద్యుత్ సరఫరాకు శ్రీకారం చుట్టారు. వచ్చే ఏడాది నుంచి రైతులకు ఎకరానికి రూ.4 వేల చొప్పున ఏడాదికి రూ.8 వేలు అందిస్తామని ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాల్లో వ్యవసాయ రంగానికి అగ్రస్థానం కల్పించడమే ఈ అవార్డు ఎంపికకు ప్రామాణికంగా పని చేసినట్లు తెలుస్తోంది. 2008 నుంచి మండలి అవార్డులను ప్రదానం చేస్తోంది. 2008లో ఎంఎస్ స్వామినాథన్, 2009లో బలరాం జక్కర్, 2010లో శరద్‌పవార్, 2011లో పీకే ధుమాల్, 2012లో ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి రమణ్‌సింగ్, 2013లో పంజాబ్ సీఎం ఎస్‌హెచ్ ప్రకాశ్‌సింగ్ బాదల్, 2014లో యూపీ సీఎం అఖిలేశ్ యాదవ్, 2015లో మధ్యప్రదేశ్ సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్, 2016లో రతన్ టాటా అందుకున్నారు.

ప్రాజెక్టుల నిర్మాణం అభినందనీయం

వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు కృషికి గుర్తింపుగా ప్రతిష్ఠాత్మక అగ్రికల్చర్ లీడర్‌షిప్-2017 అవార్డు ప్రకటించడంపై గవర్నర్ నరసింహన్ హర్షం వ్యక్తం చేశారు. కీలక పురస్కారం రాష్ట్రానికి దక్కడం శుభపరిణామమని కేసీఆర్‌కు అభినందనలు తెలిపారు. కోటి ఎకరాల సాగును స్థిరీకరించడానికి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టడం, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడానికి తీసుకుంటున్న చర్యలను ప్రశంసించారు. కేసీఆర్‌కు అవార్డు దక్కడాన్ని భూమిపుత్రుడికి పురస్కారంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభివర్ణించారు. కేసీఆర్ నాయకత్వంలో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక విధానాలు, పథకాల అమలుకు ఈ అవార్డు నిదర్శనమని అన్నారు. ఈ అవార్డుకు కేసీఆర్ పేరును ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ ఆధ్వర్యంలోని కమిటీ ప్రతిపాదించడం గర్వకారణమని చెప్పారు. ఉత్తర, దక్షిణ తెలంగాణను సస్యశ్యామలం చేసే క్రమంలో కాళేశ్వరం, పాలమూరు, సీతారామ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం శ్రమిస్తోందన్నారు. వచ్చే ఏడాది నుంచి ఎకరాకు రూ.8 వేలు ఇస్తామని, ఈ రబీ నుంచి 24 గంటలు కరెంటు సరఫరా చేస్తామని చెప్పారు.

'ఆరుబయట అవస్థ'కు చెక్

రామన్నపేట ప్రైమరీ స్కూల్ విద్యార్థినులకు తీరనున్న కష్టాలు... త్వరలో పక్కా భవనం



మహబూబాబాద్ రామన్నపేట ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన కలెక్టర్ ప్రీతిమీనా

- స్కూల్ రోడ్డు కోసం 9లక్షలు మంజూరు
- కలెక్టర్ ప్రీతిమీనా ఆదేశం

మహబూబాబాద్, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): ఆ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థినులకు ఇక 'ఆరుబయట' బాధలు తప్పనున్నాయి. త్వరలో టాయిలెట్ వసతి సహా చక్కని తరగతి గదులతో కూడిన పాఠశాల భవనం వారి కోసం సిద్ధం కానుంది. 'భయం భయంగా ఆరుబయటకు' శీర్షికన ఆంధ్రజ్యోతిలో శనివారం ప్రచురితమైన ఫొటో కథనంపై మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ ప్రీతిమీనా స్పందించారు. జిల్లా యంత్రాంగంతో కలిసి శనివారం జిల్లా కేంద్రం రామన్నపేట కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆమె సందర్శించారు. 17 ఏళ్లుగా పక్కాభవనం లేకుండా అద్దెభవనంలోనే స్కూల్‌ను నిర్వహిస్తుండటంపై మండిపడ్డారు. అన్ని సౌకర్యాలతో త్వరలోనే సొంత భవనం నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలిచ్చారు. ప్రస్తుత అద్దె భవనాన్ని తక్షణమే ఖాళీ చేయించి, తాత్కాలికంగా.. అక్కడికి కొద్దిదూరంలోనే మూడు గదులు, టాయిలెట్లు కలిగి ఉన్న ఒక ఆర్‌సీసీ భవనంలో సోమవారం నుంచి తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే రామన్నపేట కాలనీ నుంచి బడి వరకు 200 మీటర్ల మేర రోడ్డు వేయడానికి రూ.9 లక్షలు కేటాయించాలని ఇన్‌చార్జి మునిసిపల్ కమిషనర్, ఆర్డీవో భాస్కర్‌రావుకు చెప్పారు. మహబూబాబాద్ ధర్మన్న కాలనీలోని కస్తూర్బా గురుకుల పాఠశాల విద్యార్థుల అవస్థలనూ కలెక్టర్ ప్రీతిమీనా తెలుసుకున్నారు. చెరువు శిఖం భూమిలో చుట్టూ నీరు చేరి నడిచేందుకు వీలు లేకుండా ఉన్న పాఠశాల వద్దకు ఆమె చేరుకున్నారు. తాత్కాలికంగా స్టోన్‌క్రష్ వేయించి విద్యార్థులకు అనువుగా మార్గాన్ని సుగమం చేయాలన్నారు. కాగా రామన్నపేట కాలనీ సర్కారు బడిని సందర్శించిన ఎమ్మెల్యే శంకర్‌నాయక్.. కాలనీలో రోడ్ల అభివృద్ధికి తన నిధుల నుంచి రూ.5 లక్షలు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు.

జడ్పీ ఖాళీ!

(మొదటిపేజీ తరువాయి)

నిధుల్లేవు. ఆదాయం లేదు. కేంద్ర నిధులు నిలిచిపోయాయి. ఖజానా ఖాళీ అయింది. "జడ్పీలకు ఎన్నికైన ప్రజా ప్రతినిధులు మండల స్థాయిలో పనులు చేసే పరిస్థితి లేదు. చివరకు, జడ్పీ చైర్మన్లు కూడా జిల్లాల్లో తిరగలేని పరిస్థితి ఏర్పడింది. ఎక్కడికైనా వెళితే, అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతుండడం.. మంజూరు చేసే పరిస్థితి లేకపోవడంతో అసలు వెళ్లడమే మానుకున్నారు. గ్రామాల్లోకి వెళితే కనీసం రూ.10 వేల విలువజేసే పనికి కూడా నిధులు ఇస్తామని ధైర్యంగా చెప్పలేని పరిస్థితి" అంటూ నిజామాబాద్ జడ్పీ చైర్మన్ దఫేదార్ రాజు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లా పరిషత్తుల దైన్యమిది. జడ్పీ సమావేశాలు కూడా నిర్వహించలేని పరిస్థితి జిల్లాలో ఉందని, మూడు నెలలకోసారి ఈ సమావేశాలు నిర్వహించకపోతే జడ్పీ పాలక వర్గం రద్దవుతుందనే నిబంధన లేకపోతే ఈ సమావేశాలను కూడా నిర్వహించరని, జడ్పీలపై రాష్ట్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపుతోందని మహబూబ్‌నగర్ జిల్లా బీజేపీ జడ్పీటీసీల ఫ్లోర్ లీడర్ కండె హరిప్రసాద్ విమర్శించారు. పంచాయతీరాజ్ సంస్థల్లో గ్రామ పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లుగా ఉన్న మూడు వ్యవస్థలపైనా ప్రభుత్వానిది నిర్లక్ష్య ధోరణే అన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. క్షేత్ర స్థాయిలో ప్రజల బాగోగులు చూసుకోవాల్సిన తాము ముఖం చాటేయాల్సిన పరిస్థితి తలెత్తుతోందని వాపోతున్నారు. ఉపాధి హామీ పథకం కింద గతంలో జడ్పీలకు 20 శాతం నిధులను కూడా ఎమ్మెల్యేల సిఫారసు మేరకే ఇస్తున్నారు.

ప్రజలకు దూరంగా...

గతంలో జడ్పీటీసీగా ఎన్నికైన వారు ఏటా వచ్చే బీఆర్‌జీఎఫ్, ఆర్థిక సంఘం, సీనరేజ్ నిధులతో సంవత్సరానికి కనీసం ఆయా మండలాల్లో 50 లక్షలకుపైగా పనులు చేసేవారు. వాటికి తోడు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు ఇచ్చే ఫండ్‌ల ద్వారా మరిన్ని పనులు చేసేవారు. తద్వారా, ప్రజలకు చేరువయ్యేవారు. ఇప్పుడు రాష్ట్రంలోని ఏ జిల్లాలోనూ ఈ పరిస్థితి లేదు. ఊళ్లకు వెళితే నిధులు అడుగుతారని పర్యటనలే మానుకున్నారు. స్టాంప్ డ్యూటీ, జనరల్ ఫండ్ నిధులు కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదాహరణకు, నిజామాబాద్ జడ్పీకి సీనరేజ్ కింద గతంలో ఏటా 5 నుంచి 7 కోట్ల వరకు వచ్చేది. స్టాంప్ డ్యూటీ కింద సంవత్సరానికి 80 లక్షల వరకూ జడ్పీ ఖాతాలో జమయ్యేది. వివిధ ఆర్థిక సంఘాల నుంచి 5 నుంచి 10 కోట్లు వచ్చేవి. బీఆర్‌జీఎఫ్ కింద 20 నుంచి 30 కోట్ల వరకు వివిధ అభివృద్ధి పనుల కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చేవి. ఇవన్నీ ఒకేసారి ఆగిపోవడంతో జడ్పీ పరిధిలో ఏ పని చేయలేని పరిస్థితుల్లో ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఉన్నారు. నిధులు లేకుండా పాలన ఏమిటంటూ ఇటీవల ఖమ్మం జడ్పీ సమావేశంలో సభ్యులు నిలదీస్తే.. గ్రామాల్లో తిరగలేకపోతున్నామంటూ రంగారెడ్డి జడ్పీలో సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లాకు పదేళ్లలో సుమారు రూ.540 కోట్లకుపైగా సీనరేజ్ నిధులు అందాల్సి ఉంది. వీటిని స్థానిక సంస్థలకు ఇవ్వాలని కోరుతూ పలు మార్లు జడ్పీ సమావేశంలో తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపారు. అయినా అతీగతీ లేదు. ఈ నిధులపై ఇటీవల రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ కన్వీనర్ చింపుల సత్యనారాయణరెడ్డి హైకోర్టును ఆశ్రయించగా, నిధులు విడుదల చేయాలని కోర్టు ఆదేశించింది. అయినా ఎలాంటి కదలిక లేదు.

ఉత్సవ విగ్రహాలు అయ్యాం

పంచాయతీరాజ్ సంస్థల ప్రజా ప్రతినిధులమైన తాము ఉత్సవ విగ్రహాలు అయ్యా[illegible]ని ఎంపీటీసీల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మన్నగారి మనోహర్‌రెడ్డి, సర్పంచ్‌ల ఐక్య వేదిక అధ్యక్షుడు ఆందోల్ కృష్ణ, సర్పంచ్‌ల సంఘం నేత పి.మల్లేశ్ తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వపరంగా సహకారం లేక, పంచాయతీరాజ్ సంస్థలకు సొంత ఆదాయం పెద్దగా లేకపోవడంతో క్షేత్ర స్థాయిలో ప్రజల కనీస అవసరాలు తీర్చలేక, ముఖం చాటేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.

మన రాష్ట్రం వచ్చినా... అదే అన్యాయం: చింపుల

సమైక్య రాష్ట్రంలో పంచాయతీరాజ్ సంస్థలు అన్యాయానికి, వివక్షకు గురయ్యాయని తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు చింపుల సత్యనారాయణరెడ్డి విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో మేలు జరుగుతుందని భావించినా.. అదే వివక్ష, అన్యాయం కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మండల, జిల్లా పరిషత్‌లకు కనీసం నిర్వహణ నిధులు కూడా ఉండడం లేదన్నారు. ఎన్నికల సమయంలోనూ, అధికారంలోకి వచ్చిన తదుపరి ఇచ్చిన హామీలు ఏవీ కూడా అమలు కాలేదన్నారు. పంచాయతీరాజ్ సంస్థలపై ఎమ్మెల్యేల పెత్తనం కనబడుతోందన్నారు. స్థానిక సంస్థల సమస్యలను పరిష్కరించాలని విన్నవించేందుకు వెళ్లాలన్నా ప్రభుత్వ పెద్దల అపాయింట్‌మెంట్ లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. "ఇప్పటి వరకూ ప్రభుత్వం నుంచి సహకారం అందుతుందని భావించాం. అయినా స్పందన లేదు. అందుకే పోరు బాట పట్టాలని నిర్ణయించాం. త్వరలో చలో ప్రగతి భవన్ పేరిట కార్యక్రమాన్ని చేపడుతున్నాం" అని తెలిపారు.

ప్రొ కబడ్డీలో నేటి మ్యాచ్‌లు

STAR SPORTS 2	పాట్నా X పుణెరి రాత్రి 8.గం
maa movies	యోధా X జైపూర్ రాత్రి 9.గం

ఇంగ్లండ్ X వెస్టిండీస్
తొలి టెస్ట్ (డే/ నైట్)
నాలుగో రోజు
సా.6.30 నుంచి
STAR SPORTS SELECT 2



సానియా, బోపన్న జోడీలు అవుట్

కొలంబో: సిన్సినాటి మాస్టర్స్ టోర్నీ డబుల్స్ విభాగంలో భారత్ కథ ముగిసింది. సానియా మీర్జా తన పార్ట్‌నర్ షువాయ్ పెంగ్‌తో సెమీస్‌లో ఓడగా.. రోహన్ బోపన్న-ఇవాన్ డోడిగ్ జోడీ మూడో రౌండ్‌లోనే ఇంటిదారి పట్టింది. మహిళల డబుల్స్ సెమీస్ పోరులో నాలుగో సీడ్ సానియా-పెంగ్ (చైనా) జోడీ 4-6, 6-7 (6)తో వరుస సెట్లలో సు వీ హీ (చైనీస్ తైపీ)-మోనికా నికెలెస్క్యూ (రుమేనియా) ద్వయం చేతిలో పరాజయం పాలైంది. గంటా 33 నిమిషాల పోరులో సానియా జోడీ ప్రత్యర్థి ద్వయానికి గట్టి పోటీ ఇచ్చింది.

ఆనంద్‌కు తొమ్మిదో స్థానం

● బ్లిట్జ్‌లోనూ నిరాశపర్చిన విషీ

సెయింట్ లూయిస్ (అమెరికా): పేలవ ఫామ్‌ను కొనసాగించిన భారత చెస్ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్.. సెయింట్ లూయిస్ ర్యాపిడ్ అండ్ బ్లిట్జ్ టోర్నీలో తొమ్మిదో స్థానంతో తీవ్రంగా నిరాశపరిచాడు. టోర్నీ చివరి రోజు బ్లిట్జ్ రెండో అంచెలో 9 గేమ్‌ల నుంచి 3.5 పాయింట్లు మాత్రమే సాధించాడు. దీంతో ర్యాపిడ్, బ్లిట్జ్ నుంచి ఆనంద్ మొత్తం 14 పాయింట్లతో చివరి నుంచి రెండో స్థానంలో నిలిచాడు. కాగా, లివోన్ అరోనియన్ (ఆర్మేనియా) 24.5 పాయింట్లతో టైటిల్ నెగ్గగా.. రష్యా గ్రాండ్ మాస్టర్ సెర్గీ కర్జాకిన్ 21.5 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచాడు. కాగా రీ ఎంట్రీ ఇచ్చిన కాస్పరోవ్ (16) ఎనిమిదో స్థానం సాధించాడు.

హారికకు మరో డ్రా

అబుదాబి: భారత గ్రాండ్ మాస్టర్ ద్రోణవల్లి హారిక.. అబుదాబి అంతర్జాతీయ చెస్ ఫెస్టివల్లో మరో గేమ్‌ను డ్రా చేసుకుంది. ఐదో రౌండ్‌లో సహచర క్రీడాకారిణి, ఇంటర్నేషనల్ మాస్టర్ ఇషా కర్వాడేతో హారిక పాయింట్ పంచుకుంది. తెల్లపావులతో ఆడిన హారిక 16 ఎత్తుల అనంతరం కర్వాడేతో డ్రాకు అంగీకరించింది. దీంతో మొత్తం ఐదు రౌండ్ల నుంచి హారిక 3 పాయింట్లు సాధించింది.

దక్షిణాఫ్రికా-ఎ 258/5

పోచఫ్‌స్ట్రూమ్ (దక్షిణాఫ్రికా): స్పిన్నర్లు షాబాజ్ నదీమ్ (2/101), కృష్ణప్ప గౌతమ్ (2/67) రాణించడంతో దక్షిణాఫ్రికా-ఎ జట్టుతో శనివారం ప్రారంభమైన అనధికార రెండో టెస్ట్ తొలిరోజు చివరి సెషన్‌లో భారత్-ఎ పైచేయి సాధించింది. దాంతో తొలిరోజు ఆట ఆఖరుకు దక్షిణాఫ్రికా-ఎ మొదటి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లకు 258 రన్స్ చేసింది. స్టీఫెన్ కుక్ (98), కెప్టెన్ మక్రామ్ (74) తొలి వికెట్‌కు 167 పరుగులు జోడించారు.

ఓటమి దిశగా విండీస్

బర్మింగ్‌హామ్: ఇంగ్లండ్‌తో ఇక్కడ జరుగుతున్న మొదటి టెస్ట్ (డే/నైట్)లో వెస్టిండీస్ ఓటమి దిశగా పయనిస్తోంది. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ 514/8 భారీ స్కోరుకు జవాబుగా మొదటి ఇన్నింగ్స్‌లో 168 పరుగులకు కుప్పకూలిన వెస్టిండీస్ ఫాలోఆన్‌లో పడింది. ఫాలోఆన్‌లో శనివారం, మూడోరోజు కడపటి వార్తలు అందేసరికి రెండో ఇన్నింగ్స్‌లో మూడు వికెట్ల నష్టానికి 73 రన్స్‌తో ఉంది. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 44/1తో మూడోరోజు తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన వెస్టిండీస్ మరో 124 పరుగులు జోడించి ఆలౌటైంది. బ్లాక్‌వుడ్ (79 నాటౌట్) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఇంగ్లండ్ బౌలర్లలో ఆండర్సన్ మూడు, బ్రాడ్, రొలాండ్ జోన్స్ చెరో రెండేసి వికెట్లు సాధించారు.

శ్రీధర్‌కు మరోసారి బోర్డు నోటీసు !

న్యూఢిల్లీ: పరస్పర విరుద్ధ ప్రయోజనాల అంశంపై బోర్డు క్రికెట్ ఆపరేషన్స్ జీఎం ఎంవీ శ్రీధర్‌కు మరోసారి నోటీసు జారీ చేయాలని బీసీసీఐ భావిస్తోంది. హెచ్‌సీఏ అనుబంధ క్లబ్బులు ఆరింటిలో శ్రీధర్‌కు సంబంధం ఉండడంపై ఈ నోటీసు జారీ చేయనుందని సమాచారం.

ఎదురుందా..!

● నేడు శ్రీలంకతో భారత్ తొలి వన్డే ● ఫేవరెట్‌గా టీమిండియా
● వరల్డ్‌కప్ లక్ష్యంగా అడుగులు ● తీవ్ర ఒత్తిడిలో లంకేయులు

సరిగ్గా తొమ్మిదేళ్ల కిందట ఇదే దంబుల్లా స్టేడియంలో.. ఇదే లంకపై విరాట్ కోహ్లీ అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు..! నాడు అతను 12 పరుగులే చేసినా.. ఇంతింతై వటుడింతై అన్నట్టుగా తిరుగులేని ఆటగాడిగా ఎదిగాడు..! కెప్టెన్సీ చేతబట్టి వరుసగా ఎనిమిది టెస్టు సిరీస్‌లు గెలిపించి అజేయ నాయకుడయ్యాడు..! వరల్డ్ నెంబర్‌వన్ బ్యాట్స్‌మన్‌గా.. అత్యుత్తమ సారథిగా ఇప్పుడు అదే వేదికపై జట్టును నడిపించబోతున్నాడు! అతని నాయకత్వంలో టీమిండియా కూడా జెట్ స్పీడులో దూసుకెళ్తోంది..! టెస్టు సిరీస్ క్లీన్‌స్వీప్ చేసిన జోరులో వన్డేల్లోనూ లంకను కొట్టేందుకు రెడీ అంటోంది..! మరోవైపు టెస్టుల్లో అవమానకర రీతిలో ఓడిన శ్రీలంక పరిస్థితి వన్డేల్లో మరింత ఘోరం..! జింబాబ్వే చేతిలోనూ ఓడిన ఆ జట్టు ఇప్పుడు వరల్డ్‌కప్‌నకు నేరుగా అర్హత సాధించాలంటే భారత్‌పై రెండు మ్యాచ్‌లు నెగ్గాల్సిన స్థితిలో నిలిచింది..! మరి.. జీవన్మరణ సమస్య ఎదుర్కొంటోన్న ఆ జట్టు.. అజేయ భారత్‌కు ఏ మాత్రం పోటీ ఇస్తుందో..!


కోహ్లీ


ప్రాక్టీస్‌లో రాహుల్, ధవన్

దంబుల్లా: టెస్టుల్లో తిరుగులేని ప్రదర్శన చేసిన టీమిండియా వన్డే సమరానికి సిద్ధమైంది. కొంతకాలంగా పేలవ ప్రదర్శనలతో ఆత్మవిశ్వాసం సన్నగిల్లిన శ్రీలంకతో ఐదు వన్డేల సిరీస్‌లో భాగంగా ఆదివారం జరిగే తొలి, డే/నైట్ మ్యాచ్‌లో ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. ఈ సిరీస్ ద్వారా 2019 వరల్డ్‌కప్‌లో పాల్గొనే భారత జట్టును తయారు చేసుకునే పనులు మొదలు పెట్టనుంది. మూడు టెస్టుల సిరీస్‌ను 3-0తో క్లీన్‌స్వీప్ చేసిన కోహ్లీసేన అదే ఉత్సాహంతో వన్డేల్లోనూ బరిలోకి దిగుతోంది. మరోవైపు టెస్టు సిరీస్ ఓటమితో ఆత్మవిశ్వాసం కోల్పోయిన ఆతిథ్య లంక వన్డేల్లోనైనా భారత్‌కు గట్టి పోటీ ఇవ్వాలని పట్టుదలగా ఉంది.

లోకేశ్ నాలుగులో..: భారత్ దీన్ని కేవలం ద్వైపాక్షిక సిరీస్‌గానే పరిగణించడం లేదు. రెండేళ్ల తర్వాత ఇంగ్లండ్ వేదికగా జరిగే వరల్డ్‌కప్ కోసం సన్నాహకంగా భావిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ సిరీస్ నుంచే జట్టు కూర్పులో ప్రధాన మార్పులు జరగనున్నాయి. టెస్టు ఓపెనర్ లోకేశ్ రాహుల్ సిరీస్ మొత్తం నాలుగో నెంబర్‌లో ఆడించే ఆలోచనలో మేనేజ్‌మెంట్ ఉంది. రోహిత్, ధవన్ రూపంలో కుదురుకున్న ఓపెనర్లు ఉండడంతో.. బెంచ్‌కు పరిమితం చేయకూడదన్న ఉద్దేశంతోనే రాహుల్‌ను నాలుగో స్థానంలో ఆడించాలని నిర్ణయించింది. ధవన్, రోహిత్ ఓపెనర్లుగా కొనసాగుతారన్న విషయం స్పష్టం అవుతోంది. అదే సమయంలో మనీష్ పాండే, కేదార్ జాదవ్ కూడా అందుబాటులో ఉండడంతో రహానెను థర్డ్-చాయిస్ ఓపెనర్‌గా అందుబాటులో ఉంచనున్నారు. ధోనీ ఐదో నెంబర్‌లో స్థిరపడ్డాడు. కుర్రాళ్లతో గట్టి పోటీ ఉన్న నేపథ్యంలో వచ్చే వరల్డ్‌కప్ వరకూ ఆడాలంటే మహీ తన మార్కు ఆటతో సత్తా చాటాల్సిందే. హార్దిక్ పాండ్యా ఆల్‌రౌండర్‌గా ఏడో నెంబర్‌లో బరిలోకి దిగనున్నాడు. మనీష్ పాండే, కేదార్ జాదవ్ ఆరో స్థానం కోసం పోటీపడుతున్నారు. జాదవ్ గత రెండు సిరీస్‌ల్లో నిరాశ పరిచినందున మనీష్‌కే మొగ్గుంది. ఇక, భువనేశ్వర్ కుమార్, జస్‌ప్రీత్ బుమ్రా పేస్ విభాగాన్ని నడిపించనున్నారు. కుల్దీప్ యాదవ్.. కెప్టెన్ ప్రధాన చాయిస్‌గా ఇప్పటికే తనను తాను నిరూపించుకున్నాడు. అతనితో పాటు అక్షర్ పటేల్, యుజ్వేంద్ర చాహల్‌లో ఒకరు రెండో స్పిన్నర్‌గా తుది జట్టులో ఉంటారు.

పిచ్/వాతావరణం

దంబుల్లా పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలిస్తుంది. చివరగా ఇక్కడ జరిగిన రెండు వన్డేల్లోనూ 300 పైచిలుకు స్కోర్లు నమోదయ్యాయి. ఆరంభంలో సీమర్లకు కూడా సహకారం లభిస్తుంది. డే/నైట్ మ్యాచ్ కాబట్టి టాస్ కీలకపాత్ర పోషించనుంది. ఆదివారం సాయంత్రం కొద్దిపాటి వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెబుతోంది. రోజంతా ఆకాశం మేఘావృతం అయి ఉంటుంది. అయితే, మ్యాచ్ రద్దయ్యేంత ప్రమాదం ఉండకపోవచ్చు.

సోనీ సిక్స్,
సోనీ టెన్-3,
డీడీ నేషనల్‌లో
మ. 2.30 నుంచి

లంకకు చావోరేవో..: టెస్టుల్లో తేలిపోయిన శ్రీలంకకు వన్డే సిరీస్ జీవన్మరణ పోరాటంగా చెప్పొచ్చు. వచ్చే వరల్డ్‌కప్‌నకు నేరుగా అర్హత సాధించాలంటే ఆతిథ్య జట్టు ఈ సిరీస్‌లో కనీసం రెండు వన్డేలైనా గెలవాల్సిందే. సెప్టెంబర్ 30 నాటికి ఐసీసీ ర్యాంకింగ్స్‌లో టాప్-8లో ఉన్న జట్లు ప్రపంచకప్‌నకు నేరుగా అర్హత సాధిస్తాయి. భారత్‌పై రెండు మ్యాచ్‌లు గెలిస్తే ర్యాంకింగ్స్‌లో లంక 90 పాయింట్లకు చేరుకుంటుంది. అప్పుడు ఐర్లాండ్, ఇంగ్లండ్‌లతో ఆడే ఆరు వన్డేలు నెగ్గినా కూడా వెస్టిండీస్ (78 నుంచి 88 పాయింట్లు) సెప్టెంబర్ 30లోపు లంకను దాటలేదు. కానీ, ప్రస్తుత పరిస్థితుల్లో భారత్‌ను రెండుసార్లు ఓడించడం లంకకు సులభం కాదు. పైగా, ఆతిథ్య జట్టు 2-3తో జింబాబ్వే చేతిలో ఓడిపోయి ఘోర అవమానాన్ని మూటగట్టుకుంది. ఆ ఓటమి పర్యవసానంగా ఏంజెలో మాథ్యూస్ కెప్టెన్సీ నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. కొత్త సారథి ఉపుల్ తరంగకు అతి పెద్ద సవాల్ ముందున్నది. పైగా, ప్రస్తుత జట్టుకు అనుభవం కూడా తక్కువే. అయితే, ఇదే జట్టు.. చివరగా చాంపియన్స్ ట్రోఫీలో భారత్‌ను ఓడించడం అతనికి సానుకూలాంశం.

జట్లు (అంచనా)

భారత్: రోహిత్, ధవన్, కోహ్లీ, రాహుల్/రహానె, ధోనీ (కీపర్), మనీష్/కేదార్, హార్దిక్, కుల్దీప్, అక్షర్/చాహల్, భువనేశ్వర్, బుమ్రా.

శ్రీలంక: డిక్‌వెలా (వికెట్‌కీపర్), గుణతిలక, కుశాల్ మెండిస్, తరంగ (కెప్టెన్), మాథ్యూస్, కపుగెదర, హసరంగ, తిసార పెరీర, అకిల దనంజయ, మలింగ, చమీర.

'ద్రోణాచార్యుడి'పై కోత

● సత్యనారాయణ పేరు తొలగించిన మినిస్ట్రీ ● ఖేల్‌రత్న, అర్జున జాబితా యథాతథం

న్యూఢిల్లీ: పారా స్పోర్ట్స్ కోచ్ సత్యనారాయణకు చివరి నిమిషంలో నిరాశ ఎదురైంది. ద్రోణాచార్య అవార్డులకు ఎంపిక చేసిన జాబితా నుంచి క్రీడా మంత్రిత్వశాఖ అతడి పేరును తొలగించింది. అయితే ఖేల్‌రత్న, అర్జున అవార్డుల సిఫారసుల జాబితాలో ఎటువంటి మార్పులూ చేయలేదు. అంటే చివరి నిమిషంలో దరఖాస్తు చేసిన టెన్నిస్ ప్లేయర్ రోహన్ బోపన్న, వెయిట్ లిఫ్టర్ సంజితా చానులకు ఈ ఏడాది అర్జున అవార్డు అందుకునే అవకాశం లేదు. సత్యనారాయణపై పరువు నష్టం కేసు కోర్టులో ఉన్నందున అతడి పేరును జాబితా నుంచి తొలగించామని స్పోర్ట్స్ మినిస్ట్రీకి చెందిన అధికారి చెప్పాడు. క్రిమినల్ కేసు నుంచి బయటపడితేనే అతడి పేరు పరిశీలనకు వస్తుందన్నాడు. రియో పారాలింపిక్స్‌లో స్వర్ణం సాధించిన మరియప్పన్ తంగవేలు కోచ్ సత్యనారాయణ. కాగా, కొందరు అసూయాపరులు తనకు వ్యతిరేకంగా ప్రచారం చేశారని ఈ నెల 13న మినిస్ట్రీకి రాసిన లేఖలో సత్యనారాయణ పేర్కొన్నాడు. తనపై వచ్చిన ఆరోపణలను అసత్యమని నిరూపించడానికి ఒక అవకాశం ఇవ్వాలని కోరాడు. కేంద్ర క్రీడా మంత్రి విజయ్ గోయల్ ఫైల్‌పై సంతకం చేసిన వెంటనే.. అవార్డుల జాబితాలో ఉన్న వారికి ఈ-మెయిల్స్ ద్వారా సమాచారం అందించామని ఓ అధికారి తెలిపాడు. రిటైర్డ్ జస్టిస్ సీకే ఠక్కర్ నేతృత్వంలో కమిటీ 17 మంది ఆటగాళ్ల పేర్లను అర్జునకు.. పారా అథ్లెట్ దేవేంద్ర జఝారియా, హాకీ ప్లేయర్ సర్దార్ సింగ్‌ను ప్రతిష్ఠాత్మక ఖేల్‌రత్నకు సిఫారసు చేసింది. ఆలస్యంగా వచ్చిన మరికొందరి పేర్లను జాబితాలో చేర్చే అధికారం మంత్రికి ఉన్నా.. కమిటీ సిఫారసులను గోయల్ ఫైనల్ చేశారు. అయితే రోహన్ బోపన్న నామినేషన్‌పై భారీగా చర్చ జరిగినా.. ఆసియా క్రీడల్లో ఆడకపోవడం అతడికి ప్రతికూలంగా మారింది. కాగా.. బోపన్నను పక్కనబెట్టి.. సాకేత్ మైనేనిని అర్జునకు సిఫారసు చేయడంతో రేగుతున్న వివాదంపై సాయ్ డీజీ ఇంజేటి శ్రీనివాస్ స్పందించాడు. బోపన్నతో పోల్చితే సాకేత్ సాధించింది తక్కువేం కాదన్నాడు. ఆసియా క్రీడల్లో మైనేని స్వర్ణం, రజతం సాధించి దేశ ప్రతిష్ఠను పెంచాడని చెప్పాడు. బోపన్న కూడా గొప్ప విజయాలు సాధించాడని.. కానీ అవార్డు ఎంపికకు ఓ పద్ధతి ఉందని శ్రీనివాస్ తెలిపాడు.

షాక్‌కు గురయ్యా.. ద్రోణాచార్య జాబితా నుంచి తన పేరు తప్పించినట్టు తెలుసుకుని షాక్‌కు గురయ్యానని పారా స్పోర్ట్స్ కోచ్ సత్యనారాయణ చెప్పాడు. తప్పుడు కారణాలతో తనకు 'ద్రోణాచార్య' రాకుండా అడ్డుకున్నారని ఆరోపించాడు. పరువు నష్టం కేసులో తనపై చార్జ్‌షీట్ దాఖలు కాలేదని, ఢిల్లీ కోర్టులో కేసు పెండింగ్‌లో ఉందని తెలిపాడు. కొందరు అసూయతోనే తనపై ఆరోపణలు చేశారని అన్నాడు. 'పారా ఒలింపిక్ కమిటీ నుంచి బయటకు పంపాననే పగతో ఒకడు నాపై పరువు నష్టం కేసు వేశాడు. ఇందులో కేవలం సమన్లు మాత్రమే జారీ చేశారు. చార్జ్‌షీట్ కూడా దాఖలు కాలేదు. వీటిని సాకుగా చూపి ద్రోణాచార్య అవార్డును అడ్డుకోవడం నాకైతే సరైనది కాదనిపిస్తోంద'ని సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశాడు.


సత్యనారాయణ

చట్ట వ్యతిరేకంగా హెచ్‌సీఏ

● కార్యవర్గం ఎన్నికే లోధా సిఫారసులకు విరుద్ధం
● మొయినుద్దౌలా కప్ జట్ల ఎంపిక లోపభూయిష్టం
● హెచ్‌సీఏపై మండిపడ్డ అజరుద్దీన్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడా ప్రతినిధి): హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) చట్టవ్యతిరేకంగా పనిచేస్తోందని టీమిండియా మాజీ కెప్టెన్ మహమ్మద్ అజరుద్దీన్ ఆరోపించాడు. లోధా సిఫారసులను వ్యతిరేకంగా ఎన్నికైన నూతన కార్యవర్గం నిబంధనలను తుంగలో తొక్కుతోందని తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించాడు. మొయినుద్దౌలా గోల్డ్ కప్‌నకు రెండు జట్ల ఎంపికల్లో అవకతవకలు జరిగాయని శనివారం విలేకరుల సమావేశంలో ఆరోపించాడు. ప్రతిభ ఉన్న ఆటగాళ్లకు హెచ్‌సీఏ అన్యాయం చేసిందన్నాడు. రెండు, మూడు రోజుల లీగ్‌ల్లో మూడుకుపైగా సెంచరీలు, ఐదేసి వికెట్ల ప్రదర్శనలు చేసిన క్రికెటర్లలో ఒక్కరికీ స్థానం దక్కలేదన్నాడు. భారత అండర్-19 ఆటగాడు భగత్ వర్మకు కూడా తొలుత మొండిచేయి చూపారని, దీనిపై ఒత్తిడి రావడంతో చివరి నిమిషంలో 16వ ప్లేయర్‌గా ఎంపిక చేశారని పేర్కొన్నాడు. గత రంజీ సీజన్‌లో ఆడిన హిమాలయ్ అగర్వాల్ వంటి వారిని పట్టించుకోలేదన్నాడు.



అజరుద్దీన్

టైటాన్స్ గెలిచిందోచ్..!


రాహుల్ రైడింగ్

37-32తో ముంబాపై విజయం

లఖ్‌నవ్: ప్రొ కబడ్డీ లీగ్‌లో తెలుగు టైటాన్స్ ఎట్టకేలకు గెలుపు తలుపు తట్టింది. వరుసగా ఎనిమిది గేముల తర్వాత టైటాన్స్ విజయం సాధించింది. శనివారం జరిగిన ఇంటర్ జోనల్ మ్యాచ్‌లో యు ముంబాపై 37-32తో గెలుపొందింది. గత కొన్ని మ్యాచ్‌ల్లో విఫలమైన కెప్టెన్ రాహుల్ చౌదరి ముంబైపై చెలరేగి పోయాడు. 20 రైడర్లలో 13 పాయింట్లతో జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. మరోవైపు డిఫెన్స్‌లో రాణించిన సోంబీర్ 8 టాకిల్ పాయింట్లు సాధించడం విశేషం. ముంబాను టైటాన్స్ రెండుసార్లు ఆలౌటైంది. తొలి 10 నిమిషాలు ముగిసేసరికి 12-7తో ముందంజ వేసిన టైటాన్స్.. ఫస్టాఫ్ ముగిసే సరికి 19-15తో పైచేయి సాధించింది. సెకండాఫ్‌లో ముంబా గట్టిపోటీ ఇచ్చింది. షబ్బీర్ బాపు సూపర్ రైడ్‌తో ముంబై 25-27తో మ్యాచ్‌లోకి వచ్చింది. తర్వాత రైడింగ్ వెళ్లిన రాహుల్‌ను పట్టేయడంతో 27-27తో స్కోరు సమమైంది. చివరి మూడు నిమిషాల్లో ముంబా రెండోసారి ఆలౌట్ కావడంతో 37-31తో ఆధిక్యంలోకి దూసుకెళ్లిన టైటాన్స్ మ్యాచ్‌ను నెగ్గింది. మరో మ్యాచ్‌లో హరియాణా స్టీలర్స్ 36-29తో యూపీ యోధాపై నెగ్గింది. స్టీలర్స్ తరపున రైడింగ్‌లో వికాస్ కండోలా, డిఫెన్స్‌లో సురేంద్ర నాడా రాణించారు.


కెనడా వేదికగా ఆగస్టు 4 నుంచి 12 వరకూ జరిగిన ప్రపంచ మరుగుజ్జు క్రీడల్లో భారత ఆటగాళ్లు 14 స్వర్ణాలు సహా మొత్తం 36 మెడల్స్ సాధించి పతకాల పట్టికలో ఆరో స్థానంలో నిలిచారు. స్వదేశం చేరుకున్న సందర్భంగా బెంగళూరులో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తాము సాధించిన పతకాలను చూపిస్తున్న భారత ఆటగాళ్లు

దులీప్ ట్రోఫీకి మంగళం !

న్యూఢిల్లీ: ఐదున్నర దశాబ్దాలకుపైగా దేశవాళీ క్రికెట్‌తో పెనవేసుకుపోయిన దులీప్ ట్రోఫీ టోర్నీకి బీసీసీఐ మంగళం పాడింది. ఈ మేరకు ఈ సీజన్ దేశవాళీ పోటీల తుది ముసాయిదాలో దులీప్ ట్రోఫీకి చోటు కల్పించలేదు. తుది ముసాయిదాకు బోర్డు తాత్కాలిక కార్యదర్శి అమితాబ్ చౌదరి ఆమోద ముద్ర వేసినట్టు తెలుస్తోంది. కొత్త కాలెండర్ ప్రకారం అక్టోబరు 6న రంజీ ట్రోఫీతో మొదలయ్యే ఈ సీజన్ మార్చి 18, 2018న దేవధర్ ట్రోఫీ వన్డే టోర్నీతో ముగియనుంది. ఈ రెండు టోర్నీల నడుమ గరిష్ఠంగా రెండు వారాల సమయం ఉండనుంది. కాగా గత ఏడాది మాదిరే గులాబీ బంతితో దులీప్ ట్రోఫీ జరుగుతుందని కొద్దిరోజుల కిందటే అమితాబ్ చౌదరి పేర్కొనడం గమనార్హం. కానీ.. ఈ ఏడాది దులీప్ ట్రోఫీని దేశవాళీ పోటీలనుంచి బోర్డు తప్పించింది.




మోదీ అంటే అభిమానమే..

- అమిత్‌షానే నియంత
- బెంగాల్ సీఎం మమత వ్యాఖ్య

కోల్‌కతా, ఆగస్టు 19: నిన్నటి దాకా మోదీపై నిప్పులు చెరుగుతూ ప్రతిపక్షాల సమైక్య శిబిరానికి ఏకైక ఆశాకిరణంగా ఉన్న ఫైర్‌బ్రాండ్ మమతా బెనర్జీ ఉన్నట్టుండి మాట మార్చేశారు! ఏమైందో ఏమో.. మోదీని ప్రశంసిస్తూ మాట్లాడారు. మోదీతో తనకు ఎటువంటి సమస్యా లేదు గానీ.. ఇబ్బందంతా ఆయన సన్నిహితుడైన అమిత్‌షాతో, దేశంలో ప్రస్తుతం నెలకొన్న నియంతృత్వం తరహా వాతావరణంతోనేనంటూ తన వాగ్బాణాలను బీజేపీ జాతీయాధ్యక్షుడిపైకి సంధించారు. "అందరూ తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ఎవరైనా ఏదైనా అనగానే కేంద్రం ఈడీని, సీబీఐని, ఆదాయపన్ను శాఖను వారి ఇళ్లమీదకు వదుల్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రతిపక్షాలు ఎలా బలోపేతమవుతాయి? దేశంలో సూపర్ డిక్టేటర్ షిప్ (మహా నియంతృత్వం) కొనసాగుతోంది. ఒక పార్టీ అధ్యక్షుడు మంత్రులతో సమావేశం ఎలా నిర్వహిస్తారు? మన ప్రధాని ఎవరు? మోదీనా.. అమిత్ షానా?" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. "నాకు మోదీ అంటే అభిమానమే. కానీ, అమిత్ షా అంటే మాత్రం లేదు" అని మమత పేర్కొన్నారు. ఏదేమైనా 2019నాటికి విపక్షాలన్నీ ఏకమవుతాయని.. మరో ఆర్నెల్లలో దీనిపై స్పష్టత వస్తుందన్నారు. బిహార్‌లో మహాకూటమి నుంచి నితీశ్ వైదొలగడంపై ప్రశ్నించగా.. "మీరు ఒక్క నితీశ్ గురించి ఆలోచిస్తున్నారు. నేను 100 మంది శరద్‌యాదవ్‌లు, 100 మంది లాలూ ప్రసాద్‌లు, 100 మంది అఖిలేశ్‌ల గురించి ఆలోచిస్తున్నా" అన్నారు. ఇప్పటికే పీకల్లోతు కష్టాల్లో ఉన్న విపక్షాలను మమత వ్యాఖ్యలు అయోమయంలోకి నెట్టేశాయి. బెంగాల్‌కు కేంద్రం నుంచి ఆర్థిక సహాయం అవసరమవడమే మోదీకి అనుకూలంగా ఆమె మాట్లాడడానికి కారణమై ఉండొచ్చని భావిస్తున్నారు. కాగా, మోదీని పొగిడినందు కు మమతకు షా కృతజ్ఞతలు తెలిపారు.

కనీసం 50 ఏళ్లు మనదే పవర్


- 5, 10 ఏళ్ల కోసం అధికారంలోకి రాలేదు
- మిషన్ 350+ కాదు.. అంతకుమించి లక్ష్యం
- చౌహాన్ నాయకత్వంలోనే ఎంపీ ఎన్నికలకు..
- బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా వెల్లడి



భోపాల్, ఆగస్టు 19: ఎవరైనా అధికారంలోకి వస్తే ఐదేళ్లు అధికారంలో ఉండాలనుకుంటారు. కుదిరితే పదేళ్లు.. 15 ఏళ్లు.. 20-30 ఏళ్లు అధికారంలో ఉంటామనే వాళ్లూ ఉంటారు!! కానీ.. బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా టార్గెట్ ఎంతో తెలుసా? ఏకంగా యాభై ఏళ్లు అధికారంలో ఉండడం!! అంతే కాదు.. 2019 ఎన్నికల్లో లక్ష్యం 350+ సీట్ల సాధన కాదు.. అంతకు మించి సాధించాలట!! మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జరిగిన పార్టీ నేతల సమావేశంలో ఆయన ఈ విషయాన్ని విస్పష్టంగా తేల్చిచెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు 'అర్ధ శతాబ్ది అధికార' లక్ష్యాన్ని నిర్దేశించారు. "అయిదు లేదా పదేళ్ల కోసం మనం అధికారంలోకి రాలేదు. కనీసం 50 సంవత్సరాలు ఉండాలి. 40-50 ఏళ్లలో అధికారం ద్వారా దేశంలో పెద్ద మార్పులు తీసుకురావాలనే దృఢ విశ్వాసంతో ముందుకు సాగాలి" అని పేర్కొన్నారు. అంతేకాదు.. పార్టీకి 'మిషన్ 350+' వంటిదేమీ లేదని, రానున్న లోక్‌సభ ఎన్నికల్లో అంతకుమించి ముందుకు వెళ్లాలని భావిస్తున్నట్లు వెల్లడించారు. పార్టీని దేశంలోని అన్ని ప్రాంతాలకూ తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. "ఇవాళ 330 ఎంపీలతో కేంద్రంలో మెజారిటీ ప్రభుత్వం ఉంది. వివిధ రాష్ట్రాల్లో పార్టీకి 1,387 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. పార్టీ ఆధిక్యం కనిపిస్తున్నా.. సాధించాల్సింది ఇంకా ఉందని అంకితభావమున్న కార్యకర్తలు భావిస్తున్నారు" అని షా పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా నాయకుల కృషి, అంకితభావంతో పార్టీ అధికారంలోకి వచ్చిందనే విషయాన్ని మరువరాదని హితవు పలికారు. పార్టీ నిర్మాణం, పటిష్టత కోసం ఎందరో యోధులు జీవితాలను త్యాగం చేయడం వల్లే 10 నుంచి 12 కోట్ల సభ్యులున్న పార్టీగా ఎదిగిందని అన్నారు. దేశంలో మన జెండా ఎగరని ప్రాంతమంటూ ఉండకూడదని చెప్పారు. గత మూడేళ్లలో మోదీకి ఆదరణ ఎంతో పెరిగిందని అన్నారు. అలాగే ఊహాగానాలకు తెరదించుతూ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నాయకత్వంలోనే వచ్చే ఏడాది జరగనున్న మధ్యప్రదేశ్ ఎన్నికలకు వెళతామని షా స్పష్టం చేశారు. బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ సారథ్యంలోని జేడీ (యూ) ఎన్‌డీఏలో చేరడాన్ని స్వాగతించారు. ఇది అభివృద్ధిలో కొత్త యుగమని అభివర్ణించారు. 110 రోజుల దేశవ్యాప్త పర్యటనలో భాగంగా తొలుత భోపాల్ వచ్చిన షా రాష్ట్ర కీలక నాయకులు, కార్యవర్గ సభ్యులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా పార్టీ అధ్యక్షులను ఉద్దేశించి మాట్లాడిన షా, వివిధ కార్యక్రమాల్లోనూ పాల్గొన్నారు.

పిల్లలకు ప్రేమతో నేర్పండి..
ద్వేషంతో కాదు

- తల్లిదండ్రులకు కోహ్లి, ధావన్, ఊతప్ప సూచన



వైరల్ అయిన వీడియోలో దెబ్బలు తింటున్న చిన్నారి

న్యూఢిల్లీ, ఆగస్టు 19: "పిల్లలూ దేవుడూ చల్లనివారే.. కల్లకపటమెరుగని కరుణామయులే" ..అంటాంగానీ, సరిగ్గా చదవకపోతే చెంపలు వాయించే తల్లిదండ్రులే ఎక్కువ మనదేశంలో. గత రెండు రోజులుగా వాట్సప్‌లో అలాంటి వీడియో ఒకటి విస్తృతంగా షేర్ అవుతున్న నేపథ్యంలో క్రికెటర్లు విరాట్‌కోహ్లీ, శిఖర్ ధావన్, రాబిన్ ఊతప్ప దానిపై స్పందించారు. ఒకటి నుంచి ఐదు దాకా లెక్కపెట్టలేక టీచర్ చేతుల్లో దెబ్బలు తింటున్న చిన్నారి వీడియోను పోస్ట్ చేసి.. పిల్లల విషయంలో కఠినంగా ఉండొద్దని, ఓపిక వహించాలని తల్లిదండ్రులకు సూచించారు. కోహ్లీ ఈ వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసి.. పిల్లల్ని ఇలా భయపెడితే అస్సలు నేర్చుకోరని, ఆ చిన్నారికి ఏదో నేర్పించాలన్న అహాన్ని చల్లార్చుకొనే క్రమంలో దయాగుణాన్ని మర్చిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఊతప్ప కూడా ఈ వీడియోను షేర్ చేసి పిల్లల్ని ఇలా పెంచకూడదని ఆగ్రహం వెలిబుచ్చాడు. ఇక.. పిల్లలతో ఎల్లప్పుడూ ఓపికగా వ్యవహరించాలని, అందరూ ఒకే వేగంతో నేర్చుకోలేరని.. అలా నేర్చుకోలేని వారిని కొట్టవద్దని, తక్కువ చేసి చూడొద్దని ధావన్ ట్వీట్ చేశాడు. ఆ వీడియోలోని చిన్నారి ఎప్పటికైనా ఒక శక్తిమంతమైన మహిళగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశాడు. చిన్నపిల్ల మీద ఇంత ధాష్టీకం చూపుతున్న ఆ మహిళ అందరికన్నా బలహీనురాలని విమర్శించాడు.

తెలంగాణ యుద్ధ తంత్రం సిద్ధం!

- సమయం కోసం వేచి చూస్తున్న బీజేపీ
- అధికారమే పరమావధిగా బిగ్ గేమ్ ప్లాన్
- ఆంధ్రాలో 'దంగల్ మే దౌడో ' వ్యూహం

న్యూఢిల్లీ, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): "తెలంగాణలో 2019లో జరిగే అసెంబ్లీ ఎన్నికలే నిజమైన ఎన్నికలు.. టీఆర్ఎస్‌ను ఓడించడం పెద్ద విషయం కాదు.. తెలంగాణలో మా పార్టీ యుద్ధ తంత్రం ఎప్పుడో ఖరారైంది.. రాబోయే ఎన్నికల్లో మా పార్టీదే అధికారం.. అధికారమే పరమావధిగా పావులు కదుపుతున్నాం.." అని బీజేపీ సీనియర్ నేత ఒకరు అన్నారు. తెలంగాణ తెచ్చినందుకు గత ఎన్నికల్లో కేసీఆర్‌కు పట్టం కట్టారే తప్ప ఆయనపై నిజమైన ప్రేమ తో కాదని, ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన జనతా పార్టీకి ఆ తరువాత పట్టిన గతే టీఆర్ఎస్‌కు పడుతుందని సదరు నేత వ్యాఖ్యానించారు. తెలంగాణలో 400 ఏళ్ల నిజాం పాలన, రజాకార్ల వ్యతిరేకత అంశాన్ని రెచ్చగొట్టి సెక్యులరిజాన్ని జోడిస్తే హిందువుల ఓట్ల పునరేకీరణ సాధ్యమేనని బీజేపీ నేతలు గట్టిగా నమ్ముతున్నారు. సెప్టెంబర్ 17ను విమోచన దినోత్సవంగా జరపాలన్న దానిపై టీఆర్ఎస్‌ను ఇరకాటంలో పెట్టడం కోసం కేంద్ర హోంశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హైదరాబాద్‌కు పంపడం దగ్గర్నుంచి ఎన్నికల ఆటను బీజేపీ ప్రారంభించనుంది. రజాకార్లకు వ్యతిరేకంగా తెలంగాణలో జరిగిన ఉద్యమం ఇంకా అక్కడి ప్రజలు మర్చిపోలేదన్నది బీజేపీ వాదన. దీంతో పాటు కేసీఆర్ పాలనలో అవినీతిని వెలికితీసి ప్రజల ముందుంచితే టీఆర్ఎస్‌పై ప్రజల్లో నమ్మకం పోతుందని బీజేపీ నేతలు అభిప్రాయపడుతున్నారు. కుటుంబ పాలన, గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం, ఉద్యోగాల కల్పనలో వైఫల్యాలు తదితర అంశాలన్నీ బలపడినప్పుడు కేసీఆర్ సాధారణంగానే బలహీనపడతారన్నది బీజేపీ వ్యూహంలో భాగంగా కనిపిస్తోంది. "కేసీఆర్ అవినీతి అంశాన్ని మేము ఎప్పుడైనా బయటపెట్టగలం.. సరైన సమయం కోసమే వేచి చూస్తున్నాం.. మేము అనుకుంటే కేసీఆర్‌ను ముప్పుతిప్పలు పెట్టి ముప్పై చెరువుల నీళ్లు తాగించగలం" అని బీజేపీ ప్రధాన కార్యదర్శి ఒకరు ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో ఎన్నికల అంశాలను ఇప్పటికే గుర్తించామని, రాబోయే రోజుల్లో మోదీ-షాల విశ్వరూపాన్ని చూడబోతున్నారని కూడా సదరు నేత వ్యాఖ్యానించారు. బీజేపీ నేతల వ్యాఖ్యలను బట్టి తెలంగాణలో విజయం కోసం ఎంత దూకుడుగా ముందుకెళ్లబోతున్నారో, ఎటువంటి వ్యూహాలను అమలు చేయబోతున్నారన్న అంశం స్పష్టంగా కనిపిస్తోంది. రాబోయే ఎన్నికల్లో దక్షిణాది రాష్ట్రాలపైనే బీజేపీ అధిష్ఠానం దృష్టి సారించనుంది. కర్ణాటక, తమిళనాడులలో బీజేపీకి సానుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని, కేరళలో ప్రధాన ప్రతిపక్షం స్థాయికి చేరుకుంటామని బీజేపీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం పార్టీని ఎన్నికల నాటికి మరింత బలోపేతం చేయడంపైనే బీజేపీ దృష్టి సారించింది. బయట పార్టీల నుంచి నేతలను అరువు తెచ్చుకొనైనా పార్టీని ప్రజల దగ్గరకు తీసుకెళ్లాలని అనుకుంటున్నారు. 'దంగల్ మే దౌడో.. పార్టీకో మజబూత్ కరో (బరిలో ఉరుకు-పార్టీని బలోపేతం చేయి) అన్న నినాదానికే తాము తొలుత ప్రాధాన్యత ఇస్తామని, ఎన్నికల నాటికి తెలుగుదేశంతో ఉండాలా? లేదా? వైసీపీతో పొత్తు పెట్టుకోవాలా? వద్దా? అన్నది నిర్ణయిస్తామని బీజేపీ అధిష్ఠానం పెద్దలు చెబుతున్నారు. ఎన్నికల్లో గెలుపునకు ఏది మంచిదనుకుంటే ఆ నిర్ణయమే తీసుకుంటామని చెబుతున్నారు. కాగా, ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడు హరిబాబుకు కేంద్ర కేబినెట్‌లో చోటు లభించే అవకాశాలు మెండుగా ఉన్నాయని బీజేపీ నేతలు భావిస్తున్నారు. ఈనెల 29, 30, 31 తేదీల్లో అమిత్‌షా ఆంధ్రా పర్యటన సందర్భంగా హరిబాబు వారసుడి ఎంపిక జరిగే అవకాశాలున్నాయి.

ఎన్‌డీఏలోకి
జేడీయూ

న్యూఢిల్లీ, ఆగస్టు19(ఆంధ్రజ్యోతి): బిహార్‌లో బీజేపీతో కలిసి సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన జనతాదళ్(యూ), ఎన్‌డీఏలో చేరాలని అధికారికంగా నిర్ణయించుకుంది. జేడీయూ అధినేత, బిహార్ సీఎం నితీశ్‌కుమార్ శనివారం ఎన్‌డీఏలో చేరికపై అధికారిక ప్రకటన చేశారు. దీంతో త్వరలో విస్తరించనున్న కేంద్ర కేబినెట్‌లో జేడీయూకు రెండు బెర్తులు దక్కొచ్చని బీజేపీ నేతలు భావిస్తున్నారు. ఎన్‌డీఏలో చేరికపై నితీశ్ పార్టీ జాతీయ మండలి సమావేశాన్ని ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకున్నారు. ఇక, కేబినెట్ విస్తరణ వినాయక చవితి తరువాత జరిగే అవకాశాలున్నట్లు భావిస్తున్నారు. కేబినెట్‌లో మార్పులు, చేర్పులు తథ్యమని, 2019 ఎన్నికలకు అనుగుణంగా కేబినెట్ ప్రక్షాళన ఉంటుందని సీనియర్ నేతల అభిప్రాయం. నిర్మలా సీతారామన్‌ను మంత్రి పదవి నుంచి తొలగించి పార్టీ మీడియా సెల్ పగ్గాలు అప్పగించాలని ప్రధాని మోదీ భావిస్తున్నట్లు సమాచారం. కాగా అన్నాడీఎంకేలోని ఇరు వర్గాల విలీనం, ఆ తరువాత ఎన్‌డీఏకు ఆ పార్టీ మద్దతు ప్రక్రియలన్నీ జరగడానికి వారం సమ యం పట్టే అవకాశం ఉందని, ఆ తరువాత కేబినెట్ విస్తరణకు మోదీ ముహూర్తం ఖరారు చేస్తారని బీజేపీ ముఖ్యనేత తెలిపారు. మరో వైపు, జేడీయూలో కుమ్ములాటలు మొదలయ్యాయి. నితీశ్, శరద్ యాదవ్ మద్దతుదారులు సీఎం ఇంటిముందే దాడులు చేసుకున్నారు.

అమ్మ చేతుల్లోనే ఆఖరు శ్వాస



రాంచీ, ఆగస్టు 19: ఉన్న ఊళ్లో అందని వైద్యం.. అస్వస్థతతో బాధపడుతున్న బిడ్డను డబ్బులు ఖర్చు పెట్టి ప్రైవేటు అంబులెన్సులో పెద్దాస్పత్రికి తీసుకెళ్లలేని తల్లి దైన్యం.. కారణాలేవైతేనేం! మూడేళ్ల చిన్నారి అమ్మ చేతుల్లోనే ఆఖరు శ్వాస వదిలాడు. జార్ఖండ్‌లోని గుమ్లాలో శుక్రవారం జరిగిందీ దారుణం. ఒక మహిళ తన మూడేళ్ల కుమారుడికి జబ్బు చేయడంతో స్థానిక ఆస్పత్రికి తీసుకెళ్లింది. అక్కడి వైద్యులు రాంచీలోని రిమ్స్‌కు తీసుకెళ్లాల్సిందిగా సూచించారు. అంతదూరం తీసుకెళ్లడానికి తన వద్ద డబ్బు లేదని అంబులెన్స్ ఇప్పించాలని కోరినా ఫలితం లేకపోయింది. విధిలేక బిడ్డను భుజాన వేసుకుని 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న తమ ఊరికి బయల్దేరింది. కానీ.. 10 కిలోమీటర్ల దూరం వెళ్లేసరికే.. బిడ్డ ఆమె భుజంపైనే తుదిశ్వాస విడిచాడు. దీంతో ఆమె హతాశురాలై అక్కడే కూర్చుండిపోయింది. ఆ దారిన వెళ్లేవాళ్లు మానవత్వంతో ఒక టెంపోలో ఆమెను ఊరికి పంపించారు. మరోవైపు.. ఒడిసాలోని కాళికాపూర్‌లో నిరోద్ జెనా అనే రిక్షావాలా కుమారుడు అనారోగ్యంతో చనిపోతే మృతదేహాన్ని తీసుకెళ్లడానికి అంబులెన్స్ లేక తన రిక్షాలోనే కొడుకు శవాన్ని తీసుకుని ఇంటికి తీసుకెళ్లాడా తండ్రి.

పాక్ నుంచి విముక్తి కోరుతూ భారీ ర్యాలీ!



న్యూఢిల్లీ, ఆగస్టు 19: పాకిస్తాన్ నుంచి స్వాతంత్య్రం కావాలని కోరుతూ పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లో జమ్ము కశ్మీర్ జాతీయ విద్యార్థుల సమాఖ్య నిరసన ప్రదర్శన చేపట్టింది. పాక్ చెర నుంచి విముక్తి కావాలని కోరుతూ జిందాల్ వీధుల్లో జరిగిన ర్యాలీకి భారీ సంఖ్యలో విద్యార్థులు తరలివచ్చారు. 'తీవ్రవాదాలను పంపించి ఇక్కడి ప్రశాంత వాతావారణాన్ని పాకిస్తాన్ చెడగొడుతోంద'ని స్థానిక నాయకుడు లియాఖత్ ఖాన్ వ్యాఖ్యానించారు. పీఓకే ప్రజలకు కనీస సౌకర్యాలు కూడా లేవని, పుస్తకాలు చదివే స్వేచ్ఛ కూడా వారికి లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



కేరళలో కొత్త ఎర్రల జాతులు

రెండు కొత్త రకం ఎర్రల జాతుల్ని కేరళలోని పశ్చిమ కనుమల్లో శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ పర్వత శ్రేణుల్లో ప్రాచీన కాలం నుంచే ఇవి మనుగడ సాగిస్తున్నట్లు కేరళలోని మహాత్మాగాంధీ వర్సిటీ, హిమాచల్‌ప్రదేశ్‌కు చెందిన శూలిని వర్సిటీ పరిశోధకులు తెలిపారు. వీటికి ద్రవిడ పాలీడైవర్టికులా, ద్రవిడ థోమసి అని పేర్లు పెట్టారు. పాలీడైవర్టికులాను మున్నార్ ప్రాంతంలోని శోలా పచ్చిక బయళ్లలో, థోమసిని కొజిప్పారా జలపాతం వద్ద గుర్తించారు.

ఎంజీఆర్‌నే విస్మయపరిచిన
'ఆస్తి ఘోష'



జయకు అస్వస్థతతో 'ఇద్దరు చిన్నమ్మల' సిగపట్లు

చెన్నై, ఆగస్టు 19 (ఆంధ్రజ్యోతి): వేద నిలయం! జయలలిత నివసించిన పోయెస్ గార్డెన్‌లోని ఈ భవనాన్ని స్మారక మందిరంగా మార్చుతామని తమిళనాడు సీఎం పళనిస్వామి ప్రకటించడంతో మరోసారి వార్తల్లోకెక్కింది. ఈ భవనం జయ ఆస్తి అని, అది తమకే దక్కుతుందని ఆమె వారసులు దీప, దీపక్ స్పష్టం చేస్తున్నారు. మున్ముందు ఏం జరుగుతుందో గానీ వేదనిలయం ఆస్తి కోసం జరుగుతున్న కుమ్ములాటలు ఈనాటివి కావు! జయ బతికున్న రోజుల్లోనే దీని స్వాధీనం కోసం ఎన్నో తతంగాలు జరిగాయి. ఓ సారి తనను సంప్రదించేందుకు వచ్చిన ఓ నిర్మాతతో మాట్లాడి సాగనంపేందుకు కిందకు వచ్చిన జయ.. పై అంతస్తుకు వెళుతూ స్పృహ తప్పి పడిపోయారు. ఇంట్లో పనివాళ్లు ఎంజీఆర్‌కు ఫోన్ చేసి చెప్పగా హుటాహుటిన అక్కడకు వచ్చి జయను తన కారులోనే ఆస్పత్రికి తీసుకెళ్లేందుకు సిద్ధమయ్యారు. అయితే, జయకు తోడుగా ఉండే ఇద్దరు చిన్నమ్మలు పై అంతస్తులో గొడవపడుతున్నారని పనిమనుషులు చెప్పడంతో ఎంజీఆర్ అక్కడకు వెళ్లి అక్కడ జరుగుతున్న గొడవను చూసి దిగ్భ్రాంతికి గురయ్యారు. 'జయకు ఏమైనా అయితే ఇంటి తాళాలు ఎవరి వద్ద ఉంచుకోవాలి' అన్న విషయంపై ఆ అక్కచెల్లెళ్లు జుట్లు పట్టుకుని మరీ గొడవపడుతున్నారు. గమనించిన ఎంజీఆర్ వారిద్దరినీ మందలించి, ఆ తాళాలను లాక్కొని, జయను ఆస్పత్రికి తీసుకెళ్లారు. అప్పుడే.. బంధువులతో జాగ్రత్తగా ఉండాలని జయకు ఎంజీఆర్ సూచించారు. అప్పటి నుంచే జయ బంధువులను దూరంగా పెడుతూ వచ్చారు. జయ మరణానంతరం కూడా ఆమె ఆస్తుల్ని స్వంతం చేసుకునేందుకు బంధుమిత్రులు, పార్టీనేతలు కుమ్ములాడుకుంటూనే ఉండటంతో పనిమనుషులు నాటి ఘటనల్ని గుర్తు చేసుకుంటున్నారు.

భవనంలో ఏముంది?

వేద నిలయాన్ని జయ స్మారక కేంద్రంగా మారుస్తామని సీఎం ప్రకటనతో ఈ తలుపులు సామాన్యులకూ తెరుచుకోనున్నాయి. అయితే, వేద నిలయంలో ఏముంది? అనేది అతి పెద్ద రహస్యం. ఎందుకంటే అందులో అడుగుపెట్టినవారు బహు కొద్దిమందే. వేద నిలయంలో జయ వెంట శశికళ, ఇళవరసి, ఇరవయ్యేళ్ల వయసున్న ఇద్దరు యువతులు మాత్రమే ఉండేవారు. ఆ ఇద్దరు యువతుల్ని శశికళ తెప్పించారని కొందరు, మోదీయే గుజరాత్ నుంచి పంపించారని ఇంకొందరు చెబుతుంటారు. ఆ ఇద్దరు ఎవరన్నదీ రహస్యమే. జయ మరణం తర్వాత వారు ఎక్కడున్నారు, ఏమయ్యారన్నది ఎవ్వరికీ తెలియదు.

స్వాధీనం సాధ్యమే..

వేదనిలయాన్ని స్వాధీనం చేసుకునే అధికారం ప్రభుత్వానికి ఉందని న్యాయనిపుణులు స్పష్టం చేశారు. జయ తల్లి సంధ్య రాసిన వీలునామా ప్రకారం ఆ భవనానికి వారసులు దీప, దీపక్‌లేనని, ప్రభుత్వం వారితో చర్చించి, తగిన మొత్తం చెల్లించి భవనాన్ని స్వాధీనం చేసుకోవచ్చంటున్నారు.

'ట్రంప్' కార్డులు
ఔట్!

- శ్వేతసౌధం ముఖ్య వ్యూహకర్త బానన్ రాజీనామా




వాషింగ్టన్, ఆగస్టు 19: ఎన్నికల్లో తాను విజయం సాధించడానికి అహోరాత్రులూ శ్రమించిన ఒక్కొక్కరినీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వదిలించుకుంటున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే వారికి ఉన్నత పదవులు కట్టబెట్టి.. ఇప్పుడు ఒక్కొక్కరినీ బయటకు పంపిస్తున్నారు. తాజాగా, శ్వేతసౌధం ముఖ్య వ్యూహకర్త స్టీఫెన్ బానన్ ఆ పదవి నుంచి తప్పుకొన్నారు. రెండు రోజుల కిందటే "బానన్ చాలా మంచి వ్యక్తి. ఆయనంటే నాకు చాలా ఇష్టం" అని వ్యాఖ్యానించిన ట్రంప్.. గురువారమే పదవి పీకి ఇంటికి పంపేశారు. కాగా, గత ఏడాది కాలంలో ట్రంప్ ఇలా అర్థాంతరంగా వేటు వేసిన వారిలో బానన్ మూడో వ్యక్తి. ఇంతకుముందు, శ్వేతసౌధం చీఫ్ ఆఫ్ స్టాఫ్ రీన్స్ ప్రీబస్, శ్వేతసౌధం ప్రెస్ సెక్రటరీ సీన్ స్పైసర్‌లను ఆయన ఇంటికి పంపేశారు. మితవాద ముద్ర తొలగించుకొనే క్రమంలోనే బానన్‌పై ట్రంప్ వేటు వేశారని అంటున్నారు. "మితవాద కన్జర్వేటివ్‌లు కష్టపడి ట్రంప్‌ను అధ్యక్షుడిని చేశారు. నేటితో ఆ మితవాద అధ్యక్షస్వామ్యం ముగిసింది. ఇక ఇప్పుడు ఆయన రిపబ్లికన్లు తీర్చిదిద్దిన ఆధునిక ట్రంప్" అని వ్యాఖ్యానించారు.

కళల కౌన్సిల్ కూడా బైబై

చార్లెట్‌విల్లే హింసకు సంబంధించి ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై కళలు, మానవీయ శాస్త్రాలపై అమెరికా అధ్యక్షుడి సలహా మండలి తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ప్రవాస భారతీయురాలు, రచయిత జంపా లాహిరి, నటుడు కాల్ పెన్ సహా మండలి మొత్తం రాజీనామా చేసింది. 17 మంది సభ్యుల మండలిలో ఏకంగా 16 మంది ఈ మేరకు ట్రంప్‌కు రాజీనామా లేఖ పంపారు. వర్జీనియా హింసతోపాటు భూతాపంపై పారిస్ ఒప్పందం నుంచి బయటకు రావడం కూడా తమ రాజీనామాకు కారణమని పేర్కొన్నారు.

దేశంలో 20 ప్రపంచస్థాయి వర్సిటీలు

- 2018-19 విద్యా సంవత్సరంలోపు ఏర్పాటు
- ఏపీ, తెలంగాణ విద్యాసంస్థలకు అధిక ప్రాధాన్యం
- 'ఆంధ్రజ్యోతి'తో కేంద్ర మంత్రి ప్రకాశ్ జావడేకర్



న్యూఢిల్లీ, ఆగస్టు 19(ఆంధ్రజ్యోతి): దేశంలో 20 ప్రపంచస్థాయి యూనివర్సిటీలను ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రి ప్రకాశ్ జావడేకర్ తెలిపారు. రాబోయే రోజుల్లో యూజీసీ, ఏఐసీటీఈల ప్రాధాన్యాన్ని తగ్గించి విద్యానుకూల పరిస్థితులను కల్పిస్తామన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో పేర్కొన్న గిరిజన, కేంద్రీయ విశ్వవిద్యాలయాల ఏర్పాటు బిల్లుకు తుదిరూపం ఇచ్చే ప్రక్రియ జరుగుతోందని, త్వరలో కేబినెట్ ఆమోదం పొందనుందన్నారు. ఈ మేరకు కేంద్ర మంత్రి తన కార్యాలయంలో 'ఆంధ్రజ్యోతి'తో ప్రత్యేకంగా మాట్లాడారు. విభజన చట్టంలో భాగంగా ఏపీ, తెలంగాణకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తామని, తెలుగు రాష్ట్రాల విద్యాసంస్థలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తామని అన్నారు. ఏపీలో పెండింగ్‌లో ఉన్న తిరుపతి ఐఐటీ, వైజాగ్ ఐఐఎం, ఐఐఎస్ఈఆర్ (తిరుపతి)ల పూర్తిస్థాయి నివేదిక (డీపీఆర్)లకు త్వరలోనే మోక్షం లభిస్తుందని తెలిపారు. తాడేపల్లిగూడెంలోని నిట్ డైరెక్టర్ పోస్ట్‌కు కేబినెట్ ఇటీవలే గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందన్నారు. దేశంలో ప్రస్తుతం ఉన్న 20 యూనివర్సిటీలను ఎంపిక చేసి వాటిని 2018-19 విద్యా సంవత్సరంలోపు ప్రపంచస్థాయి విశ్వవిద్యాలయాలుగా మారుస్తామన్నారు. వీటిలో 10 యూనివర్సిటీలు ప్రైవేటురంగంలోనూ, మరో పది ప్రభుత్వ రంగంలోనూ ఉంటాయన్నారు. ఇక 3.25 న్యాక్ పాయింట్లు పొందిన టాప్ 20 వర్సిటీలకు యూజీసీ, ఏఐసీటీఈల నుంచి మినహాయింపులు ఇచ్చి స్వయం ప్రతిపత్తిని కల్పించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లోనే 600 కోర్సులను నేర్చేందుకు ప్రవేశపెట్టిన 'స్వయం' పథకానికి అనూహ్య స్పందన లభించినట్లు జావడేకర్ తెలిపారు. ఎవరైనా ఆ కోర్సులను నేర్చుకొని సర్టిఫికెట్లు ఉచితంగా పొందవచ్చని అన్నారు. బీఎడ్, డీఎడ్ కోర్సులు చేయకుండా ప్రైవేటు, ప్రభుత్వ ఎయిడెడ్ స్కూళ్లలో చేరిన టీచర్లకు శిక్షణ ఇవ్వాలని కేంద్రం నిర్ణయించిందని జావ్‌డేకర్ తెలిపారు ఇందుకు 'స్వయం' ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంలో శిక్షణ ఇచ్చి డీఈఎల్ఈడీ(ఓడీఎల్) సర్టిఫికెట్‌ను అందజేస్తామని, ఈ సర్టిఫికెట్ కోసం అభ్యర్థులు సెప్టెంబరు 15లోగా తమ పేర్లను ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. వచ్చే ఏడాది మార్చిలోగా ఈ సర్టిఫికెట్లు పొందని వారిని టీచర్లుగా గుర్తించబోమని స్పష్టం చేశారు.

ఐఐటీ-పీహెచ్‌డీ ఫెలోషిప్ రూ. 70వేలకు పెంపు!

కోల్‌కతా: ఐఐటీ (ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ)ల్లో, ఐఐఎస్‌సీ (ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్)లో పీహెచ్‌డీలు చేస్తున్న పరిశోధకుల నెలవారీ ఫెలోషిప్‌ను రూ. 70 వేలకు పెంచుతున్నట్టు కేంద్ర ఉన్నత విద్యా శాఖ కార్యదర్శి కెవాల్ కుమార్ శర్మ వెల్లడించారు. ప్రస్తుతం పరిశోధకులు నెలకు రూ.25 వేలు స్కాలర్‌షిప్‌గా పొందుతున్నారు. 'ఐఐఎస్‌సీ, ఐఐటీల్లో ప్రతిభావంతులైన విద్యార్థులు ఆర్థిక కారణాలతో దేశం విడిచి వెళ్లకూడదనే ఉద్దేశంతో ప్రధానమంత్రి ఫెలోషిప్ స్కీమ్‌లో భాగంగా ఈ ఏర్పాటు చేస్తున్నామ'ని కుమార్ తెలిపారు. 2 వేల మంది పరిశోధకులకు ప్రతీ నెల ఈ ఫెలోషిప్‌ను అందిస్తామని చెప్పారు. వచ్చే సెషన్ నుంచి దీన్ని అమలు చేయాలని భావిస్తున్నామన్నారు.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao, on behalf of Aamoda Publications Pvt. Ltd., at the Aamoda press at Gollapalli road.,Dharmaram(B)Village,Dichpally Mandal, Nizamabad- 503230. Editor: K. Srinivas, Ph. Nos. 08461-245301, 245306. Fax 245307, RNI NO: AP TEL /2004/12975 .Managing Director : Vemuri Radha Krishna, Founder: K.L.N.Prasad.